నిజాల నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

**మంచిమాట**
సేవకుడిగా ఉండడం నేర్చుకుంటేనే నాయకుడయ్యే యోగ్యత లభిస్తుంది.

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 28 సంచిక : 72 ఆదివారం, డిసెంబర్ 07, 2025 , పేజీలు - 12 వెల : 2/-

# మహానటి సావిత్రికి మరణం లేదు

- చిత్ర పరిశ్రమలో ఆమె చరిత్ర చిరస్థాయి
- అలాంటి నటులు నేడు లేరు..రారు
- మంచి సినిమాలు తీస్తే అంతా ఆదరిస్తారు
- సావిత్రి మహోత్సవంలో వెంకయ్యనాయుడు



**హైదరాబాద్,డిసెంబర్ 06:** మహానటి సావిత్రికి మరణం లేదని, ఆమె చరిత్ర అజరామరమని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనా యుడు అన్నారు. చిత్రపరిశ్రమ ఉన్నంత వరకు ఆమె జీవిస్తూనే ఉంటుందని అన్నారు. 'మహానటి' సావిత్రి 90వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ఆయన అనేక విషయాలపై మాట్లాడారు. మహానటిగా ప్రేక్షకాభిమానం సొంతం చేసుకున్న మిగతా2లో...

# తెలంగాణ భవితకు బాట గ్లోబల్ సమ్మిట్

- రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యం
- విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచాన్ని ఆకర్శిస్తాం
- 8న గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ప్రారంభోత్సవం
- మీడియాకు వెల్లడించిన మంత్రుల భట్టి, శ్రీధర్ బాబు



**హైదరాబాద్,డిసెంబర్ 06 :** గ్లోబల్ సమ్మిట్ తెలంగాణ భవిష్యత్ కు సంబంధించిన సమ్మిట్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రానికి కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సమ్మిట్ ఉపయోగ పడుతుందన్నారు. గ్లోబల్ సమిట్.. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్‌కు సంబంధించింది, మా విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గ్లోబల్ సమిట్ వివరాలను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయన మీడియాకు వివరించారు. డిసెంబర్ 8 మధ్యాహ్నం ఒంటిగంటకు మిగతా2లో...

# ప్రయాణికుల డబ్బు వెంటనే వెనక్కి...


**ఇండిగో సంక్షోభంతో ధరలు పెంచకుండా చర్యలు**

**పరిస్థితిపై పూర్తిస్థాయిలో చర్యలు: రామ్మోహన్ నాయుడు**





## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం..

- ఐదుగురు ఏపీ భక్తుల మృతి




## విద్యావ్యవస్థలో సమూల మార్పులకు కృషి

- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ట్వీట్




# ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తాం

- కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోకుండా నిర్లక్ష్యం
- ప్రజలను పట్టించుకోకుండా నిరంకుశంగా కెసిఆర్ పాలన
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు
- దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం
- పేదలకు 4.50లక్షల ఇళ్లు మంజూరు చేశాం
- దేవరకొండ సభలో సిఎం రేవంత్



**దేవరకొండ,డిసెంబర్ 06:** గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టులను పండబెట్టారని, ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఎస్ఎల్‌బీసీను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు, నిర్లక్ష్యం చేశారు. ఎస్ఎల్‌బీసీ ఆగిందని మామ, అల్లుడు డ్యాన్సులు చేస్తున్నారు. ఎవరూ అడ్డుపడ్డా ఎస్-ఎల్‌బీసీను పూర్తిచేసి తీరుతాం' అని మిగతా2లో...



## అంబేడ్కర్‌కు సిఎం రేవంత్ నివాళి

**హైదరాబాద్,డిసెంబర్ 06:**

భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కు సిఎం రేవంత్ ఘనంగా నివాళి అర్పించారు. అండేడ్కర్ వర్ధంతి సందర్భంగా.. జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు.

## డీకే శివకుమార్‌కు ఈవోడబ్ల్యూ నోటీసులు

- నేషనల్ హెరాల్డ్ కేసులో దర్యాప్తు



**న్యూఢిల్లీ,డిసెంబర్ 06:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు నేషనల్ హెరాల్డ్ కేసులో మరోసారి ఉచ్చు బిగుస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఆర్థిక నేరాల విభాగం (ఈవోడబ్ల్యూ) పోలీసులు ఆయనకు నోటీసులు జారీ చేశారు. కేసులోని కొన్ని ఆర్థిక విషయాలు, లావాదేవీలపై వివరణ ఇవ్వాలని నోటీసులో కోరారు. విచారణకు హాజరు మిగతా2లో...

# విదేశీ చట్టాలను మనదేశంలో ఎలా తెస్తారు

- కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా కేంద్రంపై పోరాడుదాం
- రౌండ్ టేబుల్ సమావేశంలో కెటిఆర్ పిలుపు



**హైదరాబాద్,డిసెంబర్ 06 :** ప్రపంచంలోనే అత్యంత కుబేరులు భారతదేశంలో ఉన్నారని, అలాగే అత్యంత పేదరికం కూడా ఉందని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 'ప్రపంచమే కుగ్రామం' అనే పేరుతో అమెరికా, ఐరోపాలో తెచ్చిన చట్టాలను ఇక్కడ తెస్తే కుదరదని హెచ్చరించారు. ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్లలో భాగంగా కొత్త సంస్కరణలు తెస్తున్నారని, అయితే.. సామాజిక స్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఏ చట్టాలు తెచ్చినా వాటిపై తిరగబడాల్సిందేనని కేటీఆర్ హెచ్చరిక చేశారు. తెలంగాణ భవన్‌లో కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ మీటింగ్‌లో కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సోనియా గాంధీ ఢిల్లీలో వ్యతిరేకించిన బిల్లును, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా అమలు చేస్తుందని కేటీఆర్ ప్రశ్నించారు. ఇక్కడి నుంచే పోరాటాన్ని మొదలుపెడదామని పిలుపునిచ్చారు. ఢిల్లీలో కేంద్ర కార్మిక మంత్రిని, మిగతా2లో...




## గ్లోబల్ సమ్మిట్ కాదు..యూరియా సంగతి చూడండి

- ఉత్తర కుమార ప్రగల్భాలకు పరిమితమైన రేవంత్
- విమర్శలు చేసిన మాజీ మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్,డిసెంబర్ 06:** రాష్ట్రంలో యూరియా కష్టాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి గారూ.. నిన్ననే మీరు పర్యటించిన నర్సంపేట నియోజకవర్గంలోని ఖానాపూర్ మండలం ధర్మరావు పేట గ్రామంలో యూరియా కోసం రైతులు పడుతున్నఅగచాట్లు ఇవి అని ఒక వీడియోను సోషల్‌మీడియా వేదికగా పోస్టు చేశారు.రైతులకు యూరియా సరఫరా మిగతా2లో...

## హిల్ట్ పాలసీపై స్టేకు నిరాకరణ

- హైకోర్టులో ప్రభుత్వానికి ఊరట



ఆదివారం,
డిసెంబర్ 07, 2025

చర్చ
తెలుగు దిన పత్రిక



# మహానటి సావిత్రికి మరణం లేదు

(మొదటి పేజీ తరువాయి)

సావిత్రి 90వ జయంతి సందర్భంగా ఆమెకు నివాళి అర్పిస్తున్నా. 'సావిత్రి మహోత్సవం' అని ఈ కార్యక్రమానికి మంచి పేరు పెట్టారు. సావిత్రి జీవితం నుంచి ఎన్నో విషయాలు నేటితరం నేర్చుకోవచ్చు. నటిగా ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ సమాజ శ్రేయస్సు కోసం ఆమె పాటుపడ్డారు. కంటితో కోటి భావాలు, నవరసాలు పలికించే ఆమె నటన అద్భుతం అన్నారు. ప్రస్తుతం అలాంటి నటీమణులు లేరు. ఈ విషయం చెప్పడానికి నాకు ఏ సంకోచం లేదు. నేటి సినిమాల్లో కథానాయికకు ప్రాధాన్యం తగ్గిపోతోంది. కుటుంబ విలువలు ఉన్న సినిమాలు రావడం లేదు. అభినయం ప్రదర్శించే కథానాయికలను వేళ్ల మీద లెక్క పెట్టి చెప్పవచ్చు. ప్రస్తుతం ఒకరిద్దరు అలాంటి నటీమణులు ఉన్నా, వారికి తగిన అవకాశాలు రావడం లేదు. సినీ ప్రముఖులు ఈ దిశగా ఆలోచించాలని వెంకయ్యనాయుడు సూచించారు. అలాగే మంచి సినిమా తీస్తే తనతో సహా అందరూ ఆదరిస్తారని, ఈ ప్రపంచంలోనే అత్యంత చవకైన వినోదం సినిమా మాత్రమేనని వెంకయ్యనాయుడు అన్నారు. తెలుగు సాహిత్యంలో ఉన్న ఎన్నో కథలను దర్శక-నిర్మాతలు ధారావాహికల రూపంలో నేటి తరానికి అందించాలని కోరారు. ఈటీవీ విన్ 'కథాసుధ' పేరుతో చేస్తున్న ప్రయత్నాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. సినిమా వ్యాపారమే అయినా, అది కళాత్మకమని నిర్మాతలు గుర్తు పెట్టుకోవాలన్నారు.. 'మహానటి' మూవీని అద్భుతంగా తీశారు. అశ్వనీదత్ కుమార్తెలు, ఆయన అల్లుడు నాగ్ అశ్విన్‌కు నా అభినందనలు. ఆ సినిమా చూస్తుంటే పాత రోజులన్నీ గుర్తు వస్తాయి. ప్రతి నిర్మాత ఇలాగే ఆలోచించాలి. మనవైన కథలు ఎన్నో ఉన్నాయి. మంచి సినిమా ఉంటే నాతో సహా అందరూ చూస్తారు. దగ్గుబాటి రానా నిర్మించిన '35: చిన్న కథ కాదు', దిల్‌రాజు కుమార్తె హన్షిత నిర్మించిన 'బలగం', కొణిదెల నిహారిక 'కమిటీ కుర్రాళ్ళు', సుకుమార్ కుమార్తె సుక్రీతి 'గాంధీతాత చెట్టు' ఇలా ఎన్నో చిత్రాలు ప్రేక్షకుల అభిమానం సొంతం చేసుకోవడంతో పాటు, అవార్డులు సొంతం చేసుకున్నాయన్నారు.మన జీవనంలో అత్యంత చౌకగా లభించే వినోదం సినిమా. అప్పటి సినిమాల్లో హీరో-హీరోయిన్ ఒకరినొకరు తాకకుండా శృంగారాన్ని పండించేవారు. ఇప్పుడు తాకిన, గోకినా ఏం జరగడం లేదు. అంత తేడా వచ్చేసింది. సావిత్రిలాంటి నటికి మరణం లేదు. ఆమె మంచితనం కూడా చిర యశస్సు అందించింది. సినిమా వినోదం పాటు, సందేశానికీ ప్రాముఖ్యత ఇవ్వాలి. సందేశాత్మక సినిమాలు ఎవరు చూస్తారని అందరూ అనుకుంటున్నారు. రామోజీరావుగారు తీసిన సందేశాత్మక సినిమాలు ఆడలేదా? నేటి దర్శక-నిర్మాతలు ఆ అభిప్రాయాన్ని మార్చుకుని, కళాత్మక సినిమా తీయాలని కోరుకుంటున్నాఅని వెంకయ్యనాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో తనికెళ్ల భరణి తదితర నటులు, సావిత్రి కూతురు విజయచాముండేశ్వరి పాల్గొన్నారు.

# ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో రూ.23 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. పోరాటాల పౌరుషం ఉన్న గడ్డ నల్గొండ. నిజాం నిరంకుశ పాలనను ఎదురించిన జిల్లా నల్గొండ. ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు అని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు ఇచ్చింది. రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం. పేదల ఆకలి తీర్చినప్పుడే నిజమైన ఇందిరమ్మ రాజ్యం అని మన ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తోంది. దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. గుజరాత్ సహా దేశంలో మరే రాష్ట్రంలోనూ సన్న బియ్యం ఇవ్వట్లేదు. యూపీఏ ప్రభుత్వ హయాములో రాష్ట్రంలో 25లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగింది. గత పదేళ్లలో ఎంతమంది పేదలకు ఇళ్లు ఇచ్చారో కేసీఆర్ చెప్పాలి. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 4.50లక్షల ఇళ్లు పేదలకు మంజూరు చేశాం. లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించిందే ఇందిరమ్మ ప్రభుత్వం.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 25లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసింది. ఒకే విడతలో రూ.2 లక్షల చొప్పున రూ.21వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం. రుణమాఫీ పేరిట పదేళ్లపాటు రైతులను కేసీఆర్ మోసం చేశారు. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలను కూడా కేసీఆర్ కలిసేవారు కాదు. ప్రగతి భవన్, ఫామ్‌హౌజ్‌లోకి ఎవ్వరినీ రానివ్వలేదు. కానీ, నిన్న ఇద్దరు సర్పంచ్‌లను కూర్చో బెట్టుకుని మళ్లీ మనకు మంచి రోజులు వస్తాయని చెబుతున్నారు. కేసీఆర్ ఓడిపోయాకే రాష్ట్రానికి, ప్రజలకు మేలు జరుగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. కాంగ్రెస్ గెలిస్తే కరెంట్ ఉండదన్నారు. 24 గంటలపాటు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత మాదే. ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. పేదలంటే కేసీఆర్‌కు ఇష్టం ఉండదు. రైతులను కేసీఆర్ మోసం చేశారు' అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. 'మంచిరోజులు వస్తాయని కేసీఆర్ అంటున్నారు. పదేళ్ల దోపిడీ ఇంకా చాల్లేదా కేసీఆర్?. ఆయన మళ్లీ అధికారంలోకి వస్తే మనల్ని ముంచే రోజులొస్తాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బండకేసి కొట్టింది గుర్తులేదా..? అయినా.. మీ కుమారుడే మీకు పెద్ద గుదిబండ. కేటీఆర్ ఉన్నంత కాలం బీఆర్ఎస్‌ను ప్రజలు బండకేసి కొడుతూనే ఉంటారు. కేసీఆర్ ఓడిపోయాకే ప్రజలకు మంచి జరిగిందని.. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేల నూ కలవలేదు. ఫామ్‌హౌస్, ప్రగతి భవన్‌కు ఎవరినీ రానివ్వలేదు. ఇప్పుడు సర్పంచ్‌లు, వార్డు మెంబర్లనూ కలుస్తున్నారు. యువతకు 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. భవిష్యత్‌లో మరో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం.రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, గుత్తా సుఖేం దర్‌రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు సభలో పాల్గొన్నారు.

# తెలంగాణ భవితకు బాట గ్లోబల్ సమ్మిట్

(మొదటి పేజీ తరువాయి)

గ్లోబల్ సమ్మిట్ ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభిస్తారని చెప్పారు. తొలి రోజు ముఖ్యమంత్రి, మంత్రుల ప్రసంగాలు ఉంటాయని చెప్పారు. మొత్తం 27 సెషన్లు ఉంటాయన్నారు. తెలంగాణ విజన్ డాక్యుమెంటరీ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తామని చెప్పారు. ఈ మేరకు శనివారం గవర్నర్ విష్ణుదేవ్ వర్మను కలిసిన భట్టి సమ్మిట్‌కు ఆహ్వానించారు. డిసెంబర్ 8న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు ప్రసంగాలు ఉంటాయన్నారు. మధ్యాహ్నం 2.30గంటలకు రేవంత్ ప్రసంగిస్తారని చెప్పారు . మధ్యాహ్నం 3 గంటల నుంచి పలు రంగాలపై చర్చ జరుగుతుందని.. 3 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ రంగంపై చర్చ ఉంటుందని తెలిపారు. సెమీకండక్టర్లు, గ్రీన్ ఎర్జీ , ఎరోస్పేస్ ఎడ్యుకేషన్ పై చర్చ జరుగుతుందన్నారు. సాయంత్రం 6గంటలకు సమ్మిట్ ముగుస్తుందన్నారు డిసెంబర్ 9వ తేదీ ఉదయం 10 గంటలకు సమ్మిట్ మళ్లీ ప్రారంభం అవుతుందని భట్టి చెప్పారు. సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంద న్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కోరుకునే వారు ఈ సమ్మిట్ లో పాల్గొనవచ్చని చెప్పారు. ఇండిగో విమాన సమస్య ఉండటంతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ముఖ్యమైన వాళ్లు రావడానికి ఇబ్బంది ఉంటే వాళ్లకు ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో 27 సెషన్లు ఉంటాయి. వివిధ రంగాలకు చెందిన నిపుణులు, నిష్ణాతులను సమిట్‌కు ఆహ్వానించాం. ఎయిర్‌లైన్స్ సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని భావిస్తున్నాం. సమిట్‌కు వివిధ దేశాల ప్రతినిధులు భారీ సంఖ్యలో వస్తారు. ముఖ్యఅతిథులకు సమస్య వస్తే ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తాం. ఇలాంటి సమిట్ గతంలో ఎప్పుడూ జరగలేదు' అని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ అజెండా ఖరారైంది. సోమ, మంగళవారాల్లో ఫ్యూచర్‌సిటీ వేదికగా ఈ సమిట్ జరగనుంది. అంగరంగ వైభవంగా అంతర్జాతీయ ఆర్థిక సదస్సు నిర్వహణకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. రెండ్రోజుల సదస్సులో వివిధ అంశాలపై 27 ప్రత్యేక సెషన్లు నిర్వహించనున్నారు. దేశ విదేశాల నుంచి ప్రముఖులు తరలిరానున్నారు. 8, 9 తేదీల్లో రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలోని 'ఫ్యూచర్ సిటీ'లో 100 ఎకరాల విస్తీర్ణంలో సదస్సు నిర్వహిస్తున్నారు. దేశ, విదేశాల నుంచి దిగ్గజ పారిశ్రామికవేత్తలు, సినీ, క్రీడా ప్రముఖులు హాజరు కానుండడంతో.. అంతర్జాతీయ ప్రమాణాలతో వేదికలు సిద్ధమవుతున్నాయి. 9న సాయంత్రం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ డాక్యుమెంట్ ఆవిష్కరించనున్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్ మ్యాప్‌ను ప్రభుత్వం ప్రకటించనుంది. ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ సెషన్‌లో పీవీ సింధు, అనిల్ కుంబ్లే, పుల్లెల గోపిచంద్, గగన్ నారంగ్, జ్వాలా గుత్తా పాల్గొననున్నారు. క్రియేటివ్ సెషన్‌లో రాజమౌళి, రితేష్ దేశ్‌ముఖ్, సుకుమార్, గుణీత్ మోంగా, అనుపమ చోప్రా పాల్గొంటారు.

# హిల్ట్ పాలసీపై స్టేకు నిరాకరణ

**● హైకోర్టులో ప్రభుత్వానికి ఊరట**

**హైదరాబాద్,డిసెంబర్ 06:** హైదరాబాద్ నగరంలోని పారిశ్రామిక భూములను ఇతర అవసరాలకు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ (హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ లైఫ్‌స్టైల్ టౌన్‌షిప్) పాలసీపై మధ్యంతర ఉత్తర్వులు (స్టే) ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఇది కేవలం విధానపరమైన ప్రకటన మాత్రమేనని, ఇంకా ఎలాంటి చర్యలు ప్రారంభించలేదని అడ్వకేట్ జనరల్ (ఏజీ) సుదర్శన్ రెడ్డి కోర్టుకు వివరించడంతో ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. హిల్ట్ పాలసీపై కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేస్తూ, తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది. ప్రభుత్వం నవంబర్ 22న జారీ చేసిన జీవో 27 హెచ్ఎండీఏ చట్టానికి, మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా ఉందని ఆరోపిస్తూ ప్రొఫెసర్ కె. పురుషోత్తంరెడ్డి, ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కె.ఎ.పాల్ వేర్వేరుగా ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై జస్టిస్ శ్యాంకోసీ, జస్టిస్ చలపతిరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కె. వివేక్‌రెడ్డి వాదిస్తూ, పారిశ్రామిక భూములను నివాస, వాణిజ్య సముదాయాలకు కేటాయించడం నిబంధనలకు విరుద్ధమన్నారు. దీనిపై స్టే విధించకపోతే ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ఈ వాదనలను తీవ్రంగా వ్యతిరేకించారు. హైదరాబాద్‌ను "గ్రీన్ సిటీ"గా మార్చే లక్ష్యంతోనే కాలుష్య పరిశ్రమలను నగరం వెలుపలికి తరలించేందుకు ఈ పాలసీని తెచ్చామని తెలిపారు. బాలానగర్, కూకట్‌పల్లి, కాటేదాన్ ప్రాంతాల్లో కాలుష్యంతో ప్రజలు తీవ్ర

# గ్లోబల్ సమ్మిట్ కాదు..యూరియా సంగతి చూడండి

(మొదటి పేజీ తరువాయి)

చేయడం చేతగాని రేవంత్ రెడ్డి, ఉత్తర కుమార ప్రగల్భాలు పలికిందని హరీశ్‌రావు మండిపడ్డారు. విజయోత్సవాల పేరిట ప్రభుత్వ ధనం దుబారా చేస్తూ.. చేసింది లేక, చెప్పుకునేది లేక గప్పాలు కొట్టిందని విమర్శించారు. గ్లోబల్ సమ్మిట్ అంటూ, విజన్ 2047 అంటూ అరచేతిలో వైకుంఠం చూపిస్తున్న రేవంత్ రెడ్డి , ముందు రైతులకు యూరియా సరఫరా చేయడంపై దృష్టి సారించాలని సూచించారు. వ్యవసాయ ప్రణాళికను గాలికి వదలి రైతులు, మహిళలు, వృద్ధులు అందర్నీ యూరియా కోసం గంటల కొద్దీ క్యూ లైన్లలో నిలబెడే పరిస్థితి తెచ్చావని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. మీ దుర్మార్గ పాలన రైతుల పాలిట శాపంగా మారిందని విమర్శించారు. మీ రైతు వ్యతిరేక విధానాతో రైతులు నరకం చూస్తున్నారని అన్నారు. గత సీజన్ యూరియా కష్టాలు, చేదు అనుభవాల నుంచి మీరు, మీ

# తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం..

**అమరావతి,డిసెంబర్ 06** తమిళనాడులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఐదు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఐదుగురు అయ్యప్ప భక్తులు ఈ ప్రమాదంలో దుర్మరణం చెందారు. రామనాథపురం జిల్లా సమీపంలో వీరు ప్రయాణిస్తున్న కారును మరో కారు బలంగా ఢీకొట్టింది. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. ఏపీకి చెందిన అయ్యప్ప భక్తులు రామేశ్వరం దర్శించుకుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. రామనాథపురం జిల్లా కీజక్కరై వద్ద వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని ఎదురుగా వస్తున్న మరో కారు వేగంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు రెండు కార్లు నుజ్జునుజ్జయ్యాయి. సమాచారం ప్రకారం, కారులో ఉన్న ఐదుగురు భక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న కీజక్కరై పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టి, గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. మృతులను విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం కోరపు కొత్తవలస, గజపతినగరం మండలం మరుపల్లి గ్రామ వాసులుగా గుర్తించారు.

# విద్యావ్యవస్థలో సమూల మార్పులకు కృషి

**అమరావతి,డిసెంబర్ 06:** విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలనే ధృడ సంకల్పంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ పెట్టారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో, అధునాతన సదుపాయాలు కల్పించి, పోషక ఆహారాన్ని, నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వం భావిస్తోందని పేర్కొన్నారు. ఇదే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో మంత్రి నారాలోకేష్ చేస్తున్న కృషికి అభినందనీ యమని ప్రశంసించారు.

# ప్రయాణికుల డబ్బు వెంటనే వెనక్కి...

**న్యూఢిల్లీ,డిసెంబర్ 06:** ఇండిగో సంక్షోభం నేపథ్యంలో విమాన టికెట్ల ధరలు పెంచకూడదని ఆదేశాలు ఇచ్చామని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఈ పరిస్తితి ఆధారంగా సంస్థలు ధరలు పెంచితే ఊరుకోబోమని అన్నారు. విమాన టిక్కెట్ గరిష్ఠంగా రూ.18వేలు మించొద్దని ఆదేశాలు జారీ చేశారు. టికెట్ ధరలను నాలుగు కేటగిరీలుగా మంత్రిత్వ శాఖ విభజించారు. 500 కిలోమీటర్లకు ఒక రేటు, 500 నుంచి 1000 కిలో మీటర్లకు ఒక రేటు ఉంటుందని మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఇండిగో విమానాల రద్దు, ప్రయాణికుల అవస్థలపై కేంద్రమంత్రి మాట్లాడారు. ఎఫ్‌డీటీఎల్ నిబంధనలు అందరూ పాటిస్తున్నారు. ప్రత్యేకంగా కమిటీ వేసి విచారణకు ఆదేశించాం. కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటాం. ఇండిగో కచ్చితంగా సమాధానం చెప్పాల్సిందేనని అన్నాఉ. మా మంత్రిత్వశాఖ పూర్తి దృష్టి ప్రయాణికులపైనే ఉందన్నారు . ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించాం. రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసింది. 24గంటల్లోగా అంటే ఆదివారం రాత్రి 8గంటల్లోపు రీఫండ్ చేయాలని ఇండిగోను ఆదేశించాం అని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇండిగో సంక్షోభంతో ప్రయాణికులు కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారని రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. టికెట్ బుక్ చేసుకున్న ప్రయాణికులందరికీ రేపటిలోగా డబ్బులు రిఫండ్ చేయాలని ఆదేశించామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అంశం పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపడుతున్నామని హెచ్చరించారు. కేవలం ఇద్దరే ప్రైవేట్ ఎయిర్‌లైన్స్ ఉండటంతో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నామని చెప్పుకొచ్చారు. డీజీసీఏ తరపున ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని ప్రస్తావించారు. దీనికి కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు.

# డీకే శివకుమార్‌కు ఈవోడబ్ల్యూ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

కావాలని కూడా ఆదేశించినట్లు తెలుస్తోంది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలతో ఈ కేసు చాలాకాలంగా నడుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు విచార ణ ఎదుర్కొన్నారు. ఇదే కేసులో భాగంగా గతంలో కూడా డీకే శివకుమార్‌ను ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలు ప్రశ్నించాయి. తాజాగా ఆర్థిక నేరాల విభాగం పోలీసులు పంపిన నోటీసులతో ఈ కేసు మరోసారి తెరపైకి వచ్చింది. కేసు విచారణలో భాగంగా కొన్ని కీలకమైన ఆర్థిక లావాదేవీ లకు సంబంధించి డీకే శివకుమార్ నుంచి సమాచారం రాబట్టేందుకు అధికారులు ప్రయత్ని స్తున్నారు. ఈ నోటీసులపై శివకుమార్ ఎలా స్పందిస్తారు, విచారణకు ఎప్పుడు హాజరవుతారనేది ఆసక్తికరంగా మారింది. ఈ పరిణామం కర్ణాటక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# విదేశీ చట్టాలను మనదేశంలో ఎలా తెస్తారు

(మొదటి పేజీ తరువాయి)

కమిటీ సభ్యులను కలుద్దామని.. లేబర్ కోడ్‌ల అమలు ఆపేదాకా అసెంబ్లీ, మండలి సమావేశాలు స్తంభింపజేస్తామని అన్నారు. దీనిపై వరంగల్‌లో తదుపరి రౌండ్ టేబుల్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. దేశంలో 92శాతం మందికి తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. సిరిసిల్ల చేనేత కార్మికులను ఆదుకునేందుకు పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.3,500 కోట్ల మేర బతుకమ్మ చీరల తయారీకి కేసీఆర్ ఆర్డర్ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే, కొందరు పిచ్చోళ్లు తెలియక ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శలు గుప్పించారు. తాము ప్రతిపక్షంలో ఉన్నా నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే కేసీఆర్ చలించిపోయి పార్టీ తరఫున ఆర్థిక సాయం చేశారన్నారు. కనీసం పాలకుల్లో చలనమైనా వస్తుందని కేసీఆర్ సాయం చేశారని చెప్పుకొచ్చారు. నాలుగు దశాబ్దాల క్రితం చైనా జీడీపీ మనకన్నా తక్కువగా ఉండేదని, ఇప్పుడు మనది నాలుగు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ అయితే, చైనాది అరవై ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థని కేటీఆర్ తెలిపారు. చైనా ఎప్పటికప్పుడు ప్రజలకు అనుగుణంగా నూతన విధానాలు తీసుకురాబట్టే ఫలితాలు సాధించిందన్నారు. అన్నింటికీ ముందు.. పోరాడే పార్టీకి పార్లమెంట్‌లో తగిన సీట్లు ఇవ్వడమే కారణమన్నారు. లోక్‌సభలో బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల కాంగ్రెస్, బీజేపీలు కలిసి ఇలాంటి చట్టాలను తెస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోనోపోలీ వల్ల ఎలాంటి అనర్థం జరుగుతుందోనన్నారు. ఇండిగో విమానయాన సంస్థ వల్ల ప్రయాణికులకు ఐదు రోజులుగా జరిగిన అసౌకర్యం ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. ఐదు రోజుల్లో వెయ్యి విమానాలు రద్దయ్యాయన్నారు. కేంద్ర ప్రభుత్వం.. పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఇతర మౌలిక సదుపాయాల సంస్థలు కొంతమంది చేతుల్లో పెట్టడం వల్ల ఇలాంటి ఉపద్రవాలు వస్తున్నాయని అన్నారు. శ్రమదోపిడీ వల్లే ఇదంతా జరిగిందని మండిపడ్డారు. ఇండిగో ఒత్తిడికి కేంద్రమే తలొగ్గింది తప్ప,

# తాటి సుబ్బన్నగూడెంలో సర్పంచ్ ఏకగ్రీవం

- పటిష్టమైన నాయకత్వానికి నిదర్శనం.
- బీఆర్ఎస్ సర్పంచ్ స్వాతి ఏకగ్రీవం.



**చర్చ:- దమ్మపేట.** స్థానిక ఎన్నికలలో నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల లోని పంచాయతీలు ఏకగ్రీవం దిశగా ఎవ్వరి ప్రయత్నాలు వారు చేసేసుకుంటున్నారు. నేడు చూస్తే అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు స్వగ్రామం అయిన తాటి సుబ్బన్నగూడెం గ్రామంలో పంచాయతీ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీ తమ పట్టును మరోసారి నిరూపించుకుంది. బీఆర్ఎస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థి సవలం స్వాతిని గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ద్వారా పార్టీకి ఘన విజయాన్ని అందించారు. బీఆర్ఎస్ నాయకత్వంపై అచంచలమైన విశ్వాసం ఈ ఏకగ్రీవ ఎంపిక అనేక అంశాలను స్పష్టం చేస్తోంది మెచ్చా నాగేశ్వరరావు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హెూదా, మరియు మెచ్చాపై తన గ్రామ ప్రజలకున్న ఉన్న అపారమైన విశ్వాసాన్ని ఈ ఏకగ్రీవం సాక్షిగా నిలుస్తుంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా జరిగిన అభివృద్ధిని గుర్తించి గ్రామాన్ని మరింత ముందుకు తీసుకుపోవడానికి అభివృద్ధి వైపు తొలి అడుగుగా ప్రజలు ఏకగ్రీవ పాలనకు పట్టం కట్టారని పోటీకి తావు లేకుండా, ఐక్యతతో బీఆర్ఎస్ అభ్యర్థిని ఎన్నుకోవడం ఆ ప్రాంతంలో బీఆర్ఎస్ పార్టీకున్న బలమైన క్యాడర్, అసాధారణ పట్టును మరోసారి తెలియజేసిందని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల లలో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ఎన్నికల కోడ్ అమలు



**చర్చ :- కరీంనగర్** కరీంనగర్ జిల్లా లో గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో నిర్వహించనున్న నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంతవరకు జిల్లా అంతట ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. మొదటి దశ పోలింగ్ తో పాటు రెండవ దశ పోలింగ్ పూర్తయిన తరువాత కూడా సంబంధిత గ్రామాలు, మండలాల్లో ఎన్నికల కోడ్ అమల్లోనే ఉంటుందని, మూడవ దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత మాత్రమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి తొలగిపోతుందని తెలిపారు. అందువల్ల మొదటి, రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థులు, ఇతరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించరాదని తెలిపారు. ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలలో సైతం ఎన్నికల కోడ్ అమలులోనే ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం నిబంధనలు అతిక్రమించిన వారిపై ఎన్నికలకు దూరమయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు

# రాజ్యాంగాన్ని కాపాడుదాం

- మహిళా హక్కులకై పోరాడుదాం




**చర్చ :- కరీంనగర్** కోనేటి నాగమణి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలను రెచ్చగొడుతూ భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తుందని రాజ్యాంగాన్ని రక్షించుకుంటూనే మహిళల హక్కులకై ఉద్యమించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి నాగమణి అన్నారు. శనివారం రోజునడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కమిటీఆధ్వర్యంలో ముకుందలాల్ మిశ్రా మిశ్రాభవన్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు,బలహీన, అనగారిన వర్గాల కోసం, మహిళల కోసం అనేక చట్టాలు రూపొందించిన భారత రాజ్యాంగ శిల్పి అన్నారు. రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్గా, స్వతంత్ర భారత దేశపు మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా పనిచేశాడన్నారు. సంఘసంస్కర్తగా అణగారిన వర్గాలకు అశాజ్యోతిగా, అంటరానితనం, కుల నిర్మూలన కోసం, దళితుల హక్కుల కోసం అనేక వర్గాల కోసం పోరాడిన మహానుభావుడన్నారు. ఆయన నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావన్ జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావని చెప్పి ఒక గుడి కడితే 100 మంది బిక్షగాళ్ళు ఒక బడి కడితే వెయ్యి మంది జ్ఞానవంతులవుతారని చెప్పిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అన్నారు ఆయన పోరాటస్ఫూర్తితో మహిళల హక్కులకై ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రధాన కార్యదర్శి చేనిరోజా జిల్లా కమిటీ సభ్యురాలు లక్ష్మి నాయకురాళ్లు మానస, రజిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుశాఖలో హెూంగార్డు ఆఫీసర్స్ పనితీరు ప్రశంసనీయం : ఎస్పీ రోహిత్ రాజు

- జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఘనంగా 63వ హెూంగార్డ్స్ రైజింగ్ డే వేడుకలు
- 63వ హెూంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరైన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు
















**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం** పోలీసు శాఖలో హెూంగార్డు ఆఫీసర్స్ పనితీరు ప్రశంసనీయమని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. 63వ హెూంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హాజరయ్యారు. ముందుగా ఎస్పీ గారు శాంతి కపోతాన్ని ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా పోలీస్ శాఖలో భాగంగా పనిచేస్తున్న హెూం గార్డ్స్ ఆఫీసర్స్ నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. సుందరంగా అలంకరించిన వాహనంలో పరేడ్ నందు పాల్గొన్న 06 హెూమ్ గార్డ్స్ ప్లాటూన్స్ ను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఒక భాగమై, పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ హెూంగార్డు ఆఫీసర్స్ అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు. వరదలు సంభవించినపుడు, ఎన్నికల సమయంలో మరియు రోజువారీ విధులలో హెూంగార్డ్ ఆఫీసర్స్ అంకితభా వంతో సేవలందిస్తున్నారని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ లో ప్రజలకు రక్షణ కల్పించడంతో బాధ్యతా యుతమైన సేవలు అందించడంతో పాటు పొరుగు రాష్ట్రాలలో కూడా ఎన్నికల బందోబస్తులో అప్పగించిన భాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తు న్నారని వారి సేవలను కొనియాడారు. నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని వారికి సూచించారు. హెూంగార్డ్స్ ఆఫీసర్స్ సంక్షేమానికి అన్ని వేళలా ముందుం టామని తెలిపారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకుంటూ తమ విధులను సమర్ధ ంతంగా నిర్వర్తించాలని కోరారు. త్వరలో పదవీ విరమణ పొంద ుతున్న 02 మంది హెూంగార్డ్స్ ఆఫీసర్లకు, హెూంగార్డ్స్ రైజింగ్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడల్లో బహుమతులు సాధించిన వారికి ఈ సందర్భంగా బహుమతులను అందజేశారు. అదేవిధ ంగా విధులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది. హెూమ్గార్డ్స్ రైజింగ్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి వారితో కలిసి ఎస్పీ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా ఏర్పాటు చేసిన ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఆర్ఐ నరసింహారావు, ఇతర అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం అక్కడ ఏర్పాటు అల్పాహార విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, 2టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, 1టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఆర్ఐలు హెూమ్ గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, జిల్లా హెూమ్ గార్డ్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేదకు అంత్యక్రియలు చేసిన గౌతమ్ బుద్ధ స్వచ్ఛంద సేవా సంస్థ



**చర్చ:- దమ్మపేట.** ఎవ్వరు ఏమైపోతే మనకేంటి అనుకునే ఈ సమాజంలో మేమున్నాం అంటూ ముందుకు వచ్చి మృతి చెందిన నిరుపేదలకు అంత్యక్రియలకు అవకాశం లేక ఇబ్బంది పడుతున్న వారికి సహకారం అందిస్తూ అంత్యక్రియలు చేసింది గౌతమ్ బుద్ధ సేవా సమితి వివరాల్లోకి వెళితే మందలపల్లికి చెందిన నిరుపేద సుంకెల్లి వెంకటేశ్వరరావు (50) అనే వ్యక్తి అనారోగ్యంతో శనివారం మృతి చెందగా వారి ఆర్థిక పరిస్థితి గురించి తెలుసుకున్న దమ్మపేట మండలానికి చెందిన గౌతమ్ బుద్ధ సేవా సమితి సభ్యులు వెంకటేశ్వరరావు మృతదేహానికి అంత్యక్రియలు చేపట్టారు. ఈ సందర్భంగా గౌతమ్ బుద్ధ సేవా సమితి సంస్థ వ్యవస్థాపకులు పాలడుగు అబ్బులు మాట్లాడుతూ మందలపల్లికి చెందిన అజీమ్ తన జీవన భృతి కోసం ఏర్పాటు చేసుకున్న చికెన్ షెడ్ లో అనాదలకు ,నిరుపేదలకు అంత్యక్రియలు చేయడానికి అవసరమైన సామాగ్రి , ఫ్రీజర్ బాక్స్ లను సిద్ధంగా ఉంచారని తెలిపారు. అంత్యక్రియలు అనంతరం అవసరమైన భోజన సదుపాయాలు దాతలు దేవరపల్లి అజయ్ కుమార్ ,మందలపల్లికి చెందిన ఆటో యూనియన్ సభ్యులు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఎవరైనా దాతలు స్వచ్ఛందంగా సేవ చేయాలనుకునే వారు సంస్థ సభ్యులను సంప్రదించ వలెనని కోరారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు షేక్ అజీమ్, రొయ్యల కుమార్, గంగాధర శ్రీనివాస్, షేక్ బుడే, తిమోతి, జాను, తెలంగాణ శ్రీను పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ప్రజల ఆరాధ్య దైవం అంబేద్కర్

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల





**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం**
దేశంలోని పేద, బడుగు, బలహీన వర్గాల ఆరాధ్య దైవం అంబేద్కర్ అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ, అంబేద్కర్ అన్ని వర్గాలకు చెందినవారన్నారు ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ వర్గాల ప్రజలకు అంబేద్కర్ అనేక రాజ్యాంగ హక్కులు కల్పించారన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు జాలే జానకిరెడ్డి,జెడ్పి మాజీ చైర్మన్ బరపటి వాసుదేవరావు,మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్,మాజీ కౌన్సిలర్ కాల్వ భాస్కరరావు,కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్,కాపర్తి వెంకటాచారి, వాసుమల్లసుందర్రావు, ఉండేటి శాంతి వర్ధన్,డిష్ నాగేశ్వరరావు షేక్ చాంద్ పాషా,బావ్ సింగ్, సాంబయ్య,రత్నం,గుర్రం వెంకటరత్నం పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాం ను తనిఖీ చేసిన అదనపు (రెవెన్యూ)కలెక్టర్ లక్ష్మి కిరణ్ ఆర్డిఓ మహేశ్వర్

**చర్చ :- కరీంనగర్** జిల్లా కేంద్రం కలెక్ట ర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను శనివారం అదనపు కలెక్టర్ (రెవిన్యూ) లక్ష్మి కిరణ్, ఆర్డిఓ కే.మహేశ్వర్ తో రాజకీయ పార్టీ ప్రతినిధిలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదరపు కలెక్టర్ (రెవిన్యూ) లక్ష్మి కిరణ్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్ధేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవియం గదుల వి వి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కె.మహేశ్వర్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్ , బిజెపి పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, సిపిఐఎం పార్టీ ప్రతినిధి మిల్కురి వాసుదేవ రెడ్డి, ఎంఐఎం పార్టీ ప్రతినిది బర్కత్ ఆలీ, బిఎస్పీ పార్టీ ప్రతినిధి సిరిసిల్ల రాజయ్య ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# భారతీయ సంస్కృతికి ప్రతీక యోగ

- రాష్ట్ర యోగా పతక విజేతలకు మంత్రుల అభినందన
- జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలి.
- మంత్రులు బండి సంజయ్ పొన్నం ప్రభాకర్.





చర్చ :- బ్యూరో కరీంనగర్

భారతీయ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక యోగా అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు శనివారం ఉదయం కరీంనగర్ లోని మహాశక్తి ఆలయంలో ఇటీవల రంగారెడ్డి జిల్లాలోని ఎస్ఎంపీ అంతర్జాతీయ పాఠశాలలో తెలంగాణ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయిలో పథకాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపికైన జిల్లా యోగా క్రీడాకారులను అభినందిస్తూ జాతీయస్థాయిలో కూడా పథకాలు సాధించాలని కోరినారు ప్రపంచానికి భవద్గీతను అందించిన భారతదేశం నేడు యోగాను విశ్వవ్యాప్తంగా అమలు చేయడం భారతదేశము యొక్క కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ యోగా సాధన వలన సార్వత్రిక శక్తి ఆధ్యాత్మిక జ్ఞానం కలుగుతుందని మరియు వ్యక్తి పరిపూర్ణతకు యోగా దోహదపడుతుందని అన్నారు కావున ప్రతి ఒక్కరూ యోగాలో భాగస్వా ములు కావాలని ఆయన కోరారు. యోగాను ముందు తరాల వారికి అందించాలనే లక్ష్యంతో యోగా క్రీడాకారుల సంక్షేమాన్ని గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యోగాను స్పోర్ట్స్ కోటాలో చేర్చారని తెలంగాణ యోగా అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. ఎంపికైన క్రీడాకారులు రాంచి లో ఈనెల 27 నుంచి 30 వరకు జరుగు జాతీయ స్థాయి యోగా పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు వి. అంజనీ కుమార్, జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షులు నాగిరెడ్డి సిద్ధారెడ్డి, ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, కార్యదర్శి గుంటి రామకృష్ణ, కోశాధికారి పి. స్వరూప చారి, బండ రమణారెడ్డి యోగ కోచులు కిష్టయ్య ,ఆనంద కిషోర్, ప్రవీణ్ , వీణ తదితరులు పాల్గొన్నారు

# చిన్నోడు ఆఫాన్ జైదీ హరిత దీక్షకు హీరో శివరాజ్ కుమార్ అభినందన





చర్చ,భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో శ్రీ ప్రవల్లిక ఆర్ట్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో ప్రారంభమైన "ప్రజల మనిషి గుమ్మడి నరసయ్య" చిత్ర ప్రారంభోత్సవానికి కన్నడ చిత్రసీమ సూపర్‌స్టార్ డా. శివరాజ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రకృతి హరిత దీక్ష కుడు చిరంజీవి మహమ్మద్ ఆఫాన్ జైదీ ప్రముఖులకు పచ్చని మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. "చెట్లను కాపాడకపోతే రేపు మనమే చెట్లను వీపుపై మోసుకోవాల్సి వస్తుంది" అన్న వినూత్న నినాదంతో నిర్వహించిన ఆయన ప్రచారాన్ని శివరాజ్ కుమార్‌తో పాటు ఇతర ప్రముఖులు అభినందించారు. కార్యక్రమంలో నిర్మాత సురేష్ రెడ్డి, దర్శకులు పరమేశ్వర హివ్రాల్, ప్రముఖ రాజకీయ నాయకురాలు కల్వకుంట్ల కవిత పలువురు పాల్గొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మన్కీ బాత్ కార్యక్రమంలో ప్రశంసలు అందుకున్న కె.ఎన్. రాజశేఖర్ ప్రేరణతో ప్రకృతి హరిత దీక్షను స్వీకరించిన ఆఫాన్ జైదీ (ముస్తాఫా %--% పర్వీన్ దంపతుల మనువడు, అమన్, రేష్మల కుమారుడు) పర్యావరణ పరిరక్షణకు మరో అడుగు వేశారు.

# బాదిత వర్గాల రాజకీయ బానిస సంకెళ్లని తెంచుకోవడమే బాబా సాహెబ్ కి ఇచ్చిన నిజమైన నివాళి

- బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు సామ్రాట్ సంజీవన్.





చర్చ, భద్రాద్రి కొత్తగూడెం

కొత్తగూడెం జిల్లా కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ నందు బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, జాతిపిత డా, బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి నివాళి సభా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెంలోని బాధిత వర్గాల ప్రధాన స్రవంతి పాల్గొని దీపారాధన, పూలమాలలతో నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ %o% ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు, ఎమ్మెల్యే అభ్యర్థి సామ్రాట్ సంజీవన్ మహారాజ్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, అంబేద్కర్ అంటే రాజకీయ యుద్ధమని, బాధిత వర్గాల అభ్యున్నతికి మాత్రమే పరిమితం చేస్తూ అభ్యుదయ వాదిగా చూపిస్తున్న విధానాన్ని ఖండించారు. అంబేద్కర్ సామాజిక సాంస్కృతిక రాజకీయ పోరాట స్ఫూర్తి దినచర్యగా మలుచుకొని, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఉద్యమాన్ని విస్తృతి చేసుకోవాలన్నారు. విద్యను జాతీయం చేసి, ఉపాధి, సంపద, పాలన అవకాశాలు కల్పించి, జంతుప్రాయమైన జీవితాలకు ఆలోచనలు, అవకాశాలు, హక్కులు కల్పించిన 100 కోట్ల ప్రజల దేవుడని కీర్తించారు. ఓటు ఖడ్గంతో ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తుల పాలకవర్గాల నిరంకుశ నియంతృతత్వాన్ని నిర్మూలించి, తండ్రి అంబేద్కర్ మరో రూపమైన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. హక్కులు, రిజర్వేషన్లు ప్రత్యామ్నాయాల పేరుతో స్పష్టత, వాస్తవిక ఉద్యమ భూమిక లేకుండా నేల విడిచి సాము చేయడం వంటి బూటకపు పోరాటాలకు చరమ గీతం పాడి, సాధు జంతువులను సింహాలకు అప్పగించే చెంచాగిరి వదిలి, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్య రాజకీయ యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బీసీ ఉద్యమం సామాజిక న్యాయం కోసం రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేస్తుంటే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించడం పాలకవర్గాల నిరంకుశత్వానికి నిదర్శనం, ఈశ్వర చారి మరణం బాధాకరమని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ ఆత్మ హత్యను ఇన్వెస్టిగేషన్ చేసి ఆత్మహత్యకు ప్రోత్సహించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాల న్నారు. ఓటు హక్కును ఎవరు ఇచ్చారు ఎందుకు ఇచ్చారు ప్రతి ఓటరు కనీసం తెలుసుకోవాలి, ఓటు చైతన్యం పైన చర్చించాల్సిన పార్టీలు ప్రలోభ పెట్టి ఓట్లు దొంగతనం హేయమైన చర్య. సామాజిక పరివర్తన దిశగా రాజ్యాధికార లక్ష్యంతో, నిబద్ధత, స్వచ్ఛత తో, ఉద్యమించా లన్నారు. ఈశ్వరయ్య, చిరంజీవులు, డా. విశారదన్ మహారాజ్ యొక్క స్పష్టమైన మార్గాన్ని అనుసరించినప్పుడు మాత్రమే ఈ రాష్ట్రంలో బాధిత వర్గాలకు జనాభా ప్రాతిపదికన అధికారం సంపద అందుతుందని తెలియ జేసారు. అంబేద్కర్ విగ్రహాల వద్ద జేఏసీ సంఘాల కార్యక్ర మంలో కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కునంనేని సాంబశివరావు తదితరులు అనూహ్యంగా పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాలు, సామాజిక సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు, కొత్తగూడెం ప్రధాన స్రవంతి అందరూ పాల్గొని విజయవంతం చేసినందుకు కృతజ్ఞత తెలియచేశారు.

# ఏకగ్రీవ సర్పంచులు వీరే


చర్చ :- కరీంనగర్


మానకొండూర్ నియోజకవర్గం వ్యాప్తంగా రెండో విడుత నామినేషన్ల ఉప సంహరణ శనివారంతో ముగిసింది. 35 గ్రామ పంచాయతీలు కలిగి ఉన్న ఇల్లంతకుంట మండలంలో 8 గ్రామాల్లో సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొన్ని చోట్ల బరిలో ఒక్కరే మిగలడంతో ఏకగ్రీవం కాగా, చాలా వరకు ప్రత్యర్థులు బరిలో ఉన్నప్పటికీ బుజ్జగింపులు, ఇతర కారణాలతో పోటీ నుంచి తప్పుకొన్నారు. దీంతో ఏకగ్రీవం అనివార్యమైంది. ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచుల్లో కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి(ముస్కానీపేట),బొల్లం మంజుల-రమేశ్ (తిప్పాపూర్), బద్దం శేఖర్ రెడ్డి (గాలిపెల్లి), పండుగ అనిత-తిరుపతి(జంగంరెడ్డిపల్లి), జక్కుల మల్లవ్వ(కిష్టారావుపల్లి), జుట్టు శేఖర్ (పత్తికుంటపల్లి), కంకటి కళ్యాణ్ (చిక్కుడువానిపల్లె),పోతరాజు చంటి (కేశన్నపల్లి) ఉన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులంతా కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు కావడం విశేషం.

అలాగే గన్నేరువరం మండలం పీచుపల్లి గ్రామ సర్పంచుగా రాజిరెడ్డి, బెజ్జంకి మండలం నర్సింహులపల్లి గ్రామ సర్పంచుగా జెట్టి రమేశ్ లు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మానకొండూర్, శంకరపట్నం, తిమ్మాపూర్ మండలాల్లో ఒక్క పంచాయతీ కూడా ఏకగ్రీవం కాలేదు. దీంతో ఆయా మండలాల్లోని అన్ని గ్రామాల్లో ఎన్నికలు అనివార్యమయ్యాయి.

ఇదిలా ఉండగా, ఇల్లంతకుంట మండలంలో 8 గ్రామాల్లో సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం కావడంపై మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హర్షం ప్రకటించారు. ఏకగ్రీవ సర్పంచులను ఆయన అభినందించారు.

# కోతుల బెడద నుండి మమ్మల్ని కాపాడిన వాళ్ళకే మా ఓటు.






చర్చ:- ములకలపల్లి. ఎన్నికల అనగానే జెండాలు, ర్యాలీలు, ఫ్లెక్సీలు ఎన్నికల ప్రచారాలు హడావిడి ఉంటుంది. స్థానిక ఎన్నికలు ప్రతి గ్రామంలో వెలుస్తూనే ఉంటాయి. అలాగే ఆ ఊరిలో కూడా ఫ్లెక్సీలు వెలిశాయి. మా పార్టీ అభ్యర్థికి ఓటేయండి అని ఫ్లెక్సీలో లేదు, ఫలానా గుర్తుకు ఓటేయండి అని ఫ్లెక్సీలో రాయలేదు. మా సామాజిక వర్గాన్ని గెలిపించండి అని కూడా రాయలేదు. గట్టిగా చెప్పాలంటే ఆ ఫ్లెక్సీలు పెట్టింది అస్సలు రాజకీయ నాయకులే కాదు. ఇంతకీ ఆ ఫ్లెక్సీలో ఏముంది? ఎవరు పెట్టారు ఏమా కదా మీ చర్చ లో ప్రత్యేకంగా. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలోని మాధారం గ్రామంలో స్థానిక ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో కొన్ని ఫ్లెక్సీలు వెలిశాయి. ఆ ఫ్లెక్సీలో ఓటు ఎవరికి వేయాలి అనేదాన్ని స్పష్టం చేస్తూ గ్రామంలోని కొంతమంది యువకులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. కాని అందులో ఏముంది అంటే గ్రామానికే తలనొప్పిగా ఉన్న కోతులు బెడద ఎవరైతే తీరుస్తారో వారినే గ్రామ సర్పంచ్ గా గెలిపించుకుందామని ఆ ఫ్లెక్సీల సారాంశం. గత ఆరు సంవత్సరాల నుంచి కోతుల బెడద తీవ్రంగా ఉందని, కోతులు అడవుల నుంచి పొలాల్లోకి వచ్చి పంటలు నాశనం చేయడమే కాక గ్రామాల్లో నివాసాల మధ్య కూడా చేరి నానా హంగామా ఇండ్లలోకి వచ్చి వస్తువులు తీసుకెళ్లిపోవడం చిన్నపిల్లలు ఉంటే వాళ్ళ మీదకి రావడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. పిల్లలను స్కూలుకు పంపాలన్న తీసుకురావాలన్నా కూడా ఈ కోతులు ఎక్కడ ఉన్నాయే అని చూసుకోవాల్సి వస్తుందని వారు అన్నారు. ఈ కోతులు బెడదను ఎవరైతే తీరుస్తారో వారికే ఓటు వేసి మా గ్రామానికి సర్పంచ్ గా గెలిపించుకుందామని ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.


# కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ తనిఖీలు: నెంబర్ ప్లేట్ లేని 73 వాహనాలపై జరిమానా




చర్చ :- కరీంనగర్ కరీంనగర్, డిసెంబర్ 06, 2025:

?కరీంనగర్ పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం ఆదేశాల మేరకు, శనివారంనాడు కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ అధికారులు నగరంలో విస్త ృత వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ తనిఖీలలో, ముఖ్యంగా కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలలో, సరైన నెంబర్ ప్లేట్లు (రిజిస్ట్రేషన్ ప్లేట్లు) లేని వాహనాలపై ప్రత్యేక ద ృష్టి సారించారు. ఈ సందర్భంగా మొత్తం 73 వాహనాలను గుర్తించి, వాటి యజమానులపై మోటార్ వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధించారు. జరిమానాలు విధించిన అనంతరం, ఆయా వాహనాలకు తక్షణమే సరైన నెంబర్ ప్లేట్లను బిగింపజేసి పంపినట్లు కరీంనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టరు శ్రీ కరీంఉల్లాఖాన్ తెలిపారు.?ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కరీంఉల్లాఖాన్ మాట్లాడుతూ, పౌరులు రోడ్డు భద్రతా నియమాలను, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, సరైన నెంబర్ ప్లేట్లు కలిగి ఉండటం చట్ట ప్రకారం అత్యవసరమని, భవిష్యత్తులో కూడా ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధి సర్కార్ లక్ష్యం





చర్చ :-కరీంనగర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి పర్చాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్, రామకృష్ణ కాలనీ లో సర్పంచ్ అభ్యర్థులతో కలిసి పలు వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అభివృద్ధిపై దృష్టి సారించిందన్నారు. గ్రామాల అవసరాల మేరకు పనులు మంజూరు చేస్తూ అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నదన్నారు. అసంపూర్తి పనుల పూర్తి చేయించడమే కాకుండా కొత్త పనులు చేపడుతున్నామన్నారు. అభివృద్ధి పనుల కొనసాగింపు కోసం పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారులను సర్పంచులు,వార్డు సభ్యులుగా గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. సర్పంచులుగా ఎన్నికయ్యే వారికి అభివృద్ధి పనుల విషయంలో తోడ్పాటునందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మానగర్ సర్పంచ్ అభ్యర్థి భైరి చంద్రమౌళి, రామకృష్ణ కాలనీ గ్రామ సర్పంచ్ అభ్యర్థి దావు సుజాత- సంపత్ రెడ్డి, 8వ వార్డు అభ్యర్థి మాచర్ల అంజయ్య, మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు కుంట రాజేందర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు అలువాల కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి ఎల్లారెడ్డి, దుర్గాప్రసాద్, గూడ కమలాకర్, ఈగ లింగయ్య, అంకూసు, సోమయ్యగారి అశోక్, కేతిరెడ్డి ప్రభాకర్, లింగారెడ్డి, బి.శ్రావణ్, చందా చంద్రశేఖర్, సుధాకర్, ప్రభాకర్ రాజు, రజనీ, రమ, బూతం అనిల్, తూర్పాటి శ్రీనివాస్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ వర్క్ షాప్ లో నూతన పీట్ కమిటీని జిఎం దామోదర్ కి పరిచయం చేసిన గుర్తింపు సంఘం ఎఐటియుసి సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్,బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి.



**చర్చసింగరేణి, కొత్తగూడెం** శనివారం ఉదయం కార్పొరేట్ ఏరియా సెంట్రల్ వర్క్ షాప్ లో నూతన పిట్ కమిటీనీ జిఎంకి పరిచయం చేశారు.పిట్ కార్యదర్శిగా ఎ.నరేష్,అసిస్టెంట్ పిట్ కార్యదర్శులుగా నరసింహ,పల్నాటి ప్రశాంత్,రవి, అడ్వైసర్లుగా కే.రాజేశ్వరరావు, బి.రవీందర్,కొండలింగం, నీ ఎన్నుకున్నట్టు వంగ వెంకట్, రమణమూర్తి,ఒక ప్రకటనలో తెలిపి నియామకపత్రాన్ని అందజేశారు.కార్మికుల సమస్యల పరిష్కారంకోసం పిట్ కమిటీలు ముఖ్యపాత్ర పోషిస్తాయని ఉత్పత్తి ఉత్పాదక



సజావుగా జరగడానికి కార్మిక సంఘ నాయకులు ముఖ్యపాత్ర పోషిస్తారని ఈ సందరరేగా తెలిపారు,సెంట్రల్ వర్క్ షాప్ లో ఎఐటియుసి పిట్ కార్యదర్శి ఎ.నరేష్ కు మరియు నూతన కమిటీ నాయకులకు ఈ సందరరేగా సెంట్రల్ వర్క్ షాప్ కార్మికులు శుభాకాంక్షలు తెలియజేశారు,అదేవిధంగా సెంట్రల్ వర్క్ షాప్ లో గుర్తింపు సంఘం పిట్ కమిటీ ఆధ్వర్యంలో కార్మిక సమస్యలు యాజమాన్యం తో నిరంతరం చర్చిస్తూ పరిష్కరిస్తాం అని పిట్ కమిటీ సభ్యులు తెలియజేయడం జరిగింది.సెంట్రల్ వర్క్ షాప్ లో నిస్వార్ధంగా పని చేసే కార్యకర్తలకు పిట్ కమిటీలో ముఖ్య బాధ్యతలు అప్పజెప్పి ఉత్సాహంతో పని చేసే యువకులను ఏన్నుకున్నందుకు ఎఐటియుసి నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు,పిట్ కార్యదర్శి ఎ.నరేష్ మాట్లాడుతూ ఎఐటియుసి,అగ్రనాయకత్వానికి, బ్రాంచ్ నాయకులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలుపుతూ కార్మిక సమస్యల విషయంలో రాజిలేకుండ పోరాడుతానని మేనేజ్మెంట్ మరియు యూనియన్ నాయకుల సహకారంతో ఎలాంటి కార్మికుల సమస్యలు అయిన త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో

# మాజీ సర్పంచ్ ఏమని ఓట్లు అడుగుతాడు?

- గత పదవి కాలంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదు
- నోట్లతో ఓట్లని కొనాలనే ఆలోచన కి సిగ్గుండాలి
-సర్పంచ్ అభ్యర్థిపై ఘాటు వ్యాఖ్యలు చేసిన గ్రామస్థులు







**చర్చ, చుంచుపల్లి :** చుంచుపల్లి మండలం, నందతండా గ్రామ పంచాయతీ అభివృద్ధి కి పదుల మైల్ల దూరంలో, పారిశుధ్యానికి వందల మైల్ల దూరంలో ఉన్న సంగతి అందరికి విధితమే. విస్తీర్ణం లో మండలం లోనే అతి పెద్ద పంచాయతీ, 1600 పై చిలుకు ఓటర్లు ఉన్నప్పటికీ, సొంత పంచాయతీ కార్యాలయం లేని దుస్థితి, వీధి లైట్లు లేని వీధులు, చెత్త కుండీలు లేక చెత్తలు, వాటిని రోడ్ల మీద పరిచే కోతులు, వెంట పడే కుక్కలు, చెట్లకు నీళ్లు లేవు, వీధులలోకి వదిలిన వాడుక నీరు రోడ్ల మీదకి ప్రవహిస్తున్న పరిష్కారం చూపే పరిస్థితి లేదు. రోడ్లన్నీ గుంతలు, దోమలతో నిండిన వీధులు, అనారోగ్యాలతో గ్రామస్థులు. కారణం మాజీ సర్పంచ్ అంటున్నారు గ్రామస్థులు. ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా అని 600 పై చిలుకు ఉన్న గిరిజనేతర గ్రామస్థుల ఓట్లతో గెలిచి, గెలిచిన కొద్ది కాలం లోనే అనారోగ్యం కారణం తో కాలం చేసి పంచాయతీ ని చీకట్లో వదిలి వెళ్లిపోయారు. తండ్రి భాద్యత తీసుకున్న కుమారులు పంచాయతీని ఘుడాంధకారం లోకి నెట్టేసారు. వారి నివాస ప్రాంతమైన నంద తండా పరిసర వీధులు ఇప్పటికి చీకట్లోనే ఉన్నాయ్. ప్రతి సంవత్సరం ప్రభుత్వం కేటాయించే నిధులు ఏమైపోయాయి? నిధులని, పంచాయతీ అభివృద్ధి కి వినియోగించకుండా దుర్వినియోగం చేసారు, భూ ఆక్రమనదారులకి సహకరిచారు, ఇంటి నిర్మాణం లేకుండానే ఇంటి పన్నులు ఇచ్చారు, వాటికి లక్షల్లో వసూలు చేసారు, భూ ఆక్రమణదారు లకి సహకరించి పంచాయతీ నిధులతో ఇళ్ళు లేని చోట రోడ్లు నిర్మాణం చేసారనే ఆరోపణలు ఉన్నాయ్. ప్రతి రోజు పదుల సంఖ్యలో ట్రాక్టర్ లలో మట్టిని తరలించే వారు, అంగన్వాడీ కేంద్రం వర్షా కాలం లో మునిగే పరిస్థితి, మట్టి పోయించండి అని వేడిన పట్టించుకున్న పరిస్థితి లేదు. మెషిన్ భగీరధ మరొక అవినీతికి చెందిన పని. అవసరం లేని చోట, ఇళ్ళు లేని చోట పైప్ లైన్స్ వేయించారు. సొంత పంచాయతీ కార్యాలయం లేదు. ఫిర్యాదు కొరకు వెళ్తే ఇంటి వరకు రప్పించున్న పరిస్థితి, ఇంటికి వెళ్తే పట్టించుకోని పరిస్థితి. ఎవడు చేసిన కర్మ వాడు అనుభవించక తప్పదన్న అని గ్రామస్థులు పాడుకున్న రోజులే ఎక్కువ. రాందాస్ తండా, అంబేద్కర్ నగర్, హౌసింగ్ బోర్డు నుండి బంజారాహిల్స్ వరకు ఉన్న గ్రామాలన్నీ అభివృద్ధి లో 20 సంవత్సరాలు వెనక్కి వెళ్లాయి. భూ ఆక్రమణలో మాత్రం ఏ ఐ ( ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ) తో పోటీ పడుతుంది. భూ ఆక్రమణదారులకి సహకరించి, ఇంటి నెంబర్ లు మంజూరు చేసి, పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసి కోట్లు సంపాదించారనే ఆరోపణలు ఉన్నాయ్. ఆ కోట్ల, నోట్లతో ఓట్లను గణించడానికి మళ్ళీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసాడు. గత పదవి కాలం లో ఎటువంటి అభివృద్ధి చేయలేదు, ఓట్లు వేయండి అని ఎలా అడుగుతారు. సిగ్గుండాలి నోట్లతో ఓట్లని కొనడానికి, ఓట్లని నోట్లకి అమ్ముకోవడానికి అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్వతంత్ర భారతంలో నోటు గెలిచిన రోజులు, ఓటు ఓడిన రోజులే ఎక్కువ. నంద తండా అభివృద్ధికి నోచుకుంటుందా? అన్నది ప్రశ్నర్ధాకమే.

## స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ లో నియమ నిబంధనల పై అవగాహన కార్యక్రమం.






**చర్చ:- అశ్వారావుపేట.** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండలంలో ఎక్కడ కూడా ఆవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికలు ప్రశాంతంగ నిర్వహించేలా ప్రజలు అందరూ కలిసి రావాలని అశ్వారావుపేట ఎస్.ఐ యాయతి రాజు పిలుపునిచ్చారు. ఎన్నికల కోడ్ అవగాహన కార్యక్రమం సందరరేగా మండలంలోని కేసప్పగూడెం, జమ్మిగూడెం గ్రామాలలో ప్రజలకు అవగాహన కలిగేలా గ్రామస్తులతో ఎన్నికల నియమావళికి సంబంధించిన అవగాహన కల్పించినారు. గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొని ఉండాలని, ఎలాంటి రెచ్చగొట్టే చర్యలకూ తావు ఇవ్వొద్దని ఎన్నికల సందరరేగా బెల్టు పాపులు తక్షణమే మూసివేయాలని ఆదేశించారు. డబ్బు లేదా మద్యం పంపిణీ చేయడం, వాటి వల్ల ఓటర్లపై ప్రభావం చూపే చర్యలు పూర్తిగా నేర పూరితంగా పరిగణించబడతాయని ఎస్సై యాయతిరాజు హెచ్చరించారు. ఎవరైనా అక్రమాలపై సమాచారం అందించినా వెంటనే 100కు కాల్ చేయండి. మీ సమాచారం రహస్యంగా ఉంచబడుతుంది. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట %వాఆ% యయాతి రాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ పిఓ ఎన్ సి డిగారితో కలిసి సప్తగిరి కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు.

**చర్చ :- కరీంనగర్** హాజరు రిజిస్టర్,అవుట్ పేషెంట్ రిజిస్టరు లను ఇతర రికార్డులను వెరిఫై చేశారు. పట్టణ ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది పరామేన్స్ ని ఏఎన్ఎం వారీగా అన్ని ఆరోగ్య కార్యక్రమాల అమలు పనితీరును సమీక్షించారు. ఎన్ సి డి క్లినిక్ లో అసంక్రామిత వ్యాధుల బ్లూ మరియు రెడ్ రిజిస్టర్ లను అందులో నమోదైన అధిక రక్తపోటు మరియు షుగర్ వ్యాధిగ్రస్తుల వివరాల నమోదును పరిశీలించి వారికి మందులు ఇస్తున్న తీరును పరిశీలించారు.ఫార్మసీ స్టోర్స్ లో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందుల నిల్వలను పరిశీలించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ 30 సంవత్సరముల వయసు పైబడిన వారందరికీ అధిక రక్తపోటు షుగర్ పరీక్షలు చేసి నిర్ధారణ అయిన వారందరికీ ప్రైవేటు మందులు కాకుండా ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న మందులు వారికి అందజేస్తూ వాటిని వాడుకుని ఖర్చులు తగ్గించు కొనేటట్లు



అవగాహన కలిగించాలన్నారు. పిల్లల వ్యాధి నిరోధక టీకాలు నిల్వ ఉంచే ఐఎల్ఆర్ ను దాని రోజువారి టెంపరేచర్ రికార్డులను పరిశీలించారు. ఐఇసి బోర్డును పరిశీలిస్తూ దానిపై ప్రదర్శించిన అధిక రక్తపోటు షుగర్ వ్యాధి మందులకు సంబంధించిన వివరాల స్పెసిమెన్ లను పరిశీలించారు.ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో మహిళల రీస్క్రీనింగ్ 100% పూర్తి చేయాలన్నారు. రిఫరల్ కేసులను ఫాలో అప్ చేస్తూ వారికి అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఓ ఎన్ సి డి డాక్టర్ ఉమా శ్రీ, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాఫీర్ హుస్సేన్, సంబంధిత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## భారతరత్న రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**చర్చ:- హుస్నాబాద్ సిద్దిపేట జిల్లా.:** నిమగ్న వర్గాలకు హక్కులు కల్పించిన గొప్ప మహానుభావులు డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్.రాజ్యాంగ హక్కులు అందిరికీ ఇవ్వాలనే ఆయన ఆశయం నిమ్న వర్గాలకు ఒక్క వరం భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి “వర్ధంతి” సందరరేగా బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, బీజేపీ నాయకులతో కలిసి హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ఆయన ఈ దేశానికి చేసిన సేవలను స్మరిస్తూ నివాళులు అర్పించారు. ఈ సందరరేగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ నిమ్న వర్గాల ఆశాజ్యోతి డా. అంబేద్కర్ గారని, ఆయన లేనిదే నిమ్న జాతుల అభివృద్ధి, హక్కులు, సమాజంలో అంటరాని వారికి సమాన హక్కులు లేకపోవునని అన్నారు. ఈ సమాజంలో అందరూ సమానులేనని, అందరికి సమాన హక్కులు ఉండాలనే ఆయన ఆశయానికి భంగం కలిగించే విధంగా కొందరు కుహనా వాదులు ఇంకా దళితులను కించపరిచే విధంగా వారి పనులు, మాటలు ఉంటున్నాయని, అలాంటి వారిని సమాజం సహించబోదని హెచ్చరించారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ విశేష కృషి చేసి, ఈ దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించి, నిమ్న జాతులకు విముక్తి కల్పించారని కోనియాడారు. భారత ప్రధానమంత్రి గౌ శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో బాబాసాహెబ్ అంబేద్కర్ గారు జన్మించిన స్థలాన్ని పంచతీర్థ్ కార్యక్రమం ద్వారా అభివృద్ధి చేసి, అంబేద్కర్ గారి గొప్పతన్నాని, చరిత్రను అందరికి తెలియజేసి, గర్వంగా, గొప్పగా స్మరిస్తూ, ఆయన ఆశయ సాధనలో కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యమై ముందు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు వేముల దేవేందర్ రెడ్డి, కిసాన్ సంఘ్ నియోజకవర్గ ఇన్చార్జి కవ్వ వేణు గోపాల్ రెడ్డి,హుస్నాబాద్ మండల మాజీ అధ్యక్షుడు చెక్కబండి విద్యాసాగర్ రెడ్డి, తోట సమ్మయ్య, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, ఆశాడపు శ్రీనివాస్, బీజేపీ హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శులు వడ్డెపల్లి లక్ష్మయ్య, అకోజు అరుణ్ కుమార్, బొప్పిశెట్టి సాయిరామ్, కోశాధికారి బుర్ర రాజు, శక్తి కేంద్ర ఇంచార్జ్ నారోజు నరేష్, బీజేపీ నాయకులు బోనగిరి రాజేష్, రవి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బెండాలపాడు పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొర్రా లలిత ఏకగ్రీవం

- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చిన గ్రామ పంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ గా ఏకగ్రీవం.
- ఏకగ్రీవాల దిశగా కాంగ్రెస్ అడుగులు

**చర్చ:- చంద్రుగొండ**
స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం తనదైనా శైలిలో ఏకగ్రీవాల వైపు దూసుకెళ్తుంది. అందులో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం లోని చంద్రుగొండ మండలం బెండాలపాడు పంచాయతీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి బొర్రా లలిత ను బెండాలపాడు గ్రామ పంచాయతీ ప్రజలు యువతి యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు అందరి సమన్యయంతో సర్పంచ్ గా ఏకగ్రీవంగా ప్రకటించారు. గ్రామ అభివృద్ధి కోసం ఏక కంఠం తో ఎస్టీ



మహిళ రిజర్వ్ చేసిన ఈ స్థానానికి గ్రామాభివృద్ధి ప్రధాన ధ్యేయంగా అన్ని రాజకీయ పార్టీలు ఒకే అభిప్రాయంతో ముందుకొచ్చారు. రాజకీయాలను పక్కనపెట్టి కాంగ్రెస్ అభ్యర్థికి అందరూ మద్దతు ప్రకటించారు.ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక చొరవతో అభివృద్ధి పదంలో బెండాలపాడు పంచాయతీ నడుస్తుందని అన్నారు. బెండాలపాడు గ్రామ పంచాయతీని ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ఇందిరమ్మ ఇండ్లు పైలెట్ ప్రాజెక్ట్ కింద రాష్ట్రంలోని ఎక్కడ లేని విధంగా అత్యధికంగా 312 ఇండ్లు ఇచ్చి సుమారు 15 కోట్ల 60 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మాణం చేపట్టారు. నన్ను బెండాలపాడు పంచాయతీకి ఏకగ్రీవంగా ఎన్నికున్న అన్ని పార్టీల వారికి, నాతో పాటు 10 వార్డుల్లో ఎన్నికైన సభ్యులకు మరియు పంచాయతీ ప్రజలకు నా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సర్పంచ్ లలిత తెలిపారు.

# సర్పంచ్ పదవి మాదే అంటున్న కాంగ్రెస్ శ్రేణులు

- మద్దతు తెలుపుతున్న బిఆర్ఎస్ కార్యకర్తలు
- అభివృద్ధి నా ప్రాధాన్యత, ఉంగరం గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించండి - అజ్మీరా మంగీలాల్

**చర్చ చుంచుపల్లి :** చుంచుపల్లి మండలం నందా తండా గ్రామపంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసిన కాంగ్రెస్ అభ్యర్థి అజ్మీరా మంగీలాల్ కు ఉంగరం గుర్తు లభించింది. ప్రచారంలో భాగంగా విజయం ఖాయం అంటున్నాయి కాంగ్రెస్ శ్రేణులు. అవకాశం ఇస్తే నిరూపించుకోలేకపోయారు బిఆర్ఎస్ మాజీ సర్పంచ్, అవకాశాలు తీసుకోవడానికి ఇక్కడ జరిగేది సినిమా రాజకీయం కాదు, గ్రామ అభివృద్ధి. ఐదు సంవత్సరాల విలువైన కాలాన్ని దుర్వినియోగం చేసుకొని, ఓటర్లను మోసం చేశారని బిఆర్ఎస్ కార్యకర్త తన గళానికి బలాన్ని పెంచారు. గెలిచిన తర్వాత సొంత ఖర్చుతో అయినా అభివృద్ధికి సాయపడతా తప్ప ఓటుకు నోటు రాజకీయం చెయ్యను. అవకాశం ఇవ్వండి అభివృద్ధికి నాంది పలుకుతానని



ప్రచారంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

# ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు బ్యాంకర్లు సహకరించాలి: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం**
జిల్లాలో అమలు చేస్తున్న వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యాలు పూర్తిచేయడంలో బ్యాంకర్లు మరింత చురుకుదనంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. శనివారం ఐడిఓసీ సమావేశ మందిరంలో డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశంలో ఆయన బ్యాంకర్లు, జిల్లా శాఖాధికారులతో రుణాల పురోగతిని సమీక్షించారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్%--%సెప్టెంబర్ మధ్య వివిధ రంగాల్లో రుణాల విడుదల వివరాలు వెల్లడించారు. వ్యవసాయం మరియు వ్యవసాయ అనుబంధ రంగాలకు 3899.28 కోట్ల లక్ష్యానికి గాను 2138.26 కోట్లు, ఎం ఎస్ ఎం ఈ రంగంలో 847.80 కోట్ల లక్ష్యానికి గాను 439.84 కోట్లు, విద్యా రుణాల్లో 6.96 కోట్లు, హౌసింగ్ లోన్లలో 10.84 కోట్లు, ఇతర రంగాల్లో 35.09 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం లక్ష్యాల్లో 53.33 శాతం సాధించినట్లు తెలిపారు. రైతుల రుణ రేన్యూవల్‌పై అవగాహన కల్పించి, వ్యవసాయ శాఖతో కలిసి బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలను వెంటనే పరిశీలించి మంజూరు చేయాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలు, లబ్ధిదారులు సకాలంలో బ్యాంకులకు చెల్లించే విధంగా శాఖలు పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలో మునగ సాగు విజయవంతంగా కొనసాగుతుందనీ, ఇప్పుడు రైతుల ఆర్థిక




అభివృద్ధికి సమీకృత వ్యవసాయ పద్ధతులను విస్తృతంగా తీసుకెళ్లే సమయం వచ్చిందని అన్నారు. ప్రత్యేకంగా చేపల పెంపకం యూనిట్ల స్థాపనపై ఆయన వివరించి మాట్లాడుతూఒక్క చేపల పెంపకం యూనిట్ స్థాపనకు సుమారు రూ.4.5 లక్షలు ఖర్చవుతుందని, అందులో చేప పిల్లల కొనుగోలు, ఫీడ్, ట్యాంకులు,షెడ్, ఏరేషన్ పరికరాలు, నిర్వహణ సామగ్రి వంటి అంశాలు ఉంటాయని,ఆధునిక బయోఫ్లాక్ టెక్నాలజీ, పొండ్%--%బేస్డ్ మోడళ్లతో ఈ యూనిట్లు సంవత్సరం పొడవునా ఆదాయం అందిస్తాయని వివరించారు.సరైన పద్ధతుల్లో చేపల పెంపకం చేపడితే ప్రతి 90%--%120 రోజులకు ఒక చక్రం పూర్తవుతూ, రైతులకు గణనీయమైన లాభాలు పొందే అవకాశం ఉందని, పెట్టుబడి కొద్దికాలంలోనే తిరిగి వచ్చే అవకాశముందని తెలిపారు. కౌజు పిట్టల పెంపకంద్వారా నెలకు 10,000 ఆదాయం వస్తుందని, కూరగాయల సాగు వంటి యూనిట్లతో కలిపి చేపల పెంపకం చేస్తే రైతుల నెలవారీ ఆదాయం మరింత పెరగగలదని అన్నారు.పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో చేపల పెంపకం రైతుల జీవన ప్రమాణాలను గణనీయంగా మార్చిన ఉదాహరణలను చూపిస్తూ, మన జిల్లాలో కూడా ఇదే మోడల్ అమలుచేస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా చిన్నచిన్న కారణాలతో రైతుల రుణ దరఖాస్తులను తిరస్కరించడం పట్ల కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా అభివృద్ధి కోసం రుణాల మంజూరు కీలకమని, అనవసర ఆటంకాలు కలిగిస్తే తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.జిల్లా అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు బ్యాంకులు ప్రభుత్వ యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. యూనిట్ల స్థాపనకు అనుమతి పొందిన దరఖాస్తులన్నీ మూడు రోజుల్లోగా మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, రిజర్వ్ బ్యాంక్ అధికారి గౌతమి, ఎల్ డి ఎం రామిరెడ్డి, మెప్మా పీడీ రాజేష్, పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, అన్ని బ్యాంక్ ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ లో నియమ నిబంధనల పై అవగాహన కార్యక్రమం.





**చర్చ:- దమ్మపేట.** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండలంలో ఎక్కడ కూడా ఆవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికలు ప్రశాంతంగ నిర్వహించేలా ప్రజలు అందరూ కలిసి రావాలని దమ్మపేట ఎస్.ఐ సాయికిషోర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల కోడ్ అవగాహన కార్యక్రమం సందర్భంగా మండలంలోని మందలపల్లి, ముష్టిబండ గ్రామాలలో ప్రజలకు అవగాహన కలిగేలా గ్రామస్తులతో ఎన్నికల నియమావళికి సంబంధించిన అవగాహన కల్పించినారు. గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొని ఉండాలని, ఎలాంటి రెచ్చగొట్టే చర్యలకూ తావు ఇవ్వొద్దని ఎన్నికల సందర్భంగా బెల్టు పాపులు తక్షణమే మూసివేయాలని ఆదేశించారు. డబ్బు లేదా మద్యం పంపిణీ చేయడం, వాటి వల్ల ఓటర్లపై ప్రభావం చూపే చర్యలు పూర్తిగా నేర పూరితంగా పరిగణించబడతాయని ఎస్సై సాయికిషోర్ రెడ్డి హెచ్చరించారు. ఎవరైనా అక్రమాలపై సమాచారం అందించినా వెంటనే 100కు కాల్ చేయండి. మీ సమాచారం రహస్యంగా ఉంచబడుతుంది. ఈ కార్యక్రమంలో దమ్మపేట సాయికిషోర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా 63వ హోంగార్డ్ వ్యవస్థాపక దినోత్సవం







**చర్చ :- బ్యూరో కరీంనగర్కరీంనగర్ , డిసెంబర్ 06, 2025:**
కరీంనగర్ పోలీస్ కమీషనరేటు కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో శనివారం 63వ హోంగార్డ్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం హోంగార్డుల అమూల్య సేవలను ప్రశంసిస్తూ ప్రత్యేక సందేశం ఇచ్చారు.?ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, హోంగార్డ్ వ్యవస్థ దేశవ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని ఉదాటించారు. మన దేశంలో ఈ వ్యవస్థను 1946లో బాంబేలో ఏర్పాటు చేశారని గుర్తుచేశారు.?"అత్యవసర పరిస్థితులలో తక్షణ స్పందన, సమర్థవంతమైన బందోబస్తు విధులు, మరియు ప్రజా రక్షణ చర్యల్లో హోంగార్డుల సేవలు అమూల్యం" అని సీపీ కొనియాడారు.?విధుల్లో అంకితభావం మరియు ప్రతిభ కనబరిచిన హోంగార్డులను సీపీ ప్రత్యేకంగా అభినందించారు. వారికి జ్ఞాపికలు మరియు ప్రశంసాపత్రాలు అందజేసి సత్కరించారు.?ఈ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వాలీబాల్ మరియు ఇతర క్రీడా పోటీల్లో విజయం సాధించిన సిబ్బందికి ట్రోఫీలు, బహుమతులు ప్రదానం చేశారు. క్రీడా కార్యక్రమాలు సిబ్బందిలో శారీరక సామర్థ్యం మరియు మానసిక ఉల్లాసం పెంపొందించడంలో తోడ్పడతాయని సీపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు శ్రీ వెంకటరమణ, శ్రీ భీం రావు, ఏసీపీలు శ్రీ విజయకుమార్, శ్రీ వెంకటస్వామి, శ్రీ యాదగిరిస్వామి, హోంగార్డు ఆర్.ఐ. శ్రీ శ్రీధర్ రెడ్డితో పాటు ఇతర ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐ.లు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల దృశ్య సమన్వయ సమావేశం



**చర్చ:- హుస్నాబాద్ సిద్దిపేట జిల్లా.:** నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యాలయం లో మండలాల వారిగా పార్టీ ముఖ్య నాయకులతో పంచాయితీ ఎన్నికల దృష్ట్యా సమన్వయ సమావేశం.సర్పంచ్ ఎన్నికల్లో ఎలా వ్యవహరించాలి.పార్టీ మద్దతుదారులను ఎలా గెలిపించుకోవాలని దిశా నిర్దేశం.నియోజకవర్గంలో 100 శాతం గెలవాలని పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఆ గ్రామంలో ఉన్న ఇతర నాయకులు మద్దతుగా నిలిచి ప్రచారం చేయాలని సూచించారు.

# ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి: డిఎస్పీ రెహమాన్

**కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్**

**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం**
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చుంచుపల్లి రామాలయం నుండి బైపాస్ రోడ్డు వరకు కొత్తగూడెం సబ్ డివిజన్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు.పంచాయితీ ఎన్నికల సందర్భంగా జరగనున్న పోలింగ్ నకు ప్రజలంతా హాజరై తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు డిఎస్పీ రెహమాన్ తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామని అన్నారు.ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.మద్యం,నగదు మరియు ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను




ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో




సుమారుగా అధికారులు,సిబ్బంది కలిసి మొత్తం 100 మంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సబ్ డివిజన్ అధికారులంతా పాల్గొన్నారు

# ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**చర్చ:- హుస్నాబాద్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హుస్నాబాద్ నగర శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించడం జరిగింది స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంసాని రాకేష్ మాట్లాడుతూ అంబేద్కర్ గారు ఒక దళిత కుటుంబంలో పుట్టి ఎన్నో సమస్యలను ఎదుర్కొని అవమానాలను తట్టుకొని తన కఠోర శ్రమతో సమాజంలో ఒక గొప్ప స్థానాన్ని అదిరోహించిన గొప్ప వ్యక్తి. ఆ తరువాత సమాజంలో ఉన్నటువంటి అసమానతలను రూపుమాపడానికి. సమానత్వాన్ని నెలకొల్పడానికి. ఎంతో కృషి చేశారు.అట్లాగే కులమత బేధాలు లేకుండా లింగ భేదాలు లేకుండా. సమాజమంతా ఒక్కటే అని చాటి చెప్పినటువంటి ఆ మహానీయుడు వర్ధంతి రోజు సామాజిక సమరత దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది.కాబట్టి మనమంతా కూడా ఆ మహనీయుని ఆదర్శంగా తీసుకొని సమాజంలో సమానత్వం పెంపొందించే దిశగా అడుగులు వేయాలని తెలియజేశారు. ఈ దేశంలో అంబేద్కర్ గారిని కొంతమంది ఒకే కులానికి ఒకే మతానికి చెందిన వాడిగా చిత్రీకరిస్తూ అంబేద్కర్ స్థాయిని తగ్గించే కుట్రలు చేస్తున్నారు. కానీ అంబేద్కర్ గారు ఒక కులానికో ,మతానికో చెందినవాడు కాకుండా అంబేద్కర్ భారతదేశంలో ఒక సంపద, అంబేద్కర్ భారతదేశ యొక్క గౌరవం కాబట్టి భారతదేశంలో ఉన్నటువంటి అందరు కూడా అంబేద్కర్ గారిని గౌరవిస్తూ వారి యొక్క ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత 77 సంవత్సరాలుగా విద్యార్థి సంఘం అయినటువంటి ఏబీవీపీ కులాలకులను కడిగేద్దాం అంబేద్కర్ గారి ఆశయాలు సాధిద్దాం అనే నినాదంతో ఈ దేశంలో సమానత్వం కోసం పనిచేస్తుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా హాస్టల్స్ కన్వీనర్ రాజేష్, నగర సంయుక్త కార్యదర్శి అంజి, నగర కార్యవర్గ సభ్యుడు సంతోష్, మరియు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల కార్యదర్శి అభిలాష్, కళాశాల సంయుక్త కార్యదర్శి అఖిల్, కార్యకర్తలు అజయ్,సురేష్,వెంకటేష్, మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# 15వ బెటాలియన్ లో 63వ హోంగార్డ్స్ రైసింగ్ డే పరేడ్ ఘనంగా నిర్వహణ

**చర్చ, సత్తుపల్లి:** సత్తుపల్లి మండలం బి.గంగారం లో శనివారం నాడు 63వ హోంగార్డ్స్ రైసింగ్ డే ను పురస్కరించుకొని,15 వ బెటాలియన్ పెరేడ్ గ్రౌండ్ నందు రైసింగ్ పరేడ్ నిర్వహించడం జరిగింది. హోంగార్డ్స్ గౌరవ వందనం ఎన్.పెద్దబాబుమాట్లాడుతూ..హోంగార్డ్ వ్యవస్థ పోలీసు శాఖలో అంతర్ భాగమే.. ప్రజల రక్షణ, అంతర్గత భద్రతలో పోలీస్ శాఖకు తోడ్పాటు అందించాలనే లక్ష్యంతో 1946 డిసెంబర్ 6న స్వఛ్ఛందంగా ఏర్పాటైనదే హోంగార్డ్ వ్యవస్థ అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో, శాంతి%--%భద్రతల పరిరక్షణలో, ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖ చేస్తున్న కృషికి అదనపు బలం అందించేందుకు స్వఛ్ఛంద సేవా భావంతో పనిచేసే, శిక్షణ పొందిన సిబ్బందే హోంగార్డ్స్ అని, హోంగార్డ్స్ కూడా పోలీస్ వ్యవస్థలో భాగమని, వారి సంక్షేమానికి పోలీసు శాఖ కట్టుబడి ఉంది అన్నారు.హోంగార్డ్స్ సిబ్బంది రోజువారీ వేతనాన్ని రూ921 నుండి రూ1000కి పెంచడం, పరేడ్ అలవెన్స్‌ను రూ100 నుండి రూ200కు పెంచడం జరిగింది. అలాగే పోలీసు సిబ్బందితో సమానంగా రెయిన్ కోట్, ఉలెన్ జాకెట్ వంటి అవసరమైన సామాగ్రి అందించడం జరుగుతుంది.




యాక్సిడెంటల్ భీమా ప్రయోజనాలు అందిస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా సాధారణ, అసాధారణ మరణం పొందిన హోంగార్డ్ కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయడం జరుగుతుంది, అలాగే రాజీవ్ ఆరోగ్య శ్రీ మెడికల్ సర్వీసుల కోసం ప్రతిపాదన పరిశీలనలో ఉందని అన్నారు. అర్హత కలిగిన హోంగార్డ్ సిబ్బందికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల మంజూరుపై పరిశీలన కొనసాగుతోందని, త్వరలో కొత్త హోంగార్డ్స్ నియామకాలు చేపట్టడానికి సన్నహకాలు జరుగుతున్నాయని అన్నారు. సిబ్బందిని ఉద్దేశించి



మాట్లాడుతూ.. పోలీస్ కానిస్టేబుళ్లకు ఏమాత్రం తీసిపోకుండా, మీకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించి, ఉన్నతాధికారుల ప్రశంసలు పొందాలని, విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన హోంగార్డ్ సిబ్బందిని రివార్డ్స్ ద్వారా ప్రోత్సహించడం జరుగుతుంది అన్నారు. అనంతరం బెటాలియంలోనిర్వహించినటువంటి స్పోర్ట్స్ లో గెలుపొందిన వారికి మెడల్స్ తో సత్కరించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసాపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కమాండెంట్ ఎ. అంజయ్య , ఆర్ ఐ లు, ఆర్ యస్ ఐ లు ఇతర పోలీసు అధికారులు మరియు హోంగార్డ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# మీరే తేల్చుకోండి! - రెబల్స్‌ను తప్పించలేక నేతల సతమతం



రాష్ట్రవ్యాప్తంగా పల్లెల్లో ఎన్నికల సందడి జోరందుకుంది. బరిలోకి దిగిన అభ్యర్థులు ప్రచార కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. కాగా స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రధాన పార్టీలకు చెందిన నేతలు తమ అభ్యర్థులకు సూచనలిస్తున్నారు. ఒకే పార్టీకి చెందిన మద్దతుదారులు ఇద్దరు ముగ్గురు రంగంలోకి దిగడంతో ఎవరిని వద్దనాలో తెలియక సతమతమవుతున్నారు. ఔనన్నా కాదన్నా పల్లెల్లో మున్ముందు ఎలాంటి ప్రభావం చూపుతుందోనని వెనుకా ముందు ఆలోచిస్తున్నారు. కొందరిని పోటీ నుంచి ఉపసంహరింపజేసేందుకు అధిక మొత్తంలో ముడుపులు సర్పించేందుకు సైతం వెనుకాడని పరిస్థితులు నెలకొంటున్నాయి. వివరాల్లోకి వెళితే,

ఉపసంహరింపజేసేందుకు తాయిలాలు : గత స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో బీఆర్?ఎస్? అధికారంలో ఉండగా అధిక స్థానాల్లో ఆ పార్టీ మద్దతుదారులే విజయం సాధించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పాలన ఉండటంతో ప్రతిష‘ను నిలుపుకునేందుకు ఆ పార్టీ నేతలు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు సత్తా చాటేందుకు బీఆర్?ఎస్ మద్దతుదారులు కృషి చేస్తున్నారు. నిత్యం నేతల ఇళ్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. పార్టీ నాయకుల నుంచి ఎలాంటి సంకేతాలు స్పష్టంగా రాకపోవడంతో ఏంచేయాలో పాలుపోవడం లేదని ఆశావహులు వాపోతున్నారు. మూడో విడతలో ఎన్నికలు జరగుతున్న పరిగి నియోజకవర్గంలో శుక్రవారంతో నామినేషన్?ల స్వీకరణ ప్రక్రియకు తెరపడింది. దీంతో కొందరిని పోటీ నుంచి ఉపసంహరింపజేసేందుకు తాయిలాలు ప్రకటిస్తున్నారు.

చాలా చోట్ల బహుముఖ పోటీ : పల్లె సంగ్రామం కొత్త పుంతలు తొక్కుతోంది. గతంలో కులపెద్ద చెబితే పోటీ నుంచి ఉపసంహరించుకునే పరిస్థితులుండేవి. సర్పంచిగా పోటీ చేసేందుకు యువకులు ఉత్సాహం చూపుతున్నారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్?రెడ్డి ఏకగ్రీవ పంచాయతీలకు ప్రభుత్వ ప్రోత్సాహంతో పాటు ఎమ్మెల్యే నిధుల నుంచి రూ.20 లక్షల నజరానా ప్రకటించారు. ఒక్కో స్థానంలో పార్టీ తరపున ఒకే వ్యక్తి పోటీలో ఉండేలా చేస్తున్న ప్రయత్నాలు ఇంకా కొలిక్కిరావడం లేదు. సదరు వ్యక్తికి నామినేషన్ ఉపసంహరించుకోవాలని ఎవరైనా హితవు పలికితే మీరే ఆ పని ఎందుకు చేయరాదు అని ఎదురు ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

అవకాశాన్ని చేజార్చుకోరాదని : గ్రామాల్లో ఉండే పరిస్థితులను అనుసరించి కలుపుగోలుతనం ఉన్న వ్యక్తిని ఎంపిక చేయాలని, ఈ విషయంలో ఇప్పటికే ఎమ్మెల్యే టి.రామ్మోహన్?రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.మహేశ్? రెడ్డి పార్టీ నేతలకు సూచించారు. పార్టీకన్నా పోటీ చేసే అభ్యర్థి గుణగణాలకే ప్రజలు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారని తెలిపారు. ఈ విషయాన్ని విస్మరించరాదన్నారు. లేకలేక వచ్చిన అవకాశాన్ని చేజార్చుకోవడం ఎందుకనే ఉద్దేశంతో చాలామంది అభ్యర్థులు ఎన్నికల్లో పోటీచేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.తమ పార్టీని గెలిపించుకోవాలని : పార్టీలో నాయకులంతా ఒకే మాటపై నిలబడి ప్రజల్లో మంచి పేరున్న వ్యక్తిని ఎంపిక చేసి ఎన్నిక బరిలోకి దిగితే విజయావకాశాలు అధికంగా ఉంటాయని నాయకులు వివరించినా కొందరు ససేమిరా అంటున్నారు. దీంతో స్థానికి నాయకులే అభ్యర్థులను ఎంపిక చేసి పోటీలో ఉంచి తమ పార్టీని గెలిపించుకోవాలని పంపుతున్నారు. గతంలో సర్పంచులుగా పనిచేసిన వారికి ప్రస్తుత రిజర్వేషన్లు కలిసిరావడంతో వారూ ఎన్నికల బరిలో దిగేందుకు సై అంటున్నారు.

# ఒక్కఛాన్స్ ప్లీజ్! - పంచాయతీ ఎన్నికల్లో యువగళం



రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల సందడి మొదలైంది. సాధారణంగా ఎన్నికల పోరులో పెద్దలు, అనుభవజ్ఞులకే పరిమితమయ్యే సర్పంచి పదవులకు ఈసారి యువతీయువకులు అధిక సంఖ్యలో పోటీపడుతున్నారు. ప్రస్తుతం గతానికి భిన్నంగా యువత పంచాయతీ ఎన్నికలో పోటీకి ఆసక్తి చూపుతున్నారు. రాజకీయాల్లో ఉన్నత పదవులు చేపట్టాడానికి తొలిమెట్టుగా భావిస్తున్నారు. పాత విధానాలను పక్కనపెట్టి గ్రామాభివృద్ధికి కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలనే ఉద్దేశంతో యువతరం బరిలో నిలిచింది.చదువుకున్నవారే రాత మార్చుతారని : సాధారణంగా ఓటు వేయటానికి తప్ప పోటీకి యువత ముందుకొచ్చిన దాఖలాలు చాలా తక్కువ. కానీ ఈసారి గతానికి భిన్నంగా పల్లె పోరుకు యువత ఆసక్తి చూపుతోంది. రాజకీయాల్లో ఉన్నత పదవులు చేపట్టేందుకు స్థానిక ఎన్నికలను తొలిమెట్టుగా భావిస్తోంది.డిగ్రీలు చదివిన విద్యార్థులతో పాటు సామాజిక సేవ కార్యక్రమాల్లో పాలు పంచుకుంటున్న యువత పోటీ చేసేందుకు ముందుకు రావటం రాజకీయ మార్పునకు నాందిగా నిలుస్తోంది. ఎక్కువగా విద్యావంతులను సర్పంచులుగా ఎన్నుకుంటే గ్రామ జిల్లాలో మొదటి విడద ఎన్నికలు 159 గ్రామ పంచాయతీల్లో జరుగుతుండగా అందులో 14 చోట్ల సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగతా 145 స్థానాల్లో 469 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఈ మొత్తం అభ్యర్థుల్లో సుమారు 50 శాతం మంది 35 ఏళ్లలోపు యువతీయువకులే ఉంటారని అంచనా.జిల్లాలో పినపాక మండలంలోని 23 గ్రామపంచాయతీ స్థానాలకు 59 మంది ఉన్నారు. మొత్తం అభ్యర్థుల్లో 32 మంది మహిళలు బరిలో నిలిచారు.అలాగే దుమ్ముగూడెం మండలంలోని 37 గ్రామపంచాయతీ స్థానాల్లో 110 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. వీరిలో 59 (53.63%) మంది 35 ఏళ్లలోపు వయసున్నవారే కావటం విశేషం. మొత్తం స్థానాలకు 56 మంది మహిళలు పోటీ పడుతున్నారు.సమస్యలు పరిష్కారం కావాలంటే : ఇటీవల దాదాపు యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం వెంపర్లాడుతున్నారు. పుష్కలమైన వనరులున్నా స్థానిక యువతకు తోడ్పాటు అందించే వారే తక్కువయ్యారు. చాలా గ్రామాల్లో పలు సమస్యలు పట్టి పీడిస్తున్నాయి. వీటిని తగ్గించేందుకు యువత వివిధ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించాలి. ధైర్యంగా మన ప్రాంతం సమస్యలను ప్రస్తావించి పరిష్కారాన్ని రాబట్టే అవకాశం ఉంటుంది. గ్రామ పంచాయతీ ఎన్నికల పోటీలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థులకు గుర్తులు కేటాయించారు. దీంతో ఎన్నికల ప్రచారం ప్రారంభమైంది. అభ్యర్థులకు కేటాయించిన గుర్తులతో మద్దతుదారులు, నాయకులు, వార్డు సభ్యులతో కలిసి ఇంటింటి ప్రచారం చేస్తున్నారు.ప్రత్యేక ప్రచారం : యువకులం నిలబడుతున్నామని, ఒకసారి అవకాశం కల్పించాలని సర్పంచి స్థానానికి పోటీ చేస్తున్న యువ అభ్యర్థులు విన్నవిస్తున్నారు. గతంలో చాలా మందిని ఎన్నుకున్నారని, ఇపుడు యువతకు ఓటు వేయాలని కోరుతున్నారు. తమ ప్రత్యేకతలు వివరిస్తున్నారు. గ్రామాలు, వార్డుల వారీగా ఎవరికి వారు సమూహాలను ఏర్పాటు చేసుకుని ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. మొదటి, రెండో విడతల నామినేషన్ల ప్రక్రియ పూర్తి కాగా, ప్రస్తుతం 3వ విడత కొనసాగుతోంది.

# దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్ వన్ గా నిలబెడతాం

## - ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి

**నల్గొండ జిల్లా చర్చ ప్రతినిధి.** ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా శనివారం ఆయన నల్గొండ జిల్లా, దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమానికి హాజరై సుమారు 20 కోట్ల రూపాయల వ్యయంతో దేవరకొండ మున్సిపాలిటీలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అంతేకాక మెప్మా మహిళా సంఘాలకు 11 కోట్ల 33 లక్షల 46వేల రూపాయల బ్యాంకు లింకేజీ చెక్కులను అందజేశారు. ఈ సందరరేగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో, గంజాయిని అరికట్టడంలో, విద్య, వైద్యం, తదితర రంగాలలో తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే దేశంలోనే మొదటి స్థానంలో ఉందని అన్నారు. డిసెంబర్ 8, 9 తేదీలలో మహేశ్వరంలో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ సమ్మిట్ లో తెలంగాణ అభివృద్ధి ,సంక్షేమాలను ప్రపంచానికి కళ్ళకు కట్టినట్లు చూపించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, దేవరకొండ నియోజకవర్గానికి నర్సింగ్ కళాశాలను ఇస్తామని, ఇందుకుగాను వెంటనే అంచనాల రూపొందించి పంపించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. దేవరకొండ నియోజకవర్గం లో తండాల నుండి మండలాలకు, మండలాల నుండి జిల్లా కేంద్రానికి, జిల్లా కేంద్రం నుండి హైదరాబాద్ కు రహదారులు నిర్మించేందుకు అలాగే ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు జిల్లా ఇన్చార్జి మంత్రి ,అలాగే రోడ్లు ,భవనాలు, పంచాయతీరాజ్ శాఖ మంత్రులను దేవరకొండ కు పంపించి దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ కోరిన విధంగా దేవరకొండ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించేలా పంపిస్తామని తెలిపారు. గిరిజనులు అత్యధికంగా ఉండే దేవరకొండ, అచ్చంపేట ప్రాంతాలలో మద్దిమడుగును పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని మద్దిమడుగులో ఏర్పాటు చేసుకుందామని అన్నారు. దేవరకొండ లోని వెంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి గతంలో నిధులు ఇవ్వడం జరిగిందని, అసంపూర్తిగా నిలిచిపోయిన దేవాలయ పనులను పూర్తి చేసినందుకు రానున్న ఆర్థిక సంవత్సరంలో నిధులు కేటాయించి పూర్తి చేస్తామన్నారు .దేవరకొండ జూనియర్ కళాశాల అభివృద్ధికి 6 కోట్ల నిధులు ఇస్తామన్నారు. నియోజకవర్గ పరిధిలోని పెండ్లిపాకల తో పాటు, అన్ని లిఫ్ట్ ఇరిగేషన్లు ఈ అసెంబ్లీ హాయంలోనే పూర్తి చేస్తామని, అలాగే ఎస్ఎల్ బి సీని, డిండిని పూర్తి చేస్తామని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో రెండేళ్లలో 61 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని ,24 గంటలు ఉచిత విద్యుత్తు ఇస్తున్నామని, 25 లక్షల ముప్పై ఐదువేల రైతు కుటుంబాలకు 25614 కోట్ల రైతు రుణమాఫీ చేశామని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, రాష్ట్రవ్యాప్తంగా 22,500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తున్నామని, ఐటిడిఏ, చెంచులు ఎక్కువగా ఉండే ప్రాంతాలలో అదనంగా 25 వేల ఇండ్లు ఇవ్వడానికి ప్రత్యేకంగా జీవో తీసుకువచ్చామన్నారు. గతంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న 2004- 2014 వరకు లంబాడి తండాలు, ఆదివాసిగూడలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత తమదేనని అన్నారు. రాష్ట్రంలో మూడు కోట్ల 10 లక్షల మంది సన్న బియ్యం తింటున్నారని, దేశంలో ఏ రాష్ట్రంలోనూ సన్న బియ్యం ఇవ్వటం లేదని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇవ్వడం వల్ల రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు బాగుపడుతున్నాయని ఆయన చెప్పారు. అవసరమైన, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకు వెళ్లడం జరుగుతున్నదని, దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామన్నారు . రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ 2 ఏళ్లలో దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి ,సంక్షేమం కార్యక్రమాలు తెలంగాణలో జరుగుతున్నాయని అన్నారు. నల్గొండ జిల్లాలోని రెండు లక్షల 50000 మందికి సన్న బియ్యం ఇస్తున్నామని, జిల్లాలో లక్ష రేషన్ కార్డులు ఇచ్చామని, ధాన్యం కొనుగోలులో భాగంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో మూడు లక్షల 77 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నామని తెలిపారు. రానున్న మూడేళ్లలో ఎస్ఎల్బీ సీ టన్నెల్ను తప్పనిసరిగా పూర్తి చేస్తామని, డిండి ప్రాజెక్టుకు 1800 కోట్లు మంజూరు చేసి పనులు మొదలు పెట్టామని, అలాగే దేవరకొండ నియోజకవర్గం లో పెండ్లిపాకల, ఇతర లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేసి పూర్తి చేస్తామని తెలిపారు.రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కొడంగల్ లాగానే దేవరకొండను రెండవ కోడంగల్ గా చూసుకోవాలని కోరారు. దేవరకొండ నియోజక వర్గానికి రహదారులు మంజూరు చేయాలని కోరారు.ఇటీవలే 254 కోట్లతో హ్యాం రోడ్లు మంజూరు కాగా, రాష్ట్రవ్యాప్తంగా 11 వేల కోట్లతో రోడ్లకు టెండర్లు పిలిచామని, రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతంగా ఉన్న దేవరకొండ, అచ్చంపేట అభివృద్ధికి ప్రత్యేక దృష్టి నిలపాలని, దేవరకొండ ఏరియా ఆసుపత్రిని వంద పడకల నుంచి 200 పడకులకు స్థాయి పెంచాలని కోరారు. దేవరకద్ర శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ దేవరకొండ ఏరియా ఆసుపత్రిని వంద పడకల నుండి 200 పడకలకు పెంచాలని, దేవరకొండకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని మంజూరు చేయాలని, పెండ్లి పాకలతో పాటు ,ఇతర పెండింగ్ లిఫ్ట్ ఇరిగేషన్లు అన్ని పూర్తి చేయాలని, దేవరకద్ర జూనియర్ కళాశాలకు నూతన బిల్డింగ్ మంజూరు చేయాలని, నియోజకవర్గంలో 30 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయి పెంచడంతోపాటు, అవసరమైన చోట నూతన ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను మంజూరు చేయాలని ,మైదాన ప్రాంతంలో ఐటిఐ మంజూరు చేయాలని, దేవరకొండలోని వెంకటేశ్వర స్వామి దేవాలయానికి ఇదివరకే 11 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, అది మధ్యలోనే ఆగిపోయిందని , ఎస్డిఎఫ్ నిధులనుండి నిధులు మంజూరు చేసి దేవాలయం పూర్తిచేయాలని, మైనార్టీ ఉర్దూ మీడియం పాఠశాల మంజూరు చేయాలని, నియోజకవర్గంలోని తాండ నుండి మండలాలకు, మండలం నుండి జిల్లా కేంద్రానికి రోడ్లు మంజూరు చేయాలని ,ఇందుకు రోడ్లకు నిధులు మంజూరు చేయాలని, కొత్తగా మంజూరైన మూడు మండలాలలో తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు భవనాలు ఇవ్వాలని, విద్యాపారంగా దేవరకొండను అభివృద్ధి చేయాలని ,మిషన్ భగీరథ తాగునీరు దేవరకొండకు రావడం లేదని, ప్రత్యేకంగా మిషన్ భగీరథ ద్వారా డిండి , చందంపేట మండలాలలో తాగునీటిని సరఫరా చేయాలని కోరారు . రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జైవీర్ రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష?, దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, పలువురు కార్పొరేషన్ల చైర్మన్లు, తదితరులు ఉన్నారు. దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ రాష్ట్ర ముఖ్యమంత్రిని పూర?కుంభం మొమెంటుతో శాలువాతో సత్కరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దేవరకొండ మున్సిపాలిటీలో 13 కోట్ల రూపాయల వ్యయంతో వివిధ వార్డులలో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మున్సిపాలిటీలోని 7 ,9 ,10 వార్డులలో రెండున్నర కోట్ల రూపాయలతో మిగిలిపోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన .1 వ వార్డు నుండి 20 వ వార్డులకు వరకు 50 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి డ్రైన్లకు, రెండు కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ట్రాక్ తో సహా స్టేడియం అభివృద్ధి పనులకు,మరో రెండు కోట్ల రూపాయల వ్యయంతో 19వ వార్డులో ఉన్న బిఎన్ ఆర్ పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా రాష్ట్ర ముఖ్యమంత్రి 11 కోట్ల 33 లక్షల 46 వేల రూపాయల విలువ గల బ్యాంకు లింకేజీ చెక్కులను మహిళ సంఘాలకు అందజేశారు.

# సత్తుపల్లి పట్టణంలో ఘనంగా డా. బి.ఆర్.అంబేద్కర్ వర్థంతి

## - పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా దంపతులు

**చర్చ, సత్తుపల్లి:** సత్తుపల్లిశ పట్టణంలో బస్ డిపో ఎదురుగా ఉన్న డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి , కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్..ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగిన ప్రముఖులలో ముఖ్యుడు మన అంబేద్కర్ అని,భారతదేశంలో ఉన్న అన్ని రకాల వ్యవస్థలకు రూపకల్పన చేసి మన దేశాన్ని ప్రపంచానికి తెలిసేలా చేసినమహోన్నతవ్యక్తిఅని,రాజ్యాంగ రూప శిల్పి,ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త.అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారు.స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, భారతరత్న, ఎవరి కుల వృత్తిని వారు అనుసరించడం వల్ల ఎటువంటి పోటీ లేని ఆర్థిక వ్యవస్థ భారత సమాజంలో ఉన్నదని దానిని ఆయన సమర్థించారు అని, అంబేద్కర్ ఏం ఒక్క కులానికో మతానికో



చెందిన వారు కాదు అని ఆయన అందరి వాడు అని అన్నారు..ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, గ్రామ




కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ఎస్యుఐ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం దళిత బహుజన సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా 169 వ బాబాసాహెబ్ భారతరత్న అంబేద్కర్ వర్ధంతి!

**- భారతరత్న అంబేద్కర్ మన దేశానికే గర్వకారణమైన మహనీయుడు! వారి ఆశయాల సాధనకై అందరూ కృషి చేయాలి!!**

**- కొత్తగూడెం శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ కూనంనేని సాంబశివరావు!**






**చర్చ, కొత్తగూడెం**

విభిన్న మతాలు విభిన్న జాతులు, విభిన్న కులాలు విభిన్న సాంప్రదాయాలు విభిన్న సంస్కృతులు కలగలిసిన భారతదేశంలో తన అపరిమిత మేదస్సుతో భారత రాజ్యాంగాన్ని రచన చేసి, ఆ రాజ్యాంగంలో బడుగు బలహీన వర్గాలు , దళితులు గిరిజనులు, వెనుకబడిన తరగతులు,మైనారిటీలు , మహిళలు మరియు అగ్రవరా?లలోని పేద వర్గాలకు కూడా సమ ప్రాధాన్యాన్ని కలిగించి, రిజర్వేషన్ల ద్వారా వారి జీవితాలను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి, సామాజిక న్యాయం సమసమాజ స్థాపన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగధనుడు, భారతదేశం గర్వించదగిన మహనీయుడు భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కొత్తగూడెం శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ కూనంనేని సాంబశివరావు ఉదాటించారు. 06 12 2025 నాడు భారతరత్న అంబేద్కర్ 169 వ వర్ధంతి సందరరేగా స్థానిక అంబేద్కర్ సెంటర్ (హెడ్ పోస్ట్ ఆఫీస్) వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం మరియు దళిత బహుజన సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేసిన వేడుకలలో శ్రీ కూనం నేని ముఖ్యఅతిథిగా పాల్గొని, దళిత ప్రముఖ నాయకులందరితోపాటు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించి, తమ సందేశాన్ని అందించారు. అనంతరం దళిత సంఘాల ప్రముఖ నాయకులు ఆచార్య డాక్టర్ శివకుమార్ కూసపాటి శ్రీనివాస్ తాంద్ర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఈ సమాజానికి అంబేద్కర్ ఇజం ఒక్కటే మార్గదర్శకమని బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, అవి అమలు జరిగేటట్టుగా ప్రభుత్వాన్ని ముందుకు నడిపించాలనిపిలుపునిచ్చారు. ఈ సమావేశానికి దళిత బహుజన నాయకుడు తాంద్ర వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారుఘనంగా జరిగిన ఈ వేడుకలలో శాసనసభ్యులు శ్రీ కూనంనేని , ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ , కూసపాటి శ్రీనివాస్ , తాంద్ర వెంకటేశ్వర్లు , పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్లు శ్రీ కరుణాకర్ శ్రీ చెన్నూరి శ్రీనివాస్ ,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి గడ్డిపల్లి కవిత, భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి తోట దేవి ప్రసన్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షులు చీకటి కార్తీక్, కుంజా కవిత లతోపాటు, దళిత సంఘాల ప్రముఖ నాయకులు జె బి శౌరి, ఎర్రా కామేష్ సింగరేణి రిటైర్డ్ జిఎం అందెల ఆనందరావు ,మంద హనుమంతు, బొమ్మెర శ్రీనివాస్ చింతలచెరువు గిరీశం, మల్లెల రామనాథం, గుండా రమేష్ మారపాక రమేష్ కోట శివశంకర్ , బొంకూరి పరమేష్ కోదాడ శ్రీనివాస్ , విశారదన్ అనుచరుడు సంజీవ్ అల్లిశంకర్ పి సురేందర్ తమ్మల్ల రవి జోసెఫ్, దంసలపూడి భాస్కర్, చదలవాడ సూరి ,అంకినీడు ప్రసాద్, మద్దెల సుధీర్ , కేదాసి పీటర్ బాబు ,అశ్వ,దళిత మహిళా సంఘాల నాయకురాళ్ళు బడికల పుష్పలత, జోగు రమాదేవి, కుంచె లావణ్య స్వర?లత, మాట్ల గాయత్రి , మందా చంద్రకళ, నరసింహ రాజేశ్వరరావు సుధాకర్ పాల్గొన్నారు.

# బిల్లు.. గుండె ఝల్లు..!?

## లక్షల బిల్లు చూసి షాక్ అయిన వినియోగదారుడు

**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** ప్రతినెల వేలల్లో వచ్చే కరెంటు బిల్లు ఒక్కసారిగా లక్షల్లో రావడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని అరుణ్ ఐస్‌క్రీమ్ షాపు నిర్వాహకుడు అశోక్ తీవ్ర ఆందోళనకు గురయ్యాడు. శనివారం రాత్రి అందుకున్న తాజా బిల్లు రూ. 12,35,191/-గా ఉండటాన్ని చూసి ఒక్కసారిగా అవాక్కయ్యాడు.
గత నెలలో రూ. 40,063/-, అక్టోబర్‌లో రూ. 37,192/-గా ఉన్న బిల్లు ఈ నెలలో అకస్మాత్తుగా లక్షల రూపాయలకు చేరడం







గమనార్హం. "వెయ్యో, పది వేల రూపాయలు ఎక్కువగా వస్తే ఏదో అనుకోవచ్చు. ఇలా లక్షల్లో బిల్లు రావడం ఏమిటి?" అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



సిబ్బంది నిర్లక్ష్యం లేదా మీటర్/రీడింగ్‌లో సాంకేతిక లోపం వల్లే బిల్లు పెరిగి ఉండొచ్చని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసేందుకు అశోక్ సిద్ధమయ్యారు. "అంత మొత్తం చెల్లించాల్సి వస్తే వ్యాపారం మూసుకోవాల్సిన పరిస్థితి" అని వాపోయారు. అధికారులు స్పందించి మరోసారి బిల్లును పరిశీలించి సరిదిద్దాలని స్థానికులు కూడా కోరుతున్నారు. ఈ ఘటనపై విద్యుత్ శాఖ ఎలా స్పందిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.


# కొనసాగుతున్న ఇండిగో సంక్షోభ శంషాబాద్‌లో 69 విమానాలు రద్దు



**హైదరాబాద్:** దేశీయ విమానయాన సంస్థ ఇండిగోలో సంక్షోభం కొనసాగుతున్నది. వరుసగా ఐదో రోజూ పెద్ద సంఖ్యలో విమాన సర్వీసులు రద్దయ్యాయి. శంషాబాద్‌కు రావాల్సిన 26 విమానాలు, ఇక్కడి నుంచి వెళ్లాల్సిన 43 విమానాలు క్యాన్సల్ అయ్యాయి. విమానాలు ఎప్పుడు నడుస్తాయో సరైన సమాచారం లేక ప్రయాణికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఇక విశాఖపట్నం విమానాశ్రయం నుంచి వెళ్లాల్సిన 9 విమానాలు రద్దయ్యాయి. ఇందులో చెన్నై, బెంగళూరు, అహ్మదాబాద్, హైదరాబాద్‌కు వెళ్లాల్సిన ఉన్నాయి. కాగా, సాధారణ పరిస్థితులు నెలకొనేందుకు మరో 5 నుంచి 10 రోజులు పట్టే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. దేశవ్యాప్తంగా శనివారం 400కు పైగా ఇండిగో విమాన సర్వీసులు క్యాన్సల్ అయినట్లు సంస్థ వెల్లడించింది. ముంబైలో 109, ఢిల్లీలో 106, బెంగళూరులో 120, పుణెలో 42, చెన్నైలో 29, లక్నోలో 7, తిరువనంతపురంలో 6, అహ్మదాబాద్‌లో 19 చొప్పున విమానాలు రద్దయ్యాయి.


# గాంధీ, నెహ్రూలపై బీజేపీ విష ప్రచారం జగ్గారెడ్డి ఫైర్

**హైదరాబాద్, డిసెంబరు6 :** మహాత్మాగాంధీ, జవాహర్ లాల్ నెహ్రూ టార్గెట్‌గా బీజేపీ నేతలు విష ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ, నెహ్రూలపై విష ప్రచారం చేయాలని మొదటి నుంచి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. గాంధీపై బీజేపీ నాయకులు విష ప్రచారం చేస్తుంటే బీజేపీ నేతలపై ప్రజలు తిరగబడుతున్నారని.. దీంతో గాంధీనీ పక్కకు పెట్టి ఇప్పుడు నెహ్రూపై విష ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. జనాల్లోకి బ్యాంక్ సేవలను ఇందిరా గాంధీ తీసుకు వచ్చారని ప్రస్తావించారు. చరిత్రను రూపుమాపాలని బీజేపీ నాయకులు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.(శనివారం)గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు జగ్గారెడ్డి. శాంతియుత పోరాటం చేశారు. 'గాంధీ కుటుంబం ఎప్పుడు కుట్ర రాజకీయాలు చేయలేదు. దేశానికి స్వతంత్ర తేవడం కోసమే గాంధీ కుటుంబం పని చేసింది. దేశ ప్రజలు స్వేచ్ఛగా ఉండాలని గాంధీ కుటుంబం శాంతి యుత పోరాటం చేసి స్వతంత్రం తెచ్చారు. స్వతంత్రం తీసుకు వచ్చింది గాంధీనే.. ఇది చరిత్ర ఎవరూ మార్చలేరు. అప్పుడు బీజేపీ లేదు కదా అందుకే గాంధీ కుటుంబం మీద




విమర్శలు చేస్తున్నారు. నెహ్రు ప్రధాని కావాలని స్వతంత్ర పోరాటం చేయలేదు. నెహ్రు ప్రధానిగా ఉండాలని జనాలు కోరుకున్నారు. నెహ్రూ ప్రధాని అయిన తర్వాత ప్రణాళిక బద్ధంగా ఆర్థిక పురోగతికి ప్రాధాన్యం ఇచ్చారు' అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ కుటుంబంపై చెడు ప్రచారం. 'లౌకిక వాదాన్ని నెహ్రు విశ్వసించేవారు. నెహ్రూ త్యాగాలను మరిపించడానికి వారిపై బీజేపీ నేతలు చేడు ప్రచారం చేస్తున్నారు. రాహుల్ గాంధీ కుటుంబంపై కావాలని బీజేపీ నేతలు చెడు ప్రచారం చేస్తున్నారు. స్వతంత్రం వచ్చిన తర్వాత ప్రధానిగా నెహ్రూ దేశంలో ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చారు. అప్పుడు ప్రజలు ఏక తీర్మానంతో నెహ్రూను ప్రధానిగా ఉండాలని చెప్పారు. ఇప్పుడు రెండు పర్యాయాలు ఓటింగ్ మిషన్‌లు తమంతట తాము ఓటు వేసుకున్నాయని... అందుకే బీజేపీ అధికారంలోకి వస్తోంది. స్వాతంత్ర్యం వచ్చిన రోజుల్లో దేశంలో నెహ్రు హయాంలో ఆకలి చావులు లేకుండా చేశారు. తాగు, సాగు నీరు ప్రజలకు అందించడం కోసం దేశవ్యాప్తంగా ఎన్నో ప్రాజెక్టులను నెహ్రు నిర్మించారు' అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు



**తొగుట, డిసెంబర్ 06 :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని తొగుట సీఐ షేక్ లతీఫ్ అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా తొగుట మండలంలోని వెంకట్రావు పేట, లింగంపేట పెద్ద మా మాసాన్ పల్లి, కాన్గల్‌తోపాటు పలు గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ షేక్ లతీఫ్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో ప్రజలకు పూర్తి భరోసా కల్పించడానికే గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రజలు నిర్భయంగా పోలింగ్‌లో పాల్గొనాలని తెలిపారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాల న్నారు. ఎలాంటి ప్రలోభాలు, బెదిరింపులకు పాల్పడరాదని ప్రజలను హెచ్చరించడమైనది. ఎవరైన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏదైనా ర్యాలీ లేదా బహిరంగ సభ నిర్వహించాలంటే తప్పనిసరిగా సంబంధిత మండల తహసీల్దార్, పోలీస్ వారి నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. ముందస్తు అనుమతి లేకుండా ఎవరైనా ర్యాలీలు లేదా సమావేశాలు నిర్వహించినట్లయితే అట్టి వారిపై ఎన్నికల నిబంధనల ప్రకారం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతా యన్నారు. పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని చర్యలు తీసుకుంటు న్నాం అన్నారు. ఎలాంటి ఫిర్యాదులు, అనుమానాలు ఉన్నా తక్షణమే నంబర్ 8712667343కు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. అల్లర్లు సృష్టించాలని చూసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ రవి కాంతారావు, ఏఎస్ఐ రాంరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ మధుసూదన్ రెడ్డి, కానిస్టేబుల్ సంతోష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇండిగో సంక్షోభంపై స్పందించిన కేటీఆర్

**హైదరాబాద్ :** దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. గత ఐదు రోజుల నుంచి ఎయిర్‌పోర్టులు అన్ని రైల్వే స్టేషన్లు, బస్టాండ్ల కంటే అధ్వాన్నంగా మారిపోయాయని విమర్శించారు. కొంత మంది చేతుల్లోనే శక్తి కేంద్రీకృతమైతే జరిగే దుష్పరిణామాలకు ఇది గొప్ప ఉదాహరణ అని పేర్కొన్నారు. ఇండిగో విమానాలను ఆపేయడంతో ఎయిర్‌పోర్టుల్లో వేలాది మంది తన్నుకునే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా ఇండిగో ఎందుకు బంద్ పెట్టిందో కారణాన్ని ఆయన వివరించారు. శ్రమ దోపిడీ చేయవద్దని.. పైలట్లు వారానికి ఇంత సమయం మాత్రమే విమానాలు నడపాలని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఏడాది కింద ఒక రూల్ తీసుకొచ్చిందని తెలిపారు. కానీ దేశంలోని విమానయాన శాఖ మొత్తం ఇండిగో, ఎయిరిండియా చేతుల్లోనే ఉందని.. దీంతో ఏడాది కింద కేంద్ర ప్రభుత్వం రూల్ తీసుకొచ్చినప్పటికీ వాళ్లు మారలేదని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయం కూడా ఏర్పాటు చేసుకోలేదని చెప్పారు. దీనివల్ల



ఒక్కరోజే ఇండిగో సంస్థ వెయ్యి విమానాలు రద్దు చేయాల్సి వచ్చిందన్నారు. ఆ దెబ్బతో ఎయిర్‌పోర్టులు అన్ని అధ్వాన్నంగా తయారయ్యాయని చెప్పారు. ఎయిర్‌పోర్టులు బస్టాండ్లలా మారిపోయాయని విమర్శించారు. విమానయాన శాఖ మొత్తం ఇద్దరి చేతుల్లోనే ఉండటంతో కేంద్ర ప్రభుత్వమే తగ్గాల్సి వచ్చిందని కేటీఆర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం రూల్ తీసుకొచ్చినప్పటికీ.. ఇండిగో సంస్థ తన నిర్ణయాన్ని మార్చుకోలేదని తెలిపారు. తప్పు చేశానని ఒప్పుకోలేదని.. అయినప్పటికీ వారికి ఫైన్ వేసే దమ్ము లేదని అన్నారు. చివరకు కేంద్ర ప్రభుత్వమే తగ్గి గతంలో ఇచ్చిన రూల్‌ను వెనక్కి తీసుకుందని.. విమానయాన కంపెనీలకు కొంత సమయం ఇచ్చిందని పేర్కొన్నారు. కొంతమంది చేతుల్లోనే శక్తి ఉంటే జరిగే దుష్పరిణామాలకు ఇదొక గొప్ప ఉదాహరణ అని తెలిపారు. పోర్టులు, సీపోర్టులు ఇలా అన్ని ఒకరి చేతిలోనే ఉంటే.. ఒకరు మునిగినప్పుడు అందరూ మునగాల్సి వస్తుందని చెప్పారు.

# కోదాడ కోర్టులో వసతుల కల్పనకు చర్యలు

**కోదాడ, డిసెంబర్ 06 :** కోదాడ కోర్టులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మిశారద తెలిపారు. శనివారం మొదటి అదనపు జిల్లా జడ్జి ఎం.రాధాకృష? చౌహాన్‌తో కలిసి కోదాడ కోర్టు భవన నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. అదేవిధంగా ప్రస్తుత కోర్టు హాల్స్, నూతన కోర్టు నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కోదాడ కోర్టులో కనీస సౌకర్యాలు లేకుండా న్యాయమూర్తులు, న్యాయవాదులు, కక్షిదారుల కోసం పని చేస్తున్నట్లు తెలిపారు. ఇరుకైన గదుల్లో కోర్టుల నిర్వహణ చాలా ఇబ్బందులతో కూడుకుని ఉందన్నారు. అందుకోసం నూతన భవన నిర్మాణ పనులు వేగవంతం చేసి, తక్కువ సమయంలో బిల్డింగ్‌ను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అప్పటివరకు చిన్నచిన్న రిపేర్లు చేయించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. భవన నిర్మాణం కోసం జిల్లా కోర్టు వైపు నుండి ఒక కమిటీ వేసి పనుల పర్యవేక్షణ చూస్తామన్నారు. పి.పి లకు ఒక రూమ్, కక్షిదారులు నిలబడేందుకు, నీడ కోసం ఒక షెడ్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. కోదాడకు జిల్లా అదనపు న్యాయస్థానం ఇవ్వాలని, మోతె మండలంను కోదాడ కోర్టుల పరిధిలో కలపాలని, నాలుగు కోర్టులకు సరిపడా స్టాఫ్‌ను కేటాయించాలని బార్ అసోసియేషన్ చేసిన విజ్ఞప్తిని పరిశీలిస్తామని ఆమె హామీ ఇచ్చారు.




# తెలంగాణలో కొత్త రైల్వే స్టేషన్

**సిద్దిపేట :** తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొమురవెల్లి మల్లికార్జున స్వామి భక్తులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్తను అందించింది. మనోహరాబాద్- కొత్తపల్లి నూతన బ్రాడ్ గేజ్ లైన్ పూర్తయితే.. కొమురవెల్లి మల్లన్న సన్నిధికి త్వరలో రైలు సేవలు అందుబాటులోకి వస్తాయని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ తెలిపారు. ఈ కొత్త రైలు మార్గం ముఖ్యంగా తెలంగాణలోని ఉత్తర జిల్లాలకు, మలన్న భక్తులకు రవాణా సౌకర్యాన్ని కల్పిస్తాయని చెప్పారు. సికింద్రాబాద్- సిద్దిపేట సెక్షన్‌ను జీఎం సంజయ్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా.. మనోహరాబాద్-కొత్తపల్లి మార్గంలో నిర్మిస్తున్న కొమురవెల్లి నూతన రైల్వే స్టేషన్ భవనం పనులను ఆయన సమీక్షించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించే లక్ష్యంతో ఈ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రాజెక్టును నిర్ణీత లక్ష్యంలోగా పూర్తి చేయడానికి ముఖ్యంగా కొమురవెల్లి స్టేషన్ నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని ఆయన అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. కొమురవెల్లి దేవస్థానానికి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా



లక్షలాది మంది భక్తులు తరలివస్తుంటారు. ప్రస్తుతం రోడ్డు మార్గం ద్వారా మాత్రమే ప్రయాణించాల్సిన పరిస్థితి ఉంది. రైలు సేవలు అందుబాటులోకి వస్తే సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు తక్కువ ఖర్చుతో, సురక్షితంగా, సులభంగా కొమురవెల్లి చేరుకోవచ్చు. హైదరాబాద్ నుంచి ఈ ప్రాంతానికి రోడ్డు మార్గంలో పట్టే సమయం గణనీయంగా తగ్గుతుంది. రైల్వే స్టేషన్ ఏర్పాటుతో కొమురవెల్లి చుట్టుపక్కల ప్రాంతాల్లో పర్యాటక రంగం, స్థానిక వ్యాపారాలు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని రైల్వే అధికారులు వల్లడించారు. ఇక ఈ సందర్భంగా ట్రాక్‌లు, వంతెనలు, సిగ్నలింగ్ వ్యవస్థల భద్రతా అంశాల ను క్షుణ్ణంగా జీఎం సంజయ్ సమీక్షించారు. సిద్దిపేట రైల్వే స్టేషన్‌ను పరిశీలించి ప్రయాణికుల సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు. స్టేషన్ మాస్టర్ కార్యాలయం, సర్క్యులేటింగ్ ప్రాంతం, రిలే గది వంటి కీలక విభాగాలను పరిశీలించారు. అంతేకాకుండా, సిద్దిపేట- సిరిసిల్ల మధ్య జరుగుతున్న కొత్త రైల్వే లైన్ పనులను కూడా ఆయన పరిశీలించారు. ఈ విస్తృత తనిఖీలో జోన్, డివిజన్‌కు చెందిన సీనియర్ రైల్వే అధికారులు కూడా ఆయనతో పాటు పాల్గొన్నారు, పనుల నాణ్యత, భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని జీఎం వారికి దిశానిర్దేశం చేశారు. ఈ కొత్త రైలు మార్గాలు తెలంగాణలోని అంతర్గత ప్రాంతాల కనెక్టివిటీని బలోపేతం చేసి, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడతాయన్నారు.

# ఆ జిల్లాకు వరాల జల్లు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు

**నల్గొండ జిల్లా :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ.. స్వయం సహాయక మహిళా సంఘాలకు భారీ ఆర్థిక చేయూతను అందించింది. నల్గొండ జిల్లా దేవరకొండలో జరిగిన 'ప్రజా పాలన %--% ప్రజా విజయోత్సవాలు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.11.33 కోట్ల విలువైన బ్యాంకు లింకేజీ చెక్కులను మహిళా సంఘాలకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టి.. ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దే సరికొత్త మాడల్‌ను త్వరలో ప్రకటించబ ోతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెలలో జరగబోయే 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' గురించి వివరించారు. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సదస్సుకు వంద దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమ్మిట్‌లో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును.. అలాగే భవిష్యత్తులో తెలంగాణను



అభివృద్ధి పథాన నడిపించే వ్యూహాలను ప్రకటించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం వరి ఉత్పత్తి, శాంతిభద్రతల పరిరక్షణ, మాదక ద్రవ్యాల నియంత్రణ, విద్య, వైద్య రంగాల్లో నంబర్ 1 గా ఉన్న తెలంగాణను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. పేదవారి ఆకలిని తీర్చినప్పుడే సంక్షేమ పథకాలకు సార్థకత ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. తెలంగాణలో నిరుపేదలకు అందిస్తున్న సన్నబియ్యం పంపిణీ విషయంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ ఈ స్థాయిలో సన్నబియ్యం ఇవ్వడం లేదని తెలిపారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని.. గిరిజన ప్రాంతాల్లో అదనంగా 25 వేల ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు. దేవరకొండకు నర్సింగ్ కాలేజీని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పదేళ్ల పాటు పడావు పడిన ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతామని భరోసా ఇచ్చారు.

# బీఆర్ఎస్‌లో చేరిన కమ్మారెడ్డిపల్లి కాంగ్రెస్ నాయకులు

**నాగర్ కర్నూల్ :** జిల్లాలోని తెల్కపల్లి మండలం కమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు) సర్పంచ్ అభ్యర్థి చీర్ల సుధాకర్ తిరుపతమ్మ , శ్రీను,శివ, శ్రీశైలం, రాములు, ఉదయ్, నవీన్, శ్రీశైలం తదితరులు బీఆర్ఎస్ ( ) లో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్‌కు స్వఛ్ఛందంగా రాజీనామా చేశామని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి జరుగలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యమని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో పదేండ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ పల్లెల అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేశారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సాక్షి యాజమాన్యంపై కేసు నమోదు




**కర్నూలు జిల్లా, డిసెంబర్ 06:** నగరంలోని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో సాక్షి ఎడిటర్, యాజమాన్యంపై కేసు నమోదైంది. జిల్లా పరిధిలోని ఏ, బీ, సీ క్యాంపుల్లో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు చేయడం మంత్రి టీజీ భరత్ నిర్ణయమా? లేక ప్రభుత్వ నిర్ణయమా? అంటూ నవంబర్ 8న సాక్షి దినపత్రికలో కథనం ప్రచురితమవడంపై ఫిర్యాదు చేశారు.సాక్షి దినపత్రికలో పేర్కొన్న ఈ వ్యాఖ్యలు.. మంత్రి టీజీ భరత్ పరువుకు భంగం కలిగించేలా ఉండటం సహా ప్రజలు, ఉద్యోగులను రెచ్చగొట్టేలా ఉన్నాయని గణేశ్ సింగ్ అనే న్యాయవాది రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై పత్రికా యాజమాన్యంతో పాటు సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అందులో కోరారు. ఈ విషయమై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్టు సీఐ నాగరాజు యాదవ్ తెలిపారు.

# సమయస్ఫూర్తితో తల్లికి పునర్జన్మను ఇచ్చిన బాలుడు



**పశ్చిమ గోదావరి జిల్లా :** ఐదో తరగతి బాలుడు తన తల్లికి పునర్జన్మను ప్రసాదించాడు. కరెంటు షాక్‌తో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న తల్లిని సమయస్ఫూర్తితో కాపాడాడు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం జొన్నలగరువు గ్రామానికి చెందిన నక్క దీక్షిత్ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్నాడు. దీక్షిత్ తల్లి నక్క శ్యామల ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్లి రెండు రోజుల క్రితం స్వగ్రామానికి వచ్చింది. శుక్రవారం ఉదయం ఇంట్లో మోటర్ వేసి వాకిలి శుభ్రం చేసింది. అనంతరం తడి చేతులతోనే మోటర్‌ను ఆపేందుకు వెళ్లగా కరెంట్‌షాక్‌కు గురైంది. అదే సమయంలో స్కూల్‌లో మెగా పేరెంట్స్ మీటింగ్‌కు వస్తానన్న తల్లి ఇంకా రాకపోవడంతో ఆమెను తీసుకెళ్లేందుకు దీక్షిత్ ఇంటికి వచ్చాడు. అప్పటికే కరెంట్ షాక్‌తో శ్యామల కొట్టుమిట్టాడుతూ కనిపించింది. అయితే అది చూసి భయపడిపోయి దీక్షిత్ అందర్నీ పిలిచే ప్రయత్నం చేయలేదు. ఇరుగుపొరుగు వారు వచ్చి కాపాడేంత సమయం లేదని గ్రహించి, సమయస్ఫూర్తితో వ్యవహరించాడు. వెంటనే మోటర్ స్విచ్‌ను చాకచక్యంగా ఆపేశాడు. అనంతరం తల్లికి తగిలిన కరెంటు వైర్‌ను తొలగించాడు.ఆ తర్వాత చుట్టుపక్కల వాళ్లకు విషయం చెప్పడంతో వారు వచ్చి శ్యామలకు సపర్యలు చేశారు. అనంతరం ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం తల్లితో కలిసి స్కూల్‌లో పేరెంట్స్ మీటింగ్‌కు దీక్షిత్ హాజరయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు, ఉపాధ్యాయులు దీక్షిత్ సమయస్ఫూర్తిని మెచ్చుకున్నారు. దీక్షిత్ చాకచక్యంగా వ్యవహరించి తల్లికి పునర్జన్మ ఇచ్చాడని ప్రశంసించారు.

# తిరుమల బర్డ్ ట్రస్ట్ కు రూ.10 లక్షల విరాళం



**తిరుమల:** ఆపద మొక్కులవాడు వేంకటేశ్వరస్వామికి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. హైదరాబాద్ కు చెందిన ఏబీఆర్ కేఫ్ అండ్ బేకర్స్ సంస్థ ప్రతినిధులు బాబురావు అనుముల, శశాంక్ అనుముల అనే ఇద్దరు భక్తులు శనివారం తిరుమల ( ) బర్డ్ ట్రస్ట్ ( ) కు రూ.10 లక్షల విరాళం అందించారు. ఈ మేరకు దాతలు హైదరాబాద్ లోని టీటీడీ చైర్మన్ కార్యాలయంలో చైర్మన్ బీఆర్ నాయుడుకు చెక్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు,తదితరులు పాల్గొన్నారు.టీటీడీకి ఒక రోజు ఆదాయం రూ. 3.68 కోట్లుతిరుమలలో శ్రీవారి హుండీకి శుక్రవారం రూ. 3.68 కోట్లు ఆదాయం వచ్చిందని ఆలయ అధికారులు వెల్లడించారు. నిన్న స్వామివారిని 67,336 మంది భక్తులు దర్శించుకోగా 25,063 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో సర్వదర్శనం అవుతుందన్నారు.

## నాపై దుష్ప్రచారం చేస్తున్నారు
## పరకామణి చోరీ నిందితుడు రవికుమార్



**తిరుమల, డిసెంబరు6 :** టీటీడీ పరకామణి చోరీ కేసుపై నిందితుడు రవికుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను పెద్ద జీయ్యర్ మఠంలో గుమస్తాగా పని చేస్తూనే.. పలు వ్యాపారాలు చేశానని ప్రస్తావించారు. రెండేళ్ల క్రితం పరకామణిలో చోరీకి పాల్పడ్డానని తెలిపారు. పరకామణిలో చోరీ చేయడాన్ని మహాపాపంగా భావించి.. తాను, తన కుటుంబం తమ ఆస్తిలో 90 శాతం వేంకటేశ్వరస్వామివారికి రాసి ఇచ్చామని వివరించారు. తాను ఎవరి ఒత్తిడిలకు తల్లొగలేదని చెప్పుకొచ్చారు. తిరుమల వేదికగా మీడియాతో మాట్లాడారు రవికుమార్.తన ఆస్థిని, డబ్బులను కానీ తాను ఎవరికీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. తనను కొంతమంది బ్లాక్‌మెయిల్ చేశారని.. వారిపై కేసు కూడా పెట్టానని ప్రస్తావించారు. తాను కొన్ని శస్త్ర చికిత్సలు చేయించుకున్నానని.. కొంతమంది తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. న్యాయస్థానం ఆదేశిస్తే.. ఎలాంటి వైద్య పరీక్షలు చేయించుకోవడానికి అయిన తాను సిద్ధమని చెప్పుకొచ్చారు. తాను, తన కుటుంబం తీవ్ర క్షోభ అనుభవిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా తమపై తప్పుడు ప్రచారం చేయొద్దని రవికుమార్ పేర్కొన్నారు.

# టెర్రరిస్టులను కాల్చి పడేయాలి: ఉండవల్లి

**రాజమహేంద్రవరం, డిసెంబరు 6 :** కోనసీమ కొబ్బరికి తెలంగాణ నేతల దిష్టి తగిలిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇటీవల వ్యాఖ్యానించారు. అయితే, పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ స్పందించారు. కోనసీమకు తెలంగాణ దిష్టి తగిలిందని పవన్ వ్యాఖ్యానించడం సరికాదని హితవు పలికారు. ఉప ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయకూడదని అన్నారు. ఏపీకి ముఖ్యమంత్రి అవుతాడని తాను నమ్మిన పవన్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని చెప్పుకొచ్చారు. (శనివారం) రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడారు ఉండవల్లి అరుణ్ కుమార్.ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులు తీసుకువస్తున్న సీఎం చంద్రబాబు తన వ్యాపారాలను ఎందుకు హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు తీసుకురావడం లేదని ప్రశ్నించారు ఉండవల్లి. చంద్రబాబు హెరిటేజ్ సంస్థ కార్యాలయాన్ని, జగన్ భారతి సిమెంట్స్‌ను తెలంగాణ నుంచి ఏపీకి తీసుకురావాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబులది రాజకీయ స్నేహం మాత్రమేనని.. వారి మనస్సులు ఎప్పుడూ కలవవని విమర్శించారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి అని తెలిపారు. ప్రభుత్వానికి అపరిమిత హక్కులు కల్పించి ప్రజలు మౌనంగా ఉన్నప్పుడు దేశానికి పతనం మొదలవుతోందని అంబేడ్కర్ చెప్పారని గుర్తుచేశారు. ఏపీలో అధికార, ప్రతిపక్షాలు మోదీకి అనుకూలంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. పాంచజన్యం పుస్తకం చదివిన తర్వాత ఆర్ఎస్ఎస్‌లో నుంచి తాను బయటకు వచ్చానని స్పష్టం చేశారు. హిందూమతంపై 1964లో ఒక జడ్జిమెంట్ ఇచ్చారని ప్రస్తావించారు. హిందుత్వం అనేది మతం కాదని.. సనాతన ధర్మమని వివరించారు. బీజేపీ నేతలు రాజకీయం కోసం హిందూ మతాన్ని వాడుకుంటున్నారని విమర్శలు చేశారు. నార్త్ తరహాలో ఏపీలో బీజేపీ ఎప్పుడూ బలపడదని పేర్కొన్నారు. భారత్‌లో అమాయకుల జోలికి వచ్చే పాకిస్థాన్ టెర్రరిస్టులను కాల్చి పడేయాలని ఉండవల్లి అరుణ్ కుమార్ హెచ్చరించారు.



# గిరిజనులకు జీవనోపాధి మార్గాలు పెంచాలి

**అల్లూరి జిల్లా:** గిరిజనులకు ఉపాధి అవకాశాలు పెంచే విషయంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టి సారించారు. అందులో భాగంగా అల్లూరి జిల్లా అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ పలు సూచనలు చేశారు. గిరిజనుల జీవన ప్రమాణాలు పెంచేలా అధికారులు పనిచేయాలని.. వారి ఆదాయ మార్గాలు పెంచాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించాలని స్పష్టం చేశారు. అటవీ ఉత్పత్తుల తయారీతో పాటుగా.. వాటికి మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఎకో టూరిజం, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడం వంటి కీలకమైన అంశాల ద్వారా గిరిజన యువతలో నిరుద్యోగ సమస్య లేకుండా చేయాలని సూచించారు.ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను అందిపుచ్చుకోవాలని.. గిరిజనుల శక్తిని, శ్రమను ఉపయోగించుకొని వారి జీవన ప్రమాణాలను పెంచాలని పవన్ కళ్యాణ్ సూచించారు. ప్రస్తుతం అటవీ ఉత్పత్తులు, ఆర్గానిక్ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందని.. కాఫీ తోటలతోపాటు అడవిలో విరివిగా దొరికే ఉత్పత్తులను సాగు చేసేలా ప్రోత్సహించాలని సూచించారు. గిరిజనులలో నూతన ఉత్తేజం నింపేలా కొత్త కార్యక్రమాలు చేపట్టాలని.. గిరిజనుల ఆదాయం పెంచడంతో పాటుగా వారికి అన్ని సదుపాయాలు, సౌకర్యాలు అందాలని స్పష్టం చేశారు.వంద రోజుల్లో సమస్య పరిష్కరిస్తా.. ఉప్పాడవాసులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హామీమరోవైపు ఏజెన్సీ ప్రాంతం ఉద్యానవన పంటలకు అనువైనదని.. దీనిని ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు వస్తున్నాయని పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ నేపథ్యంలో వివిధ రకాల పనులకు ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానిం చాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతంలో కాఫీ పంటలతో పాటు గా ఇక్కడి వాతావరణానికి అనువైన పంటలను కూడా పండించేలా చూడాలని ఆదేశించారు. అలాగే ఏజెన్సీ ప్రాంతంలోఎకో టూరిజం ప్రోత్సహించాలని పవన్ కళ్యాణ్ అధికారులకు సూచిం చారు. సహజమైన ప్రకృతి సంపదకు నష్టం అవకాశాలపై దృష్టి సారి ంచాలని సూచించారు.వీటితో పాటుగా సినిమాలు, సీరియల్స్, ఓటీటీలో వచ్చే వివిధ రకాల కంటెంట్లను ఏజెన్సీ ప్రాంతాల్లో షూటింగ్ చేసుకు నేలా ప్రోత్సహించాలని పవన్ కళ్యాణ్ అధికారులకు సూచిం చారు. దీని వల్ల గిరిజనులకు ఆదాయం పెరగడంతో పాటు గిరిజన యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. గిరిజన ప్రాంతా ఓల్లో జరుగుతున్న అభివృద్ధి, వారి జీవన ప్రమాణాల పెంపు నకు తీసుకుంటున్న చర్యలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ.. నెలవారీ రిపోర్టులతో ముందుకెళ్దామని పవన్ కళ్యాణ్ అన్నారు. గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు.



# ఎస్వీ అకడమిక్ కన్సల్టెంట్ల నోటిఫికేషన్ నియామకాలపై స్టే విధించిన ధర్మాసనం

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్‌వీయూ)లో అకడమిక్ కన్సల్టెంట్ల నియామకం (2025–26)పై కీలక వ్యాఖ్యలు చేసింది. ఒప్పంద, పొరుగు సేవల విధానంలో తాత్కాలికంగా పోస్టులు భర్తీ చేయడాన్ని న్యాయమూ ర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథ శర్మతో కూడిన ధర్మాసనం తప్పుబట్టింది. విద్యాసంస్థలను అడ్డాకూలీల కేంద్రాలుగా మార్చడాన్ని, విద్యావ్యవస్థ నాశనం అవుతుంటే చూస్తూ ఊరుకోబోమని ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఈ నియామకాలపై హైకోర్టు స్టే విధించింది. ఈ నియామకాల విషయంలో పూర్తి వివరాలతో కోర్టులో కౌంటర్ వేయాలని ప్రభుత్వం, ఎస్వీయూ అధికారులను ఆదేశించింది ధర్మాసనం. తాత్కాలిక నియామకాలతో యువతను దోచుకుం టున్నారని, నిరుద్యోగుల పరిస్థితి ఏమిటని హైకోర్టు ప్రశ్నించిం ది. నాణ్యమైన విద్య పొందడం విద్యార్థుల హక్కు అని, అకడమిక్ కన్సల్టెంట్ పోస్టులు చట్టంలో లేవని పేర్కొంది. విభాగాల వారీగా పోస్టుల భర్తీలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని, ఆ విధానాన్ని పాటించట్లేదని వ్యాఖ్యానించింది. సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వుల అమలును నిలుపుదల చేస్తూ, పోస్టుల భర్తీ విషయంలో ముందుకెళ్లకుండా న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథ శర్మతో కూడిన హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది.శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అకడమిక్ దాఖలైంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్‌లో అకడమిక్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ కె. కిశోర్‌కుమార్‌రెడ్డి, మరో ఇద్దరు హైకోర్టును ఆశ్రయించారు. నెలవారీ గౌరవవేతనం ప్రాతిపదికన.. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు విరుద్ధంగా ఈ పోస్టులను భర్తీ చేస్తున్నారని ఆరోపించారు. హైకోర్టు సింగిల్ జడ్జి వీరి అభ్యర్థనను తిరస్కరించడంతో ధర్మాస నం దగ్గర అప్పీల్ చేయగా విచారణ జరిపింది.. స్టే విధించింది. తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీని తప్పుబడుతూ.. భర్తీ ప్రక్రియపై స్టే ఇవ్వొద్దన్న ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ అభ్యర్థనను తోసిపుచ్చింది. విశ్వవిద్యాలయం అక్టోబర్ 31న ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారా వివిధ విభాగాలలో అకడమిక్ కన్సల్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని చూస్తోంది. అయితే, ఈ భర్తీ ప్రక్రియలో రిజర్వేషన్ నిబంధనలను పాటించడం లేదని పిటిషనర్లు వాదిస్తున్నారు. ఈ పోస్టులకు నెలవారీ గౌరవవేతనం మాత్రమే ఇస్తున్నారని, ఇది శాశ్వత నియామకాలకు విరుద్ధమని వారు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు తాజాగా ఏపీ హైకోర్టు స్టే విధించింది.




# అమరావతికి మరో 16 వేల ఎకరాలు ఆలోచనారాహిత్యం

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ అమరావతికి మరో 16 వేల ఎకరాలు భూ సేకరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించడం అసంబద్ధంగా ఉందని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు ఆరోపించారు. శనివారం విజయవాడలో అమరావతి రెండో విడత భూ సమీకరణపై నిర్వహించిన రౌండ్ టేబుల్(సమావేశంలో పలు పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొని మాట్లాడారు .ఇప్పటికే రైతుల వద్ద సేకరించిన 34 వేల ఎకరాల భూములపై ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మీనవేషాలు వేస్తున్న ప్రభుత్వం మరో 16 వేల ఎకరాల సేకరణ వెనుక కుట్ర దాగి ఉందని ఆరోపించారు. రైతులు ప్రభుత్వాన్ని నమ్మి భూములు ఇచ్చినప్పటికీ వారి ప్రయోజనాలను కాపాడే బాధ్యతను పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు.అమరావతి నిర్మాణం కోసం సింగపూర్ తయారు చేసిన మాస్టర్ ప్లాన్‌లో అనేక లోపాలున్నాయని విమర్శించారు. మూడు ఏళ్లలో మౌలిక సదుపాయాలు అందిస్తామని అగ్రిమెంట్ చేసినా అమలు కాలేదని దుయ్యబట్టారు. అమరావతి రైతుల నమ్మకాన్ని వమ్ము చేస్తున్నారని ఆగ్రహం చేశారు.అమరావతిలో రెండు లక్షల జనాభా కూడా లేకపోయినా వెయ్యి ఎకరాల్లో ప్రపంచ స్థాయి రైల్వే స్టేషన్ నిర్మిస్తామని చెప్పి భూములు సేకరిస్తుండడం విచారకరమని పేర్కొన్నారు. రెండో విడత భర్తు సమీకరణపై ప్రభుత్వం ప్రజల అభిప్రాయాన్ని తీసుకోవాలని డిమాండ్ చేశారు. రియల్ స్టేట్ వ్యాపారం కోసమే రెండో విడత భూ సేకరణ అని ఆరోపించారు.



# భారీగా గంజాయి స్వాధీనం 30 మందికి పైగా అరెస్ట్

**మదనపల్లె, డిసెంబరు 5:** ఒకప్పుడు గంజాయి సరఫరా, వినియోగం రెండూ పరిమితంగా, అందులోనూ రహస్యంగా ఉండేది. ఇటీవల విచ్చలవిడి అయిపోయింది. దీని మత్తులో యువత.. సహచరులు, స్నేహితులతో మాటల సందర్భంలో దాడులు, దౌర్జన్యాలకు కూడా దిగుతోంది. ఈ నేపథ్యంలో మత్తు మహమ్మారి నియంత్రణ, నిర్మూలనను కూటమి ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. దీంతో వైసీపీ పాలనలో బీజం పడిన గంజాయి సరఫరా, విక్రయాలు, వినియోగంపై పోలీసులు నిఘా పెంచారు. ఇందులో భాగంగా ఇటీవల మదనపల్లె ఏరియాలో దాడులు నిర్వహించి, సుమారు వంద మందిని పట్టుకోవడంతో చర్చనీయాంశమైంది. విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచే కాకుండా సరిహద్దు ప్రాంతమైన ఒరిస్సా నుంచి గంజాయి దిగుమతి అవుతోంది. తిరుపతి కేంద్రంగా మదనపల్లెకు సరఫరా చేస్తుండగా, ఇక్కడి నుంచి తంబళ్లపల్లె, పీలేరు, పుంగనూరు ఏరియాలకు ఈ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చనే ఆశతో కొందరు యువత, పనులు లేకుండా ఖాళీగా ఉంటున్న ఆకతాయిలను గంజాయి సరఫరాలోకి దిగుతున్నట్లు పోలీసులు గుర్తించారు.రైలు, పార్శిల్, ఇతర రవాణా వాహనాల్లో అందుకుంటున్న వ్యాపారులు, తాము ఎంపిక చేసుకున్న ఏజెంట్ల ద్వారా మిగిలిన ప్రాంతాలకు సరఫరా చేస్తున్నట్లు తెలిసిం ది. కొన్ని చోట్ల చిల్లర దుకాణాల్లో కూడా సిగరెట్లు, బీడీ చుట్టల్లో నింపి విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. పట్టణంలోని సైదాపేట, బెంగళూరు బస్టాండు, దక్నీపేట, ఇందిరానగర్, దేవళం వీధి, మోతీనగర్ పాటు నీరుగట్టువారిపల్లె, రామారావు కాలనీ, చీకల గుట్ట, శివాజీనగర్, బాలాజీనగర్, బసినికొండ, కొత్తయిండ్లు, బుగ్గకాలువ, ఈశ్వరమ్మ కాలనీ ఏరియాలు గంజాయి బ్యాచ్‌కు అడ్డాగా మారాయి.అలాగే పట్టణ శివారు ప్రాంతాలైన కోళ్లలు, వైఎస్ఆర్ నగర్, అమ్మచెరువు మిట్ట, చంద్రా కాలనీ, బి.కె.పల్లె, రామాచార్లపల్లె, నక్కలదిన్నె, మదనపల్లె బైపాస్ రోడ్డు ఏరియాలలో గంజాయి బ్యాచ్ హల్చల్ చేస్తోంది. పోలీసులకు పట్టుబడిన వారిచ్చిన సమాచారం మేరకు.. సైదాపేటలో దాడులు చేస్తే, అక్కడ పట్టుబడిన కొందరు అనుమానితులపై దాడులకు తెగబడ్డారు. ఇది స్థానికంగా సంచలనం సృష్టించింది. అలాగే ఓ వ్యక్తి ఇటీవల బెంగళూరు నుంచి వచ్చి అర్ధరాత్రి బస్సు దిగి నడుచుకుంటూ ఇంటికెళ్తుండగా అటుగా వెళ్తున్న గంజాయి బ్యాచ్ లిఫ్ట్ పేరుతో బయటకు తీసుకెళ్లి దాడి చేశారు.పాటు కురబ లకోట మండలం అంగళ్లు, ముదివేడు, బి.కొత్తకోట, ములకల చెరువు, వాల్మీకిపురం, కలకడ, చిన్నమండెం, పీలేరు, పుంగ నూరు ఏరియాలలోని వ్యాపారులు అక్కడక్కడా ఏర్పాటు చేసుకున్న ఏజెంట్ల ద్వారా వినియోగదారులకు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించా రు. ఇందులో భాగంగానే ఊరికొక్కరిని అదుపులోకి తీసుకోవడం, కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు.



# రాజ్యాంగం ప్రమాదంలో ఉంది రక్షించే బాధ్యతను అంతా తీసుకోవాలి

**న్యూ ఢిల్లీ :** భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 70వ మహాపరినిర్వాణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంట్ ప్రాంగణంలో నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, అంబేడ్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలు దేశానికి ఇప్పటికీ మార్గదర్శకాలుగా నిలుస్తున్నాయని తెలిపారు.ప్రతి పౌరుడి బాధ్యత! "అంబేడ్కర్ జీ ఒక మహానుభావుడు. ఆయన చూపించిన మార్గమే ఈ దేశాన్ని ముందుకు నడిపిస్తోంది. మనకు రాజ్యాంగం ఇచ్చిన గొప్ప నేత. అందుకే ఆయనను స్మరించు కోవడం మాత్రమే కాదు. ఆయన సిద్ధాంతాలు, రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత" అని రాహుల్ గాంధీ తెలిపారు. దేశంలో రాజ్యాంగం నిరంతరం ప్రమాదంలోనే ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. "రాజ్యాంగం ప్రమాదంలో ఉంది. దాన్ని మనమందరం కాపాడాలి. పౌరులు కూడా తమ హక్కులను రక్షించే బాధ్యత తీసుకోవాలి" అని స్పష్టం చేశారు. ఆ తర్వాత ఎక్స్?లో కూడా అదే సందేశాన్ని పునరుద్ఘాటించారు. "బాబా సాహెబ్ అంబేడ్కర్‌కు వినమ్ర నివాళులు. సమానత్వం, న్యాయం, మానవ గౌరవం అనే ఆయన శాశ్వత విలువలు. రాజ్యాంగ రక్షణలో నా సంకల్పాన్ని మరింత బలపరుస్తున్నాయి. మరింత సమానమైన, కరుణతో కూడిన భారతదేశం కోసం ఆయనే ప్రేరణ" అని ఆయన పేర్కొన్నారు.పార్లమెంట్ ప్రాంగణంలో!ప్రతి సంవత్సరం మాదిరిగానే, ఈసారి కూడా సోషల్ జస్టిస్ ఎంపవర్‌మెంట్ మంత్రిత్వ శాఖ తరఫున డాక్టర్ అంబేడ్కర్ ఫౌండేషన్



డిసెంబర్ 6న పార్లమెంట్ హౌస్ క్యాంపస్‌లోని ప్రేరణ స్థలంలో మహాపరినిర్వాణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ప్రారంభంలో పరిమితులకు లోబడి జరిగే ఆ కార్యక్రమాన్ని, కాలక్రమేణా ప్రజలకు కూడా తెరవటం ద్వారా బాబాసాహెబ్ విగ్రహం వద్దకు వచ్చి పౌరులు స్వేచ్ఛగా నివాళులు అర్పిస్తున్నారు.మొత్తం కార్యక్రమం జరుగుతున్నం తసేపు శాంతియుత, ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పేందుకు 25 మంది బౌద్ధ భిక్షువుల బౌద్ధ గీతాలాపన విశేష ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమం విజయమంతవ్వడం కోసం డాక్టర్ అంబేడ్కర్ ఫౌండేషన్ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ప్రజలు తెచ్చుకున్న వస్తువులను భద్రపరిచేందుకు ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేయడం ద్వారా, కార్యక్రమానికి వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకుంటు ంది.అంబేడ్కర్ సిద్ధాంతాల ప్రచారానికి కేంద్రం 1992 మార్చి 24న స్థాపించిన డాక్టర్ అంబేడ్కర్ ఫౌండేషన్ , దేశవ్యాప్తంగా అంబేడ్కర్ ఆలోచనల ను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పని చేసే స్వతంత్ర సంస్థ. ఇది సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంట్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తూ, అంబేడ్కర్ చెప్పిన సమానత్వం, సామాజిక న్యాయం, విద్య, హక్కుల రక్షణ వంటి భావాలను ప్రోత్సహించేందుకు వివిధ కార్యక్రమాలు అమలు చేస్తోంది. అంబేడ్కర్ జీవితానికి, సేవలకు సంబంధించిన పరిశోధనలను ప్రోత్సహించడం, ఆయన రచనలు దేశంలోని వివిధ భాషల్లోకి అనువదించి ప్రచారం చేయడం లాంటివి కూడా ఆ సంస్థ చేసే ముఖ్య పనుల్లో ఒకటి.దేశ వ్యాప్తంగా నివాళుల వెల్లువబా బాసాహెబ్ మహాపరినిర్వాణ దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలు, సామాజిక సంస్థలు, సాధారణ పౌరులు నివాళులు అర్పించారు. ప్రత్యేకంగా మహారాష్ట్రలోని దాదర్ చైత్యభూమిలో లక్షలాది ప్రజలు తరలివచ్చి నివాళులు అర్పించడంతో ఆ ప్రాంతంలో ప్రతి ఏడాదిలాగే రద్దీ కనిపించింది.

# మళ్లీ అమ్మపాలన రావాలి

**చెన్నై:** దివంగత మాజీముఖ్యమంత్రి జయలలిత 9వ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె స్నేహితురాలు వీకే.శశికళ, మాజీముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వం (ఓపీఎస్), అమ్మా మక్కల్ మున్నేట్ర కళగం (ఏఎంఎంకే)ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకరన్ సహా వారి మద్దతుదారులు శుక్రవారం పెద్దసంఖ్యలో జయలలిత సమాధిపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శశికళ మీడియాతో మాట్లాడుతూ. చీలికలైన అన్నాడీంకే మళ్లీ ఏకమై అమ్మ ప్రభుత్వం ఏర్పాటు కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల గెలుపే లక్ష్యంగా అమ్మ అభిమానులు పనిచేయాలని ఆమె సూచించారు.సినీ రాజకీయ రంగాల్లో చక్రం తిప్పిన ఎంజీఆర్, జయలలితలు నిర్ణయాలు తీసుకునే సమయంలో తొందరపడరని, ఆలోచించి వారు తీసుకున్న నిర్ణయాల వల్ల అన్నివర్గాల ప్రజలు లబ్ధిపొందారని తెలిపారు. ఈ నాలుగున్నరేళ్ల డీఎంకే ప్రభుత్వంలో రాష్ట్రంలో ఏ మాత్రం అభివృద్ధి జరగలేదన్నారు. వర్షాకాలంలో జనజీవనం స్తంభించకుండా రోడ్లు, డ్రైనేజీల మరమ్మతుల కోసం సుమారు రూ.6,148కోట్లు ఖర్చుచేసినట్లు ప్రభుత్వం ఇటీవల ప్రకటించిందని, అయితే గత వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి రాజధాని నగరంతో పాటు అన్ని జిల్లా కేంద్రాలు నీట మునిగాయని, దీన్నిబట్టి సీఎం స్టాలిన్ పాలన ఏపాటిదో ఇప్పటికే ప్రజలు అర్థం చేసుకున్నా రన్నారు. తాజాగా తిరుప్పరంకుంద్రం ఆలయ వ్యవహారాన్ని అధికార డీఎంకే రాజకీయంగా మార్చిందని శశికళ వ్యాఖ్యానించారు.సీఎం అభ్యర్థిగా ఈపీఎస్ ఉండే కూటమికి దూరం: టీటీవీ దినకరన్అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి (ఈపీఎస్) సీఎం అభ్యర్థిగా ఉండే కూటమికి తాను దూరంగా ఉంటానని అమ్మా మక్కల్ మున్నేట్ర కళగం (ఏఎంఎంకే) ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకరన్ పేర్కొన్నారు. జయ సమాధి వద్ద నివాళులర్పించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, అన్నాడీఎంకేను కోట్లాది మంది కార్యకర్తలు నడిపిస్తున్నారని, ఈపీఎస్?ను నేతగా ఎవరూ చూడడంలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల పొత్తుపై వచ్చే జనవరిలో నిర్ణయం తీసుకోనున్నట్లు దినకరన్ తెలిపారు.



# బంగాల్‌లో టెన్షన్ టెన్షన్ బాబ్రీ మసీద్ లాంటి నిర్మాణానికి శంకుస్థాపనకు సన్నాహాలు


**బంగాల్:** బంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. టీఎంసీ బహిష్కృత ఎమ్మెల్యే హుమయూన్ కబీర్ డిసెంబరు 6న (శనివారం) బాబ్రీ వంటి మసీదు నిర్మాణానికి శంకుస్థాపనకు సిద్ధమవ్వడమే అందుకు ప్రధాన కారణం. ఇది మతపరంగా సున్నితమైన అంశం కావడంతో పోలీసులు, కేంద్ర బలగాలు అప్రమత్తమయ్యాయి. ముర్షిదాబాద్‌లో హైఅలర్ట్ ప్రకటించాయి. అసలేంటీ వివాదండిసెంబర్ 6 అయోధ్యలో బాబ్రీ మసీదును కూల్చివేసిన తేదీ. ఆ మసీదు కూల్చేసి నేటికి 33ఏళ్లు అవుతోంది. అదే తేదీన ముస్లింల ప్రాబల్యం ఎక్కువగా ఉండే ముర్షిదాబాద్ జిల్లాలో మసీదు నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే హుమయూన్ కబీర్ ప్రకటించడం ఉద్రిక్తతల్ని పెంచింది. మసీదు నిర్మాణం తమ మతపరమైన హక్కు, స్థానికుల డిమాండ్ అని కబీర్ అన్నారు. బెల్డంగాలో బాబ్రీ మసీదు కూల్చివేసిన తేదీ నాడే (డిసెంబర్ 6) అటువంటి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి లక్షలాది మంది హాజరవుతారని స్పష్టం చేశారు. దీంతో ముర్షిదాబాద్ సహా బంగాల్ వ్యాప్తంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో జాతీయ రహదారి 12కి ఇరువైపులా ఆర్ఏఎఫ్, జిల్లా పోలీసులు, కేంద్ర దళాలు మోహరించాయి. ఆ ప్రాంతంలో హై సెక్యూరిటీ ఉంది.హైకోర్టు కీలక వ్యాఖ్యలుమత ఘర్షణలు జరిగే అవకాశం ఉండడంతో మసీదు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిలువరించాలంటూ దాఖలైన పిల్ పై కలకత్తా హైకోర్టు శుక్రవారం విచారణ చేపట్టింది. అయితే టీఎంసీ బహిష్కృత ఎమ్మెల్యే హుమాయూన్ కబీర్ తలపెట్టిన బాబ్రీ తరహా మసీదు విషయంలో తాము



కలగజేసుకోబోమని స్పష్టం చేసింది. శాంతి భద్రతలను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మేరకు పోలీసులు శుక్రవారం రాత్రి కబీర్ బృందంతో మాట్లాడటానికి ప్రయత్నించారు. అలాగే ఆర్ఏఎఫ్ బృందాలు శుక్రవారం రెజీనగర్ కు చేరుకున్నాయి. బెల్డంగా, రాణినగర్, %చీఎ%- 12కి వెళ్లే అన్ని రహదారులను కవర్ చేసే విధంగా పోలీసులు, కేంద్ర బలగాలు పహారా కాస్తున్నాయి. మరోవైపు, బంగాల్ పౌరులకు కీలక విజ్ఞప్తి చేశారు ఆ రాష్ట్ర గవర్నర్ సీవీ ఆనంద్ బోస్. రెచ్చగొట్టే ప్రకటనలు, పుకార్లకు దూరంగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎక్కడా ఎటువంటి గందరగోళం జరగకుండా చూడాలని పోలీసులను కోరారు.టీఎంసీ నుంచి సస్పెండ్అయితే, ఎన్నికల దగ్గర పడుతున్న సమయంలో అధికార పార్టీ ఎమ్మెల్యే హమయూన్ బాబర్ బాబ్రీ మసీదు అంశాన్ని తీసుకురావడం టీఎంసీని ఇబ్బందుల్లో పడింది. దీంతో అతడిని ఇటీవలే పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఈ క్రమంలో టీఎంసీ నుంచి సస్పెండ్ అయిన హుమయూన్ డిసెంబరు ఆఖర్లో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని రెండు రోజుల క్రితం ప్రకటించారు. అలాగే కొత్త పార్టీ పెడతానని వెల్లడించారు.హుమయూన్ కబీర్ వేదిక, ఆహార ఏర్పాట్లను హుమయూన్ కబీర్ స్వయంగా పర్యవేక్షించారు. జాతీయ రహదారి-12 వెలుపల వరి పొలాల్లో భారీ వేదికను నిర్మించారు. 400 మంది అతిథులకు సీటింగ్ ఏర్పాటు చేశారు. సౌదీ అరేబియా నుంచి మత ప్రబోధకులు కోల్ కతా విమానాశ్రయం నుంచి ప్రత్యేక కాన్వాయ్ లో వస్తారని నిర్వాహకులు తెలిపారు. దాదాపు 3,000 మంది వాలంటీర్లు పనుల్లో నిమగ్నమయ్యారు. ముర్షిదాబాద్ కు చెందిన ఏడు క్యాటరింగ్ ఏజెన్సీలు షాహీ బిర్యానీని తయారు చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నాయి. మరోవైపు, ఆహార ఖర్చులే దాదాపు రూ.30 లక్షలకు పైగా ఉంటాయని హుమయూన్ సన్నిహితుడు ఒకరు తెలిపారు. ఈ కార్యక్రమం మొత్తం బడ్జెట్ రూ. 70 లక్షలకు చేరుకునే అవకాశం ఉందన్నారు. శనివారం ఉదయం 10 గంటలకు ఖురాన్ పారాయణం, మధ్యాహ్నం శంకుస్థాపన వేడుక, మధ్యాహ్నం 2 గంటలకు భోజనాలు అవుతాయని వెల్లడించారు.టీఎంసీ మరో కార్యక్రమానికి ప్లాన్అయితే శనివారం రాష్ట్రవ్యాప్తంగా సంహతి దివస్ (ఐక్యతా దినోత్సవం) ను జరపాలని అధికార టీఎంసీ సిద్ధమైంది. ఈ కార్యక్రమం ద్వారా మత సామరస్య సందేశాన్ని వ్యాప్తి చేయడానికి ర్యాలీలకు ప్లాన్ చేసింది. అన్ని స్కూల్స్, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవును కూడా ప్రకటించింది. అయితే బాబ్రీ మసీదు తరహా నిర్మాణం శంకుస్థాపన కూడా హుమయూన్ బాబర్ శనివారమే నిర్వహించనుండడం గమనార్హం.


# ఆ ఒక్క జిల్లాలోనే 15 లక్షల ఓట్ల తొలగింపు

**చెన్నై:** చెన్నై జిల్లాలో సుమారు 15 లక్షల ఓట్లు తొలగించనున్నట్లు సమాచారం. చెన్నై జిల్లా పరిధిలోని 16 శాసనసభ నియోజకవర్గాల్లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పనులు గత నెల 4వ తేదీన ప్రారంభించారు. 3,718 మంది పోలింగ్ స్టేషన్ అధికారులను నియోజకవర్గాల వారీగా ఇన్‌చార్జి, పర్యవేక్షణ అధికారులుగా నియమించారు. ఈ క్రమంలో, లెక్కింపు ఫారాలు పొందే అంశంపై గురువారం స్థానిక రిప్పన్ భవనంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డీఎంకే, ఎండీఎంకే, బీజేపీ, కాంగ్రెస్, సీపీఎం సహా 12 గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో అధికారులు మాట్లాడుతూ... చెన్నై() జిల్లాలోని 40.04 లక్షల ఓటర్లలో 39.59 మందికి లెక్కింపు ఫారాలు అందజేశామన్నారు. వారిలో 22.79 లక్షల మంది నుంచి ఫారాలు పొందామని తెలిపారు. వారిలో 2.23 లక్షల మంది రెండు ఓట్లు కలిగి ఉన్నట్లు గుర్తించామన్నారు. అలాగే, 1.49 లక్షల మంది మృతిచెందిన జాబితాలో ఉన్నారని తెలిపారు.8.39 లక్షల మంది శాశ్వతంగా వేరే నియోజకవర్గానికి మారారని, 36,979 మంది స్పందించలేని పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. ఈ గణాంకాల ప్రకారం 25.99 శాతం మంది ఫారాలు అందించలేదని తెలుస్తుందని, ఈ కారణంగా 10.40ల లక్షల నుంచి 15 లక్షల మందిని ఓటర్ల జాబితాల నుంచి తొలగించే అవకాశముందని అధికారులు తెలిపారు.



# ఐదోరోజూ 'ఇండిగో' సేవలకు అంతరాయం 400 విమానాలు రద్దు సుప్రీంకోర్టుకు సంక్షోభం

**న్యూ ఢిల్లీ :** దేశీయ అతి పెద్ద విమానయాన సంస్థ ఇండిగో విమాన సేవలకు వరుసగా ఐదోరోజూ అంతరాయం కలిగింది. శనివారం వందలాది ఇండిగో విమానాలు రద్దయినట్టు ఆ సంస్థ ప్రకటించింది. మరోవైపు ఇండిగో సంక్షోభం సుప్రీంకోర్టుకు చేరింది.శనివారం 400కు పైగా విమానాలు రద్దు అయ్యాయి. అందులో ముంబయి విమానాశ్రయంలో 109 , దిల్లీలో 106 విమానాలు రద్దయ్యాయి. ఇండిగో సంక్షోభం కారణంగా దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాల్లో ప్రయాణికులు పడిగాపులు కాస్తున్నారు. కోల్?కతాలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రయాణికులు క్యూ లైన్లలో బారులు తీరారు. ఇండిగో సేవల అంతరాయం నేపథ్యంలో కొందరు ప్రయాణికులు ప్రత్యామ్నాయ ఎయిర్



లైన్స్‌లో గమ్యస్థానాలకు వెళ్తున్నారు.గత ఐదు రోజులుగా కొనసాగుతున్న ఈ సమస్యను పరిష్కరించేందుకు రైల్వే శాఖ కూడా రంగంలోకి దిగింది. సాధ్యమైనంత త్వరగా ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చేందుకు 37 రైళ్లకు 116 బోగీలను జోడించింది. మరోవైపు సర్వీసుల పునరుద్ధరణ జరుగుతోందని దిల్లీ ఎయిర్‌పోర్టు ప్రకటన విడుదల చేసింది. అయితే కొన్ని సరీసులపై ప్రభావం కొనసాగుతోందని వెల్లడించింది.ఇదిలా ఉండగా ఇండిగో సంక్షోభం సుప్రీంకోర్టుకు చేరింది. ఇండిగో విమాన సర్వీసుల రద్దుపై సుప్రీంకోర్టులో పిల్ దాఖలైంది. దీనిపై తక్షణమే విచారణ జరపాలని పిటిషనర్ కోరారు. స్టేటస్ రిపోర్ట్ సమర్పించేలా పౌరవిమానయాన మంత్రిత్వశాఖ, డీజీసీఏను ఆదేశించాలని అభ్యర్థించారు. ఈ పిటిషన్‌ను సుప్రీం పరిగణనలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.

# స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని ఏళ్లు గడిచినా అదే పదమా బీజేపీ ఎంపీ ఫైర్

**ఢిల్లీ :** బ్రిటీష్ వలసపాలకులు ప్రవేశపెట్టిన లార్డ్ పదం ఇప్పటికీ భారత్‌లో ఉనికిలో ఉండటంపై బీజేపీ ఎంపీ సుజిత్ కుమార్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. స్కూలు పుస్తకాలు, ఎన్‌సీఈఆర్‌టీ ప్రచురణలు మొదలు ప్రభుత్వ దస్త్రాలు, అధికారిక వెబ్‌సైట్‌లల్లో కూడా ఇంకా ఈ పదం కనిపిస్తుండటంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచిపోయినా ఇంకా బ్రిటన్ వైస్రాయ్‌లు, గవర్నర్‌ల పేర్ల ముందు లార్డ్ పదం కొనసాగుతుండటంపై మండిపడ్డారు. వీటిని తొలగించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పార్లమెంటులో జీరో అవర్ సందర్భంగా ఈ విషయాన్ని ఆయన లేవనెత్తారు .లార్డ్ పదాన్ని కొనసాగించడం వలసవాద అన్నారు. సాంస్కృతిక శాఖ, పీఐబీ, పురావస్తు శాఖ వెబ్‌సైట్స్, బిహార్ రాజ్‌భవన్ (లోక్ భవన్) కూడా ఈ వలసపాలన బిరుదు కనిపిస్తోందని అన్నారు.'బ్రిటీష్ పాలనలో వలసపాలకులు తమ విస్తరణవాద, ఆధిపత్య భావజాలానికి చిహ్నంగా ఈ బిరుదును తమకు తామే ఇచ్చుకున్నారు. తమని తాము భగవంతుడితో సమానమని గర్వపడ్డారు. కానీ దేశ ప్రజలపై దారుణాలకు ఒడిగట్టారు. ఇలాంటప్పుడు లార్డ్ పదాన్ని ఇంకా కొనసాగించడం సబబు కాదు. మరోవైపు, స్వాతంత్ర్య సమరయోధులకు మాత్రం ఇలాంటి గౌరవపదాలు ఏమీ లేవు. అతిపెద్ద అతిపురాతన ప్రజాస్వామిక దేశమైన భారత్‌లో ఇంకా ఈ పదాలను ఉంచడం వలసపాలన భావజాలాన్ని కొనసాగించడమే' అని అన్నారు. ఢిల్లీ లోని రాజ్‌పథ్‌ను కర్తవ్యపథ్‌గా ప్రధాని మోదీ మార్చిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా ప్రస్తావించారు. 76వ స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రధాని మోదీ ప్రసంగించినట్టు భారత జీవనంలో ప్రతి పార్శ్వంలో చొచ్చుకుపోయిన బానిస మనస్తత్వాన్ని వదుల్చుకోవాలని అన్నారు.



# భారత్ ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పాక్ ఆర్మీనే కారణం

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ ఆర్మీని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ విమర్శించారు. భారత్ ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పాక్ ఆర్మీనే కారణమని అన్నారు. పాక్ ఆర్మీ భారత్‌పై సైద్ధాంతిక శత్రుత్వానికి పాల్పడుతోందన్నారు. 'ఉగ్రవాదం, ఉగ్రవాద శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేయడం వంటివి చూసినప్పుడు వారు ఇండియాపట్ల శత్రుత్వ విధానాన్ని అనుసరించడం చాలా స్పష్టంగా కనిపిస్తుంది. ఇదంతా చేస్తున్నదెవరు? ఆర్మీనే' అని జైశంకర్ చెప్పారు. అయితే పాక్ నుంచి ఎలాంటి సవాళ్లు ఎదురైనా దానిని ఎలా ఎదుర్కోవాలనేది న్యూఢిల్లీ చూసుకుంటుందని చెప్పారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునిర్ గురించి మాట్లాడుతూ, టెర్రరిస్టుల్లో మంచి



టెర్రరిస్టులు, చెడు టెర్రరిస్టులు ఉండనట్టే మంచి మిలటరీ నాయకులు, చెడ్డ మిలటరీ నాయకులు అని ఉండరని అన్నారు.ఆపరేషన్ సిందూర్‌పై మాట్లాడుతూ.. భారత్ నిర్దిష్ట నియమాలు, నిబంధల కింద ఆపరేషన్ చేపట్టిందన్నారు. ఎలాంటి చర్య తీసుకున్నా దేశానికి, దేశ ప్రజలకు, మీడియాకు, సివిల్ సొసైటీకి జవాబుదారీగా నిలిచిందని చెప్పారు. పహల్గాం ఉగ్రాదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌పై విరుచుకుపడింది. పాకిస్థాన్‌లోని తొమ్మిది ప్రాంతాల్లో 24 క్షిపణి దాడులు జరిపింది. 70మంది ఉగ్రవాదులను మట్టుబెట్టింది. మరో 60 మంది ఉగ్రవాదులు గాయపడ్డారు. దీంతో పాకిస్థాన్ ఎల్‌ఓసీ వెంబడి విచక్షణారహితంగా కాల్పులకు తెగబడింది. మే 10న ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయి.

# మంటల్లో చిక్కుకున్న కారు పోలీస్ ఆఫీసర్ సజీవ దహనం

**కర్ణాటక :** కర్ణాటకలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఓ కారు.. డివైడర్‌ను ఢీకొట్టి మంటల్లో చిక్కుకున్న ఘటనలో అందులోని పోలీస్ అధికారి సజీవ దహనమయ్యారు. ధార్వాడ్ జిల్లాలోని అన్నిగేరి శివారులో ఈ ఘటన జరిగింది.ప్రమాదం జరిగిందిలా..కన్నడ రాష్ట్రంలోని హావేరి లోకాయుక్త కార్యాలయంలో పనిచేస్తున్న పి.సలీమత్ అనే పోలీస్ ఇన్‌స్పెక్టర్. శుక్రవారం రాత్రి గడగ్ నుంచి హుబ్బళికి హ్యుందాయ్ ఐ20 కారులో ఆయన నివాసానికి బయల్దేరారు. ఇంతలో ఆయన ప్రయాణిస్తున్న వాహనం అన్నిగేరి సమీపంలో డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో కారులో పెద్దఎత్తున మంటలు వ్యాపించాయి. సమీపంలోని ప్రయాణికులు అప్రమత్తమై.. సలీమత్‌ను రక్షించేందుకు యత్నించారు. అయితే.. తేరుకునేలోపే అందులో ఉన్న పోలీస్ ఆఫీసర్ సజీవ దహనమయ్యారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. అనంతరం.. కాలిపోయిన సలీమత్ మృతదేహాన్ని బయటకు తీశారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునే దిశగా విశ్లేషిస్తున్నారు.



# సనత్ జయసూర్య వరల్డ్ రికార్డును బద్దలు కొట్టిన డి కాక్



సౌతాఫ్రికా స్టార్ బ్యాట్స్‌మెన్ క్వింటన్ డి కాక్ భారత జట్టుపై తన అద్భుతమైన రికార్డును మరోసారి నిరూపించుకున్నాడు. విశాఖపట్నంలో భారత్‌తో జరుగుతున్న మూడో వన్డే మ్యాచ్‌లో డి కాక్ కేవలం 80 బంతుల్లోనే మెరుపు సెంచరీ సాధించి తన జట్టుకు బలమైన పునాది వేశాడు. ఈ సిరీస్‌లోని తొలి రెండు మ్యాచ్‌లలో డి కాక్ పెద్దగా రాణించలేకపోయినప్పటికీ, నిర్ణయాత్మకమైన మూడో మ్యాచ్‌లో మాత్రం తనదైన శైలిలో బ్యాటింగ్ చేసి భారత బౌలర్లకు చుక్కలు చూపించాడు. భారత్‌పై వన్డేల్లో డి కాక్‌కు ఇది ఏడో సెంచరీ కావడం విశేషం. భారతదేశంపై వన్డేల్లో అత్యధిక సెంచరీలు సాధించిన రికార్డును డి కాక్ ఈ సెంచరీతో బద్దలు కొట్టాడు. గతంలో శ్రీలంక దిగ్గజ క్రికెటర్ సనత్ జయసూర్య భారత్‌పై 85 ఇన్నింగ్స్‌లలో 7 సెంచరీలు సాధించి ఈ ప్రపంచ రికార్డును కలిగి ఉన్నాడు. అయితే క్వింటన్ డి కాక్ కేవలం 24 ఇన్నింగ్స్‌లలోనే ఏకంగా ఏడు సెంచరీలు సాధించి జయసూర్య రికార్డును తుడిచిపెట్టాడు. భారత్‌తో ఆడిన తొమ్మిది సార్లు 50 లేదా అంతకంటే ఎక్కువ స్కోరు చేయగా, అందులో ఏడుసార్లు దానిని సెంచరీగా మలచడం డి కాక్ అత్యద్భుతమైన కన్వర్షన్ రేట్‌కు నిదర్శనం. ఈ మ్యాచ్‌లో భారత జట్టు కెప్టెన్ కేఎల్ రాహుల్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ టాస్ విజయంతో, వన్డేల్లో భారత జట్టు వరుసగా 20 మ్యాచ్‌లలో టాస్ కోల్పోయిన పరంపరకు తెరపడింది. భారత జట్టు తమ తుది జట్టులో ఒక మార్పు చేసింది. వాషింగ్టన్ సుందర్ స్థానంలో యువ ఆటగాడు తిలక్ వర్మను తుది జట్టులోకి తీసుకున్నారు. అటు దక్షిణాఫ్రికా జట్టు, గాయాల కారణంగా బాధపడుతున్న నాంద్రే బర్గర్, టోనీ డి జోర్జి స్థానంలో ర్యాన్ రికెల్టన్, ఓట్నీల్ బార్ట్‌మ్యాన్‌లను టీమ్‌లోకి తీసుకుంది. ప్రస్తుతం భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ 1–1తో సమంగా ఉంది. రాంచీలో జరిగిన తొలి వన్డేలో భారత్ 17 పరుగుల తేడాతో విజయం సాధించగా, రాయ్‌పూర్‌లో జరిగిన రెండో వన్డేలో దక్షిణాఫ్రికా నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. కాబట్టి ఈ విశాఖపట్నంలో జరుగుతున్న మూడో వన్డే ఇరు జట్లకు సిరీస్ విజేతను నిర్ణయించే నిర్ణయాత్మక పోరుగా మారింది. ఈ కీలక మ్యాచ్‌లో డి కాక్ శతకం దక్షిణాఫ్రికాకు భారీ ఊరటనిచ్చింది.


# ఇండిగో తప్పిదంతో బీసీసీకి చిక్కులు



దేశంలోని అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో ఇప్పటివరకు 1000 కంటే ఎక్కువ విమానాలను రద్దు చేసింది. దీని కారణంగా దేశవ్యాప్తంగా వివిధ విమానాశ్రయాల్లో ప్రయాణికులు చిక్కుకుపోయారు. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దేశంలోని ప్రతి విమానాశ్రయంలో ప్రయాణికుల ఆగ్రహం కనిపిస్తోంది. ఈ సంక్షోభంలోకి ఇప్పుడు భారత క్రికెట్ నియంత్రణ మండలి కూడా చిక్కుకుంది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ మ్యాచ్‌లు ఇండోర్‌లో ఆడాల్సి ఉంది. అయితే ఇండిగో విమానయాన సంక్షోభం, ప్రయాణ సమస్యల కారణంగా, భారత క్రికెట్ నియంత్రణ మండలి మొత్తం వేదికను మార్చడానికి కఠినమైన నిర్ణయం తీసుకోవలసి వచ్చింది. హోల్కర్ క్రికెట్ స్టేడియం, ఎమరాల్డ్ హైస్కూల్ మైదానంలో జరగాల్సిన ఈ మ్యాచ్‌లు ఇప్పుడు పూర్తిగా పూణెళికు మార్చారు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ చివరి 12 మ్యాచ్‌లు, సూపర్ లీగ్, ÷నైల్ మ్యాచ్ డిసెంబర్ 12 నుంచి 18 వరకు ఇండోర్‌లో జరగాల్సి ఉంది. కానీ ఇండిగో విమాన సర్వీసుల్లో అంతరాయం ఏర్పడటంతో ప్రయాణ వ్యవస్థ దెబ్బతింది. మధ్యప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ రోహిత్ పండిట్ ఈ పరిస్థితిని ముందే తెలియజేశారు. ఆ తర్వాత అన్ని స్మాట్ మ్యాచ్‌లను పూణెళికు మార్చాలని నిర్ణయించింది. ఈ మార్పు కారణంగా జట్లు, సహాయక సిబ్బంది. అధికారులకు కొత్త ప్రయాణ ప్రణాళికను రూపొందించాల్సి ఉంటుంది. అయితే, వేదిక లభ్యత, ప్రయాణంలో తక్కువ అడ్డంకులు ఉన్నందున పూణెళి అత్యంత అనుకూలమైన ఎంపికగా మారింది. వేదిక మారిన తర్వాత అనేక లాజిస్టిక్ సమస్యలను ఎదుర్కొంటోంది. అహ్మదాబాద్, కోల్‌కతా, లక్నో, హైదరాబాద్ వంటి నాలుగు గ్రూప్–స్టేజ్ నగరాల నుంచి ఆటగాళ్ళు, కోచ్‌లు, అంపైర్లు, అధికారులను పూణెళికు తీసుకురావాలి. అదే సమయంలో, దేశంలో ఇతర దేశీయ పోటీలు కూడా జరుగుతున్నాయి. అహ్మదాబాద్‌లో మహిళల అండర్–23 టీ20 ట్రోఫీ, పురుషుల అండర్–19 కూచ్ బిహార్ ట్రోఫీ. ఈ పోటీల కోసం జట్లు, అధికారుల నిరంతర ప్రయాణం అవసరం. ఇండిగో సంక్షోభం కొనసాగితే, ఎనిమిది జట్లతోపాటు అంపైర్లు, అధికారులను సకాలంలో పూణెళికు చేర్చడం ఒక పెద్ద సవాలుగా మారుతుంది. ఈ ప్రయాణ సంక్షోభాన్ని ఎలా నిర్వహిస్తుందో ఇప్పుడు అందరి దృష్టి. చాలా తక్కువ సమయంలో అన్ని జట్లను సురక్షితంగా, సులభంగా , ప్రణాళికా బద్ధంగా పూణెళికు తరలించడం బోర్డుకు పెద్ద పరీక్షగా ఉంటుంది. రాబోయే కొన్ని రోజులు భారతీయ దేశీయ క్రికెట్‌కు అతిపెద్ద పరీక్షగా మారవచ్చు.

# స్మృతి చేతి వేలికి నిశ్చితార్థపు ఉంగరం ఎక్కడ?

భారత మహిళా క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్ వివాహం నవంబర్ 23న జరగాల్సి ఉంది. అయితే, స్మృతి మంధానా తండ్రి ఆరోగ్యం క్షీణించడంతో పెళ్లి వాయిదా పడింది. ఆ తర్వాత సోషల్ మీడియాలో పలాష్ ముచ్చల్ గురించి చర్చలు జరిగాయి. ఈ మొత్తం వ్యవహారం తర్వాత స్మృతి మంధాన సోషల్ మీడియాలో మొదటి పోస్ట్ చేసింది. ఈ పోస్ట్ పెళ్లి లేదా పెళ్లి తేదీకి సంబంధించినది కాదు, టూత్‌పేస్ట్ బ్రాండ్ కోసం చేసిన ప్రమోషనల్ వీడియో. ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు స్మృతి చేతి వేలికి నిశ్చితార్థపు ఉంగరం లేదని కామెంట్స్ చేస్తున్నారు. భారత మహిళా క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్ వివాహం నవంబర్ 23న జరగాల్సి ఉంది. అయితే, స్మృతి మంధానా తండ్రి ఆరోగ్యం క్షీణించడంతో పెళ్లి వాయిదా పడింది. ఆ తర్వాత సోషల్ మీడియాలో పలాష్ ముచ్చల్ గురించి చర్చలు జరిగాయి. ఈ మొత్తం వ్యవహారం తర్వాత స్మృతి మంధాన సోషల్ మీడియాలో మొదటి పోస్ట్ చేసింది. ఈ పోస్ట్ పెళ్లి లేదా పెళ్లి తేదీకి సంబంధించినది కాదు, టూత్‌పేస్ట్ బ్రాండ్ కోసం చేసిన ప్రమోషనల్ వీడియో. ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు స్మృతి చేతి వేలికి నిశ్చితార్థపు ఉంగరం లేదని కామెంట్స్ చేస్తున్నారు. భారత మహిళా క్రికెట్ జట్టు వన్డే ప్రపంచకప్‌లో విజయం సాధించింది. దక్షిణాఫ్రికాను ఓడించి భారత మహిళా క్రికెట్ జట్టు విజయం సాధించింది. ఆ విజయానికి సంబంధించి స్మృతి పోస్ట్ చేసిన వీడియోలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. డిసెంబర్ 21 నుంచి డిసెంబర్ 30 వరకు భారత మహిళా క్రికెట్ జట్టు, శ్రీలంక మహిళా క్రికెట్ జట్టు మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరగనుంది. ఈ సిరీస్‌లో స్మృతి మంధాన టీమ్ ఇండియా తరపున ఆడనుంది. ఆ తర్వాత జనవరిలో డబ్ల్యూపీఎల్ ప్రారంభం కానుంది. ఇందులో స్మృతి మంధాన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు నాయకత్వం వహిస్తుంది.



# ఆర్సీబీ కొనుగోలు రేసులో అమెరికన్ బిలియనీర్!



పీఎల్‌లో అత్యంత ఆదరణ కలిగిన ఫ్రాంచైజీల్లో ఒకటైన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వేలానికి సిద్ధమైంది. ప్రస్తుత యజమాని డయాజియో సంస్థ ఈ ఫ్రాంచైజీని విక్రయించాలని నిర్ణయించింది. ఇక ఈ ఫ్రాంచైజీని సొంతం చేసుకోడానికి పలలువురు ఆసక్తి చూపుతున్నారు. ఈ రేసులో అమెరికాకు చెందిన టెక్ బిలియనీర్ సంజయ్ గోవిల్ ముందున్నారు. ఈ విక్రయ ప్రక్రియను 2026 మార్చి 31 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రముఖ మద్యం తయారీ సంస్థ డయాజియో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు తెలియజేసింది. సంజయ్ గోవిల్ ఇప్పటికే క్రీడా రంగంలో, ముఖ్యంగా క్రికెట్‌లో అనుభవం ఉన్న వ్యక్తి. ఇంగ్లండ్‌లో జరిగే 'ది హండ్రెడ్' లీగ్‌లోని వెల్ష్ ÷ర్ ఫ్రాంచైజీకి, అమెరికా మేజర్ లీగ్ క్రికెట్ లోని వాషింగ్టన్ ఫ్రీడమ్ జట్టుకు ఆయన సహ యజమానిగా ఉన్నారు. క్రికెట్ ఫ్రాంచైజీలలో పెట్టుబడులు పెట్టి, వాటిని విజయవంతంగా నడపడంలో ఆయనకు మంచి పేరుంది. ఇప్పుడు ఆయన బృందం ఆర్సీబీని సొంతం చేసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. తాజా నివేదికల ప్రకారం, ఆర్సీబీ ఫ్రాంచైజీ విలువ దాదాపు 2 బిలియన్ డాలర్లు అంటే..సుమారు రూ.16,800 కోట్లు ఉంటుందని అంచనా. విరాట్ కోహ్లీ, ÷–లగెన్ మ్యాక్స్‌వెల్ వంటి స్టార్ ఆటగాళ్ల కారణంగా ఆర్సీబీకి విపరీతమైన అభిమానులు, బ్రాండ్ విలువ ఉన్నాయి. ఈ ఏడాదే తొలిసారిగా ఐపీఎల్ టైటిల్ గెలిచిన ఆర్సీబీ ఫ్యాన్ ఫాలోయింగ్ ను మరింత పెంచుకుంది. ఈ విక్రయ ప్రక్రియలో భారతీయ సంస్థలతో పాటు విదేశీయులు కూడా పాల్గొనడం ఐపీఎల్ అంతర్జాతీయ ఆదరణకు నిదర్శనంగా నిలుస్తోంది.

# కేఎల్ రాహుల్ నిస్వార్థపరుడు

## సౌతాఫ్రికా మాజీ పేసర్ డేల్ స్టెయిన్

వన్డే కెప్టెన్ కేఎల్ రాహుల్‌పై సౌతాఫ్రికా మాజీ పేసర్ డేల్ స్టెయిన్ ప్రశంసల జల్లు కురిపించాడు. భారత జట్టులోనే అతను నిస్వార్థపరు డని, జట్టు అవసరాల కోసం ఆడుతాడని తెలిపాడు. వ్యక్తిగత కెరీర్ కోసం కాకుండా జట్టు కోసం ఆడుతా డని కొనియాడాడు. వన్డేల్లో రాహుల్ టాప్–3లో ఆడితే కచ్చితంగా సెంచరీ చేస్తాడని, కానీ అతను జట్టు అవసరాల కోసం మిడిలార్డర్‌లో ఆడుతున్నాడని చెప్పాడు. సౌతాఫ్రికాతో తొలి రెండు వన్డేల్లో కేఎల్ రాహుల్ 60(56 బంతుల్లో), రెండో మ్యాచ్2లో 66 నాటౌట్(43 బంతుల్లో) హాఫ్ సెంచరీలతో రాణించాడు. కేఎల్ రాహుల్ గురించి స్టార్ స్పోర్ట్స్ షోలో మాట్లాడిన డేల్ స్టెయిన్.. జట్టుకు తగ్గట్లు ఆడే మెచ్యూరిటీ అతనికి ఉందని చెప్పాడు. 'కేఎల్ రాహుల్‌కు ఎలా ఆడాలో బాగా తెలుసు. ఒకవేళ అతను టాప్–3లో బ్యాటింగ్ దిగితే.. కచ్చితంగా సెంచరీలు సాధించగలడు. కానీ ప్రస్తుతం అతను జట్టు కోసం ఆడుతున్నాడు.మిడిలార్డర్‌లో ఎలాంటి పాత్ర పోషించాలో అతనికి తెలుసు. తొలి వన్డేతో పాటు రెండో వన్డేలోనూ అతను హాఫ్ సెంచరీలు చేశాడు. ఎప్పుడూ తగ్గాలో.. ఎప్పుడు వేగంగా ఆడాలనే విషయంపై అతనికి అవగాహన ఉంది. కెప్టెన్‌గా కూడా రాహుల్ మెరుగైన ప్రదర్శన చేస్తున్నాడు. తొలి వన్డేలో అతను జట్టును విజయపథంలో నడిపించాడు. రెండో మ్యాచ్‌లో జడేజాతో కలిసి దూకుడుగా ఆడాడు. ఫినిషింగ్ పాత్రలో అతను పరిణతితో వ్యవహరిస్తున్నాడు.'అని డేల్ స్టెయిన్ చెప్పుకొచ్చాడు.కేఎల్ రాహుల్ ఇప్పటి వరకు వన్డేల్లో 83 ఇన్నింగ్స్‌ల్లో 49.50 సగటుతో 3128 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలు, 20 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతను చివరిసారిగా వన్డే ప్రపంచకప్ 2023లో నెదర్లాండ్స్‌పై సెంచరీ చేశాడు. ఆ మ్యాచ్‌లో రాహుల్ కేవలం 64 బంతుల్లోనే 102 పరుగులు సాధించాడు.



కెప్టెన్ శుభ్‌మన్ గిల్, వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ గాయాలతో జట్టుకు దూరం కావడంతో కేఎల్ రాహుల్ తాత్కలిక సారథిగా జట్టును నడిపిస్తున్నాడు. రాంచీ వేదికగా తొలి మ్యాచ్ గెలిచిన భారత్.. రెండో వన్డేలో 4 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. వైజాగ్ వేదికగా మూడో వన్డే జరగనుంది.

# పీఎస్కే, ఆర్సీబీ, ముంబైని వెనక్కి నెట్టిన పంజాబ్ కింగ్స్!



ఏడాది(2025) నెటిజన్లు అత్యధికంగా సెర్చ్ చేసిన అంశాల జాబితాను గూగుల్ ప్రకటించింది. క్రీడా జట్ల విభాగంలో ఐపీఎల్ నుంచి పంజాబ్ కింగ్స్ అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో విజేతగా నిలిచిన ఆర్సీబీ కంటే.. పంజాబ్ కింగ్స్ గురించే నెటిజన్లు అత్యధికంగా సెర్చ్ చేశారు. అత్యధిక టైటిళ్లు గెలిచిన ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ కూడా ఈ లిస్ట్‌లో వెనకబడ్డాయి. మొత్తం నాలుగు ఐపీఎల్ జట్లు టాప్ 10లో చోటు దక్కించుకున్నాయి. ఐపీఎల్ 2025 సీజన్ ఆర్సీబీకి బాగా కలిసొచ్చింది. 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఆర్సీబీ విజేతగా నిలిచింది. ÷నైల్లో పంజాబ్ కింగ్స్‌ను ఓడించి ఆర్సీబీ తొలిసారి ఐపీఎల్ టైటిల్‌ను ముద్దాడింది. అయినా ఆ జట్టు టాప్ సెర్చ్‌లో లేదు. విరాట్ కోహ్లీ, ధోనీ, రోహిత్ శర్మ వంటి బిగ్ స్టార్స్ ఉన్నప్పటికీ.. ఆర్సీబీ, సీఎస్కే, ముంబై ఇండియన్స్ అత్యధికంగా సెర్చ్ చేసిన జట్లలో టాప్–3లో లేకపోవడం అభిమానులు ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ మూడు స్టార్ టీమ్స్‌ను వెనక్కునెట్టి పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ అగ్రస్థానంలో నిలిచాయి. అత్యధికంగా సెర్చ్ చేసిన ఐపీఎల్ టీమ్స్‌లో ఈ రెండు జట్లు టాప్‌లో నిలిచాయి. ఐపీఎల్ అరంగేట్రం నుంచి ఉన్న పంజాబ్ కింగ్స్ ఇప్పటి వరకు ఒక్క టైటిల్ గెలవలేదు. కానీ ఈసారి అద్భుత ప్రదర్శనతో నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది.

## సెట్స్‌లో అడుగుపెట్టిన

# సమంత..!!



ఇటీవలే రాజ్ నిడిమోరుతో వివాహ బంధంలో అడుగుపెట్టిన సమంత రూత్ ప్రభు.. పెళ్లైన నాలుగు రోజులకే సెట్స్ అడుగుపెట్టింది. తన బ్యానర్ లో స్వీయ నిర్మాణంలో తెరకెక్కుతున్న 'మా ఇంటి బంగారం' సినిమాపై ఫోకస్ పెట్టింది. క్రైమ్ థ్రిల్లర్ గా వస్తున్న ఈ సినిమాపై అప్పుడే అంచనాలు పెరిగిపోయాయి. ఈ చిత్రానికి నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. సమంత భర్త రాజ్ నిడిమోరు ఈ సినిమాకి కో-ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నాడు. సమంత రూత్ ప్రభు ఇటీవలే దర్శకుడు రాజ్ నిడిమోరుతో కలిసి వివాహ బంధంలో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 1వ తేదీల తెల్లారుజామున వీరి వివాహం జరిగింది. కొత్త జీవితం ప్రారంభించిన సామ్.. కొన్ని రోజులు సినిమా షూటింగులకు బ్రేక్ తీసుకుంటుందని అభిమానులు భావించారు. అయితే సమంత పెళ్లైన నాలుగు రోజులకే సెట్స్ లో అడుగుపెట్టింది. ఈ విషయాన్ని డైరెక్టర్ నందిని రెడ్డి సోషల్ మీడియాలో వెల్లడించింది. సమంత స్వీయ నిర్మాణంలో ప్రస్తుతం 'మా ఇంటి బంగారం' అనే సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. నందిని రెడ్డి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో సామ్ తో పాటుగా గుల్షన్ దేవయ్య, దిగంత్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. నటి గౌతమి, మంజుషా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. దసరా పండక్కి ఈ సినిమాని పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించారు. తాజాగా సామ్ తిరిగి షూటింగ్‌లో జాయిన్ అయినట్లు నందిని రెడ్డి ఇంస్టాగ్రామ్ లో పోస్ట్ పెట్టింది. ఒక ఫొటోని షేర్ చేసింది. ఇంతకుముందు మహానటి కీర్తి సురేష్ కూడా ఇలానే కాళ్ల పారాణి ఆరకముందే సినిమా పనుల్లో బిజీ అయింది. మోడ్రన్ డ్రెస్సులు, మెడలో పసుపు తాడుతో 'బేబీ జాన్' మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొంది. ఇప్పుడు సమంత సైతం పెళ్లి చేసుకున్న కొన్ని రోజులకే షూటింగ్ లో అడుగుపెట్టింది. తన బ్యానర్ లో రూపొందుతున్న 'మా ఇంటి బంగారం' సినిమాని వీలైనంత త్వరగా పూర్తి చేయాలనే టార్గెట్ పెట్టుకున్నట్లు అర్థమవుతోంది. ప్రస్తుతం సామ్ - గుల్షన్ దేవయ్య పాల్గొనే కొన్ని కీలక సన్నివేశాలు షూట్ చేస్తున్నట్లు సమాచారం. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ అనే నిర్మాణ సంస్థ ప్రారంభించి సమంత.. తొలి ప్రయత్నంగా 'శుభం' అనే చిత్రాన్ని నిర్మించింది. ఈ ప్రాజెక్ట్ లో రాజ్ నిడిమోరు కూడా భాగం పంచుకున్నాడు. ఇప్పుడు అదే బ్యానర్ లో ప్రొడక్షన్ నెం.2గా 'మా ఇంటి బంగారం' చిత్రం తెరకెక్కుతోంది. దీనికి రాజ్ కో-ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు. 'ఓ బేబి' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత సమంత, నందినీ రెడ్డి కలిసి చేస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి ఏర్పడింది. 1980ల నేపథ్యంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ కథతో గ్రిప్పింగ్ యాక్షన్ డ్రామాగా 'మా ఇంటి బంగారం' రూపొందుతోందని ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రానికి సీతా మీనన్, వసంత్ మరిన్‌గంటి కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ఓం ప్రకాష్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తుండగా.. సంతోష్ నారాయణన్ సంగీతం సమకూరుస్తున్నారు. ధర్మేంద్ర కాకరాల ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు. ఇప్పటికే రిలీజైన సమంత ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంది.

/..............




## ఆంధ్ర కింగ్ తాలుకా

# కలెక్షన్స్ జోరు

బాక్స్ ఆఫీస్ దగ్గర లాస్ట్ వీక్ లో మంచి అంచనాల నడుమ రిలీజ్ అయిన ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని నటించిన ఆంధ్ర కింగ్ తాలుకా సినిమా మంచి పాజిటివ్ టాక్ ను సొంతం చేసుకోగా కలెక్షన్స్ పరంగా సినిమా అన్ని చోట్లా జోరు చూపెడుతుంది అనుకున్నా కూడా ఓవరాల్ గా ఆ రేంజ్ లో బాక్స్ ఆఫీస్ దగ్గర ఇంపాక్ట్ ని ఏమి చూపించలేక పోతున్న సినిమా మొదటి వీక్ ని ఎలాగోలా కంప్లీట్ చేసుకోగా రెండో వీక్ లో అడుగు పెట్టిన సినిమా మరింతగా డ్రాప్స్ ను అయితే కొనసాగిస్తూ ఉందని చెప్పాలి ఇప్పుడు.ఓవరాల్ గా 8వ రోజున 6 వేలకు పైగా టికెట్ సేల్స్ ను మాత్రమే సొంతం చేసుకున్న సినిమా తెలుగు రాష్ట్రలలో 25 లక్షల రేంజ్ లో షేర్ ని సొంతం చేసుకోగా వరల్డ్ వైడ్ గా 30 లక్షలకు పైగా షేర్ ని 60 లక్షలకు పైగా గ్రాస్ మార్క్ ని సొంతం చేసుకోగా%ా% మొత్తం మీద సినిమా 28 కోట్ల రేంజ్ లో వాల్యూ బ్రేక్ ఈవెన్ టార్గెట్ తో బరిలోకి దిగగా ఇప్పటి వరకు సాధించిన కలెక్షన్స్ కాకుండా ఇంకా 13.54 కోట్ల రేంజ్ లో షేర్ ని అందుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇక ఈ వీకెండ్ లో సినిమా ఎలాంటి కలెక్షన్స్ ని అందుకుంటుందో చూడాలి.

## హైదరాబాద్‌లో దేశంలోనే


# అతిపెద్ద డాల్బీ స్క్రీన్...

### అల్లు సినిమాస్ కొత్త ప్రయోగం



హైదరాబాద్ సినీ ప్రియులకు అల్లు సినిమాస్ ఓ శుభవార్త అందించింది. దేశంలోనే అతిపెద్ద డాల్బీ సినిమా స్క్రీన్‌ను నగరంలో ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ప్రేక్షకులకు సరికొత్త వీక్షణ అనుభూతిని అందించే లక్ష్యంతో ఈ భారీ థియేటర్‌ను సిద్ధం చేస్తున్నారు.

ఈ డాల్బీ సినిమా స్క్రీన్ ఏకంగా 75 అడుగుల వెడల్పుతో ఉండనుంది. అత్యుత్తమ విజువల్స్ కోసం ఇందులో డాల్బీ విజన్, డాల్బీ 3డీ ప్రొజెక్షన్ టెక్నాలజీని ఉపయోగించనున్నారు. దీనికి తోడు ప్రేక్షకులను కథలో లీనమయ్యేలా చేసే డాల్బీ అట్మాస్ సౌండ్ సిస్టమ్‌ను కూడా జతచేస్తున్నారు. వీక్షకులకు ఎలాంటి ఆటంకం లేకుండా సినిమాను ఆస్వాదించేందుకు 'పిచ్-బ్లాక్ స్టేడియం సీటింగ్'ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది.ప్రపంచవ్యాప్తంగా సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'అవతార్: ఫైర్ అండ్ యాష్' సినిమా ప్రదర్శనతో ఈ సరికొత్త డాల్బీ స్క్రీన్‌ను ప్రారంభించాలని నిర్వాహకులు యోచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ కొత్త థియేటర్ ఎప్పుడు ప్రారంభమవుతుందా అని నగరవాసులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.హాలీవుడ్ దర్శక దిగ్గజం జేమ్స్ కామెరాన్ అద్భుత సృష్టి 'అవతార్: ఫైర్ అండ్ యాష్' డిసెంబరు 19న వరల్డ్ వైడ్ గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ చిత్రం కోసం భారత్ లోనూ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# సుశాంత్ తో పెళ్లి

## వార్తలను ఖండించిన మీనాక్షి టీమ్



టాలీవుడ్ నటి మీనాక్షి చౌదరి, హీరో సుశాంత్ పెళ్లి చేసుకోబోతున్నారంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై ఆమె టీమ్ స్పందించింది. ఈ ప్రచారంలో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేసింది. వీరిద్దరి పెళ్లి వచ్చే ఏడాది జరగనుందంటూ గత రెండు రోజులుగా కొన్ని మీమ్ పేజీలు, సోషల్ మీడియా ఖాతాలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి.కొన్ని రోజుల క్రితం మీనాక్షి, సుశాంత్ ఓ ఎయిర్‌పోర్టులో కలిసి కనిపించడంతో ఈ వదంతులకు మళ్లీ రెక్కలొచ్చాయి. ఈ నేపథ్యంలో మీనాక్షి టీమ్ అధికారికంగా స్పందిస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది. "సుశాంత్, మీనాక్షి కేవలం మంచి స్నేహితులు మాత్రమే. వారిద్దరి మధ్య స్నేహం తప్ప మరే బంధం లేదు" అని తేల్చి చెప్పింది. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని నమ్మవద్దని, మీనాక్షికి సంబంధించిన ఏ విషయమైనా తామే అధికారికంగా ప్రకటిస్తామని తెలిపింది. ఈ పుకార్లకు ఇకనైనా ఫుల్‌స్టాప్ పెట్టాలని కోరింది.

ఇంతకుముందు కూడా ఇదే తరహా ప్రచారం జరగగా, స్వయంగా మీనాక్షి చౌదరి స్పందించి అవన్నీ అబద్ధాలని కొట్టిపారేశారు. అయినప్పటికీ వదంతులు ఆగకపోవడంతో ఆమె టీమ్ మరోసారి వివరణ ఇచ్చింది. 'ఇచ్చట వాహనములు నిలపరాదు' సినిమాలో మీనాక్షి, సుశాంత్ కలిసి నటించారు. ఆ సినిమా సమయం నుంచి వారి మధ్య మంచి స్నేహం కొనసాగుతోంది.

# ధనుష్ 100 కోట్ల మార్క్



బాక్స్ ఆఫీస్ దగ్గర హిందీలో చాలా టైం తర్వాత మంచి బజ్ తో వచ్చిన కోలివుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన హిందీ సినిమా తేరే ఇష్క్ మే సినిమా డీసెంట్ రివ్యూలను సొంతం చేసుకోగా కలెక్షన్స్ పరంగా సినిమా మంచి జోరుని చూపెడుతూ ఉండగా సినిమా ఓవరాల్ గా%ా% వర్కింగ్ డేస్ లో కూడా మంచి ట్రెండ్ ను చూపెడుతూ ఉండగా 5 డేస్ కంప్లీట్ అయ్యే టైంకి సినిమా 69.35 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ మార్క్ ని సొంతం చేసుకోగా 6వ రోజున వర్కింగ్ డే లో మరోసారి ఎక్స్ లెంట్ గా హెూల్డ్ ని చూపించిన సినిమా%ా%6.89 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ మార్క్ ని సొంతం చేసుకుంది%ా%ఇక టోటల్ గా 6 డేస్ కంప్లీట్ అయ్యే టైంకి సినిమా 76.24 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ ని అందుకోగా డబ్ వర్షన్స్ తో కలిపి సినిమా 79.75 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ ని అందుకోగా%ా%ఇండియాలో గ్రాస్ 93 కోట్ల రేంజ్ లో సొంతం చేసుకుంది.

# 'మన శంకర వరప్రసాద్‌గారు' నుంచి మరో సాంగ్.. ప్రోమో వచ్చేసింది!

మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'మన శంకర వరప్రసాద్‌గారు' నుంచి మరో క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. ఈ సినిమా నుంచి రెండో పాటను విడుదల చేసేందుకు చిత్ర బృందం తేదీని ఖరారు చేసింది. 'శశిరేఖ' పేరుతో రానున్న ఈ పాటను ఈ నెల 8న విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా పాటకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన ప్రోమోను కూడా అభిమానులతో పంచుకుంది.ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన తొలి పాట 'మీసాల పిల్ల' యూట్యూబ్‌లో సంచలనం సృష్టిస్తూ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది.



Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com